
శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక


TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
TAGS
www.sactelugu.org
గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization: Federal Tax ID: 92-0189840
Sankranti Sambaralu & 20th Anniversary Celebrations
సంక్రాంతి సంబరాలు & 20వ వార్షికోత్సవ వేడుకలు
Date & Venue:
14th Jan 2023, 12 pm - 9 pm.
Folsom High School,
1655 Iron Point Rd Folsom 95630.


శాక్రమెంటో తెలుగు సంఘం
శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక

# టాగ్స్ కార్యవర్గం 2021 - 2023


| | | |
|---|---|---|
| "టాగ్స్ సంఘ" శాశ్వత సభ్యులు (Foundation Board Members – Premanent) | | |
| శ్రీ భాస్కర్ దాచేపల్లి | శ్రీ. వాసు కూడిపూడి | శ్రీ మల్లిక్ సజ్జనగాండ్ల |
| శ్రీ ప్రసాద్ కేతిరెడ్డి | శ్రీ. డా. రాంబాబు బావిరిశెట్టి | శ్రీ డా. సంజయ్ యడ్లపల్లి |
| శ్రీ డా. శ్రీధర్ రెడ్డి జక్కిడి | శ్రీ. సుధాకర్ వట్టి | శ్రీమతి స్వర్ణ కంభంపాటి |
| శ్రీ అనిల్ మండవ | శ్రీ. వెంకట్ నాగం | |
| ఛైర్మన్, వైస్-ఛైర్మన్ (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| **ఛైర్మన్** | శ్రీ అశ్విన్ తిరునాహరి | |
| **వైస్-ఛైర్మన్** | శ్రీ మోహన్ కాట్రగడ్డ | |
| కార్యనిర్వాహక సభ్యులు (Executive Committee) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| **అధ్యక్షుడు** | శ్రీ రాఘవ్ చివుకుల | |
| **ఉపాధ్యక్షుడు** | శ్రీ ప్రేంచంద్ జొన్నల | |
| **కార్యదర్శి** | శ్రీమతి శంకరి చీదల్ల | |
| **ఉప-కార్యదర్శి** | శ్రీమతి భానుదీప్తి ఉదయగిరి | |
| **కోశాధికారి** | శ్రీ సత్యవీర్ సురభి | |
| **సమాచార అధికారి** | శ్రీ శ్రీనివాస్ ఈర్పిన | |
| "ధర్మకర్త" సంఘం సభ్యులు (Trustee Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2026) | | |
| శ్రీ అశ్విన్ తిరునాహరి | శ్రీ మోహన్ కాట్రగడ్డ | శ్రీ నాగ్ దొండపాటి |
| శ్రీ సందీప్ గుడిపెల్లి | శ్రీ సతీష్ కాంచి | శ్రీ సురేంద్రనాథ్ కొప్పారపు |
| "ధర్మకర్త" సంఘం సభ్యులు (Trustee Board Members) – (జూలై 2018 నుండి జూన్ 2023) | | |

| | | |
|---|---|---|
| శ్రీ మనోహర్ మండడి | శ్రీమతి శ్రీదేవి మాగంటి | |
| కార్యనిర్వాహక సంఘం సభ్యులు (Executive Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| శ్రీమతి భానుదీప్తి ఉదయగిరి | శ్రీమతి హరిత తాడి | శ్రీ ప్రేంచంద్ జొన్నల |
| శ్రీ రాఘవ్ చివుకుల | శ్రీ సత్యవీర్ సురభి | శ్రీమతి శంకరి చీదెళ్ళ |
| శ్రీమతి శ్రీదేవి ఆళ్ళ | శ్రీ శ్రీనివాస్ ఈర్పిన | శ్రీ సుబ్రమణ్యం రెడ్డి కుమ్మిటి |
| శ్రీ శ్యాం యేలేటి | | |
| సలహా సంఘం సభ్యులు (Advisory Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| శ్రీ జితేంద్ర బైని | శ్రీ మహిపాల్ లక్కిడి | శ్రీ నాగి పగడాల |
| శ్రీ రాజేష్ యెక్కలి | శ్రీ రంగ తాటిపర్తి | శ్రీమతి శ్రీ శేష కల్యాణి గుండమరాజు |
| శ్రీ సూరిబాబు జెట్టి | శ్రీ శ్యాం అరిబింది | |
| "యువ" సలహా సంఘం సభ్యులు (Youth Advisory Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| చి. ఆదిత్య బొల్లు | చి. అనూహ రెడ్డి | చి. ప్రణవి కొండూరు |
| చి. జిష్ణు దొండపాటి | చి. కీర్తన వంక | చి. భవిత్ జాస్తి |
| చి. రోహిత్ చివుకుల | | |

Below mentioned TAGS Trustee Board Members' term ends on June 30th, 2023:

Sri Manohar Mandadi

Smt Sridevi Maganti




Telugu Association of Greater Sacramento (TAGS)
గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
సంక్రాంతి సంబరాలకు స్వాగతం ! సుస్వాగతం !!
భోగిపళ్ళుగా మారే రేగిపళ్ళు
ముద్దుల చిన్నారుల చిరునవ్వులు
రంగు ముగ్గుల మధ్య గొబ్బిళ్ళు
ఎక్కడ వున్నా మరువలేని మన పండుగలు



గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# విషయ సూచిక


**టాగ్స్ సంపాదక వర్గం**

**సంపాదకీయం**

**ముఖచిత్రం వెనుక ముచ్చట్లు**

**టాగ్స్ కార్యక్రమాలు : టాగ్స్ జనవరి 2023 సంక్రాంతి  సంబరాలు, శ్రీ శ్రీనివాస కళ్యాణం**

**విరాళాలకు విజ్ఞప్తి**

**రచనలకు ఆహ్వానం!**

**ధారావాహికలు**

స్ఫూర్తి ప్రదాత - నేతాజీ సుభాష్ చంద్రబోస్

అన్నాచెల్లెలి గట్టు — 10 వ భాగం

అశోక మౌర్య - 17 వ భాగం

యోగ సాధన - గోరక్షాసనం

మన ఆరోగ్యం మన చేతుల్లో — 5 వ భాగం

**కథాకదంబం**

నందోరాజా భవిష్యతి

పేరులో తికమకలు

ఆఖరి పోరాటం

**కవితాకదంబం**


పంచపదులు : మువ్వన్నెల జెండా

పదే పదే పుట్టేస్తుంటావే

సంక్రాంతి సంబరాలు – గేయం

ఎన్నాళ్ళు? ఎన్నేళ్ళు?

బ్రహ్మయ్యా!! అద్భుతమే చేశావయ్యా!!

తేనె పలుకు – తేట తెలుగు


**బాలకదంబం**


ప్రతిభావంతులైన స్థానిక పిల్లలు 2023

శాక్రమెంటోలో మనబడి తరగతులు

పిల్లల నవల : జ్ఞానానందమయం – 11, 12వ భాగం


**చిత్రకదంబం**

**ప్రత్యేక శీర్షికలు**


స్వర రేడియో – ప్రసంగీకులకు ఆహ్వానం

తెలుగు తేజాలు – అంతర్జాతీయముగా ఖ్యాతి గడించిన ముగ్గురు తెలుగు శాస్త్రవేత్తలు

ఆధ్యాత్మికం 1 – ఓం! నమో వేంకటేశాయనమః

ఆధ్యాత్మికం 2 – కోద్దై కల్యాణము

మన సంస్కృతి సాహిత్యం

గజల్స్

సువిధ ఇంటర్నేషనల్ – స్వచ్ఛంద సంస్థ కార్యక్రమలు

సరదాగా కాసేపు

హాయిగొలిపే తెలుగు పాట – ఏడు రంగుల వాన (18 పేజస్)

పోషకులు/స్పాన్సర్స్ కు విజ్ఞప్తి

**స్పందన**

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

## "శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక" సంపాదక బృందం

వెంకట్ నాగం – ప్రధాన సంపాదకుడు

డా. శివాజీ రావు వల్లూరుపల్లి

డా. మధు బుడమగుంట

మనోహర్ మందడి

విజయ గొల్లపూడి

ఆదూరి హైమావతి






## సంపాదకీయం

పాఠకులారా! తెలుగు ప్రజలు జనవరి ఒకటవ తేదిన ఆంగ్ల నూతన సంవత్సరం, జనవరి 14–16 తారీఖుల్లో భోగి, మకర సంక్రాంతి, మరియు కనుమ పండుగలు  జరుపుకుంటున్న సందర్భముగా పాఠక మిత్రులకు నా హ్రుదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.  లోకాః సమస్తాః సుఖినోభవంతు! అందరూ బాగుండాలి, అందులో మనమూ ఉండాలి.

జనవరి నెల అంటే మనకు భారత గణతంత్ర దినోత్సవం స్పురణకు వస్తుంది. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. బ్రిటిష్ పాలనలో 1930లోనే  భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకని  సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు జనవరి 26  రోజున చేయాలని పెద్దలు అప్పుడు నిర్ణయించారు. భారతదేశానికి సంబంధించిన మూడు జాతీయ సెలవుదినాల్లో ఇది కూడా ఒకటి. ఇది కాక భారత స్వాతంత్ర దినోత్సవం, గాంధీ జయంతి మిగిలిన రెండు జాతీయ సెలవులు. మిగతా సాధారణ సెలవులన్నీ దాదాపుగా పండుగలకు సంబంధించినవి.  దేశరాజధాని న్యూఢిల్లీలో జాతీయ జెండా ఎగురవేసి ప్రధాని ఆరోజు ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్ లో దేశంలోని ఎన్నెన్నో రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో, శకటాలతో  పెరేడ్ చేయిస్తారు. సైనిక, వాయు, నౌకా దళాలకు చెందిన పూర్తిస్థాయి రక్షణ దళాలు రాజ్‌పథ్‌లో

కవాతు చేస్తాయి. ఈ సందర్భంగా ఒక వీర సైనికుడు గురించి చెప్పుకుందాం. 1971 ఇండో-పాకిస్తానీ యుద్ధం సమయంలో భారత్ - పాక్ సరిహద్దులో రాజస్థాన్ లో లోంగేవాలా పోస్టు వద్ద జరిగిన యుద్ధంలో స్ఫూర్తిదాయకమైన పోరాటం జరిపి జాతికి స్ఫూర్తిగా నిలిచిన ఆ వీర సైనికుడు డిసెంబర్ 19, 2022 న అమరత్వం పొందారు. ఆయనెవరో కాదు "లాన్స్ నాయక్ భైరోన్ సింగ్ రాథోడ్".

దేశ సరిహద్దుల్లో అనేక సాయుధ దళాలతో కూడిన అనేక పోస్టులు ఉంటాయి, వాటిలో లొంగేవాలా ఒకటి. 1971 ఇండో-పాకిస్తానీ యుద్ధం సమయంలో రాథోడ్ జైసల్మేర్ థార్ ఎడారిలోని లోంగేవాలా పోస్ట్‌లో ఉన్నాడు, అక్కడ అతను ఆరు నుండి ఏడుగురు సభ్యులతో కూడిన చిన్న BSF యూనిట్ మరియు 23 పంజాబ్ రెజిమెంట్ ఆఫ్ ఆర్మీకి చెందిన 120 మంది కంపెనీకి బాధ్యత వహించాడు. డిసెంబర్ 5, 1971న, దాడి చేస్తున్న పాకిస్తాన్ బ్రిగేడ్ మరియు ట్యాంక్ రెజిమెంట్‌తో ఈయన ధైర్యంగా పోరాడి వారికి తీవ్ర నష్టం చేకూర్చాడు. లాంగేవాలా సంబంధించిన అధికారక ప్రశంస పత్రాల ప్రకారం, తన దళంలో ఉన్న 23 మంది పంజాబీ యువకులలో ఒకరు చంపబడినప్పుడు, లాన్స్ నాయక్ భైరోన్ సింగ్ "తన లైట్ మెషిన్ గన్ తీసుకొని సమీపించే శత్రువుపై కాల్పులు జరిపి వారికి గణనీయమైన నష్టాన్ని కలిగించాడు. అంతేకాక పోస్ట్‌లో ఉన్న అతని ఇతర సహచరులకు గొప్ప ప్రేరణగా నిలిచాడు. యుద్ధం చేయాలని లేదా చనిపోవాలనే సంకల్పం లాన్స్ నాయక్ భైరోన్ సింగ్ కలిగించారు" అని అధికారిక రికార్డులు పేర్కొన్నాయి. భారత్‌ను వ్యూహాత్మకంగా దెబ్బతీయాలని సరిహద్దు అవతల నుంచి కుట్ర పన్నిన పాక్ సైన్యం ఆరోజు రాత్రివేళలో 40 ట్యాంకర్లు, వందలాది వాహనాలతో దాదాపు 3 వేల మంది పాక్ సైనికులు దాడికి వచ్చారు. లోంగేవాలా పోస్ట్ వద్ద 120 మంది భారత జవాన్లు మాత్రమే ఉన్నారు. వారిలో పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన టీమ్‌తో ఆరుగురు బీఎస్ఎఫ్ జవాన్లు ఉన్నారు. ఈ యూనిట్‌లోనే లాన్స్ నాయక్ భైరోన్ సింగ్ రాథోడ్ కూడా ఉన్నాడు. మేజర్ కుల్దీప్ సింగ్ చంద్రపురి, కెప్టెన్ ధరమ్‌వీర్ భారత జవాన్లకు సారథ్యం వహించారు. భారత సైనికుల్లో స్ఫూర్తి నింపి ధైర్యం కోల్పోవద్దని, తుదిదాకా పోరాడాలని సూచించారు. ఒక బంకర్ నుంచి మరో బంకర్‌కు ముందుకు వెళ్లేలా చేస్తూ పాక్ సైనికులను ఎదుర్కొనేలా జవాన్లను వీరు ప్రోత్సహించారు. మరిన్ని భారత సేనలు, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు చేరుకునేవరకూ మన జవాన్లు పాక్ సేనలను లొంగేవాలా వద్ద నిలువరించారు. చిమ్మ చీకట్లో దాడులు చేయగలిగే శక్తి సామర్థ్యాలు నాడు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు లేకపోవడంతో మన వాయుసేన దళం తెల్లవారేవరకూ ఎదురుచూసింది. తెలవారుతుండగానే భారత యుద్ధ విమానాలు లొంగేవాలా పోస్టు వద్ద మాటువేసిఉన్న పాక్ సేనలపై విరుచుకుపడ్డాయి. భారత 6 హంటర్ విమానాలతో చేసిన దాడుల్లో మొత్తం 40 పాక్ యుద్ధ ట్యాంకులు ధ్వసమయ్యాయి. చివరకు పాక్ సేనలు తోకముడిచాయి. పరాజయం పాక్ ను పలకరించింది, ఘన విజయం భారత్ సొంతమైంది. ముందురోజు రాత్రి పాక్ ప్రారంభించిన యుద్ధాన్ని, మరునాడు మధ్యాన్నానికి భారత్ విజయవంతంగా ముగించింది. పారిపోతున్న పాకిస్తానీ ట్యాంకులను దాదాపు 40 ట్యాంకులను ధ్వంసం చేశారు లేదా స్వాధీనం చేసుకున్నారు, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒకే యుద్ధంలో ఒక వైపున అత్యంత అసమానమైన ట్యాంక్ నష్టాలలో ఇది ఒకటి. యుద్ధం ముగిశాక ఏర్పాటైన పాకిస్తానీ జ్యుడీషియల్ కమిషన్ 18 డివిజన్ కమాండర్ మేజర్ జనరల్ ముస్తఫాను నిర్లక్ష్యం చేసినందుకు విచారించాలని సిఫార్సు చేసింది. భారతీయ సైనిక దళ కమాండర్, మేజర్ (తరువాత బ్రిగేడియర్ అయ్యారు) కుల్దీప్ సింగ్ చాంద్‌పురి భారతదేశం యొక్క రెండవ అత్యున్నత శౌర్య పురస్కారం మహా వీర్ చక్రతో

అలంకరించబడ్డాడు. లాన్స్ నాయక్ భైరోన్ సింగ్ తో సహా పలువురు డిఫెండింగ్ సైనిక దళ సభ్యులు మరియు బెటాలియన్ కమాండర్ అనేక ఇతర అవార్డులను పొందారు. మరోవైపు, పాకిస్థాన్ డివిజనల్ కమాండర్‌ను సర్వీసు నుంచి తొలగించారు. బ్రిటిష్ మీడియా లోంగేవాలా పోస్టు రక్షణలో భారత్ విజయం గూర్చి అప్పుడు రాసింది. బ్రిటీష్ చీఫ్ ఆఫ్ ఇంపీరియల్ జనరల్ స్టాఫ్ ఫీల్డ్ మార్షల్ "RM కార్వర్" యుద్ధం జరిగిన కొన్ని వారాల తర్వాత మేజర్ చాంద్‌పురి నుండి యుద్ధం వివరాలను తెలుసుకోవడానికి లోంగేవాలాను సందర్శించారు. కింద పడ్డా మాదే విజయమని డాంబికాలు పలికే పాక్ కిక్కురు మనకుండా ఉండాల్సి వచ్చింది.

1971 యుద్ధం సమయంలో భారత సైన్యం యొక్క ప్రధాన జోరు తూర్పు వైపు అంటే బంగ్లాదేశ్ వైపు మళ్లించబడింది, పాక్ సైన్యం ఏ విధమైన విజయాన్ని సాధించకుండా నిరోధించడానికి మాత్రమే పశ్చిమ సెక్టార్ ఆపరేషన్‌గా భావించబడింది. సరిగ్గా అప్పటి పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యా ఖాన్ ఇక్కడే తన కుటిల ఆలోచనలకు పదును పెట్టాడు. పశ్చిమ సెక్టార్ వైపు భారత్ సేనలు కొద్దిపాటి ఉన్నాయి, కాబట్టి ఆ ప్రాంతాలను యుద్ధం చేసి సులభంగా గెలుచుకుంటే. భారత్ తూర్పున స్వాధీనం చేసుకున్న పాక్ భూభాగాలను తిరిగి దక్కించుకోవడానికి బేరసారాలు చెయ్యవచ్చుననేది యాహ్యా ఖాన్ ఆలోచన. అంతర్జాతీయ ఒత్తిడి కారణంగా భారత్‌తో బహిరంగ సంఘర్షణ ఎక్కువ కాలం ఉండదని, సాధ్యమైనంత ఎక్కువ భారత భూభాగాన్ని పశ్చిమ ప్రాంతంలో ఆక్రమించుకోవడంపై యుద్ధ ప్రయత్నం కేంద్రీకరించబడాలని యాహ్యా ఖాన్ అనుకున్నాడు. అయితే మన 120 మంది వీర జవానులు అసమాన పోరాట పటిమతో యాహ్యా ఖాన్ పంపిన 3000 మంది పాక్ సైనికులను లోంగేవాలా పోస్ట్ వద్ద చిత్తుగా ఓడించారు. లాంగేవాలా ఓటమి పాకిస్తాన్‌కు అతిపెద్ద నష్టాలలో ఒకటిగా నిలుస్తుంది

లోంగేవాలాలో పాక్ సైన్యాన్ని ఓడించిన నేపథ్యంతో 1997లో జేపీ దత్తా దర్శకత్వంలో హిందీలో "బోర్డర్" సినిమా తీశారు. సన్నీ డియోల్ చంద్రపురి పాత్ర పోషించగా "లాన్స్ నాయక్ భైరాన్ సింగ్ రాథోడ్" పాత్రను సునీల్ శెట్టి పోషించారు. ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అయింది. ఇప్పటికీ జాతీయ స్థాయిలో యుద్ధం నేపథ్యంలో తీసిన ప్రముఖ ఐదు సినిమాల్లో ఇది ఒకటి గా నిలుస్తుంది.

81 సంవత్సరాల వయసులో ఈ నెల 19న లోంగేవాలా యుద్ధ వీరుడు లాన్స్ నాయక్ భైరాన్ సింగ్ రాథోడ్ జోథ్‌పూర్‌లో సహజ మరణం చెందారు. భైరాన్ సింగ్ రాథోడ్ లాంటి వీరజవాన్ల కారణంగా భారత ఆర్మీ అనేక విజయాలను సాధించింది. ప్రాణాలకు తెగించి పోరాడిన ఇలాంటి వీర జవాన్లకు భారత జాతి ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఆయన ధైర్యానికి గుర్తింపుగా, అతనికి 1972లో సేన పతకం లభించింది. సంఘర్షణ సమయంలో 14వ BSF యూనిట్‌లో పనిచేసిన లాన్స్ నాయక్ భైరోన్ సింగ్ రాథోడ్ 1987లో సైన్యం నుండి పదవీ విరమణ చేశారు. లోంగేవాలా వద్ద అప్పుడు భారత సైనికులు నాశనం చేసిన ఒక పాక్ యుద్ధ శకటంతో కూడిన ఒక స్మారక చిహ్నాన్ని భారత్ ఏర్పటు చేసింది. భారత సైనికుడి ఇనుప శిరస్త్రాణం, తుపాకీ తో కూడిన ఒక శిలా ఫలకాన్ని అక్కడ ఏర్పాటుచేశారు. ఆ శిలాఫలకం పై ఇలా రాసిఉంది "ఈ

ఎడారిలో రక్తంతో కూడిన ఒక లక్ష్మణ రేఖ మేము గీసాము, ఈ గీత తీవ్రత ఎటువంటిదంటే శత్రువు దాటడానికి భయపడేంత".

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శక్తివంతమైన మన సైనిక శక్తిని భైరాన్ సింగ్ రాథోడ్ లాంటి వీరజవాన్లు మనకు ఎప్పుడూ గుర్తుచేస్తుంటారు - రక్తమాంసాలతో వారు జీవించి ఉన్నప్పుడు వారి ఉనికి ద్వారా, వారు మరణించినప్పుడు మన జ్ఞాపకాలలో, మరియూ తరువాతి తరాలు వారి విజయగాధలు చెప్పుకుంటున్న క్షణాన వారు మన మధ్య ఉంటారు.

దేశవ్యాప్తంగా చైనా తాజా కరోనా వైరస్ ఒమిక్రాన్ బీఎఫ్ 7 ముప్పుపెరుగుతోంది. డిసెంబర్ – 2022 నెలలో దేశంలో వందలాది మంది ఇప్పటికే చైనా నుంచి ఈ వైరస్ ను తెచ్చి ఉంటారని భావిస్తున్న కేంద్రం.. ముందు జాగ్రత్తగా రాష్ట్రాల్ని అప్రమత్తం చేస్తోంది. కేంద్రం రాష్ట్రాలకు పంపిన తాజా అలర్ట్ లో ఆక్సిజన్ నిల్వలు సరిచూసుకోవాలని సూచించింది. కరోనా రెండో వేవ్ సమయంలో ఆక్సిజన్ అందక వేల మంది ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ తొలి 20 రోజుల్లో దాదాపు 24.8 కోట్ల మందికి వైరస్ సోకింది. ఇది చైనా మొత్తం జనాభాలో 18 శాతానికి సమానం. డిసెంబర్ మూడవ వారంలో చైనాలో ఏకంగా ఒకే రోజున దాదాపు 4 కోట్ల కేసులు నమోదు కావడం కలకలం రేపుతోంది. ప్రపంచంలో ఇంతవరకు ఏ దేశంలో కూడా ఒకే రోజున ఈ స్థాయిలో కేసులు నమోదు కాలేదు. చైనా లాగా భారత్ జీరో లాక్ డౌన్ చెయ్యలేదు కాబట్టి బహుశా ఒమిక్రాన్ బీఎఫ్ 7 వైరస్ ప్రభావం తీవ్రంగా ఉండకపోవచ్చునని ఒక అంచనా. అయినా ఎందుకైనా మంచిది... పాఠక మిత్రులు అందరూ కోవిడ్ బూస్టర్ టీకాలు తీసుకొని, తగు జాగ్రత్తలు పాటిస్తూ, తాజా ఒమిక్రాన్ బీఎఫ్ 7 వైరస్ ను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని పత్రికా ముఖంగా కోరుకుంటున్నాను.

కరోనా కారణంగా గత రెండు -మూడు సంవత్సరాలు అనుభవించిన విపత్కర బాధల నుండి, తాజా ఒమిక్రాన్ బీఎఫ్ 7 వైరస్ నుండి విముక్తి పొంది ప్రజలందరూ సంతోషంగా జీవించాలని కోరుకుంటూ, తెలుగు వెలుగు వార్షిక సంచిక పాఠక మిత్రులందరూ ఆయురారోగ్య ఐశ్వర్య సుఖఃసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ వారికి, వారి కుటుంబ సభ్యులకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ప్రతి సంవత్సరం జనవరి నెలలో శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రికను "వార్షిక సంచిక" రూపంలో సంక్రాంతి కానుకగా పాఠకులకు అందించాలని నిర్ణయించడం జరిగింది. ఈ 2023 వార్షిక సంచికను వెలువరించే క్రతువులో మా సంపాదకీయ బృందం, రచయితలు, అక్షర దోషాల పని పట్టే బృందం ఇంకా కార్యకర్తలు, మరెందరో మూల స్తంభంగా నిలిచారు. వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. పాఠకమిత్రులు ఎప్పటివలె శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రికను ఆదరించి, మనసారా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాము.

🚩జైహింద్ 🚩సర్వేజన సుఖినోభవంతు !!

*వెంకట్ నాగం*

**(సంపాదకుడు – శాక్రమెంటో తెలుగు వెలుగు)**

# *ముఖచిత్రం వెనుక ముచ్చట్లు! – టాగ్స్ సంక్రాంతి సంబరాలు 2023 – వెంకట్ నాగం*

**శాక్రమెంటో తెలుగు సంఘం 20 వ వార్షికోత్సవం మరియు సంక్రాంతి 2023 సంబరాలు**

కాలిఫోర్నియా రాష్ట్రం లో ఉన్న శాక్రమెంటో తెలుగు సంఘం (టాగ్స్) 20 వ వార్షికోత్సవం మరియు సంక్రాంతి సంబరాల సందర్భం గా టాగ్స్ ప్రత్యేకంగా రూపొందించిన సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చెయ్యడానికి కళాకారులు సంసిద్ధులయ్యారు. రంగవల్లులు, సంక్రాంతి సెట్టింగ్, గాలిపటాలు మరియు 400 కు పైగా ఉన్న స్థానిక కళాకారులు ప్రదర్శనలతో సంక్రాంతి వేడుకల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన పండుగ వాతావరణం నెలకొల్పడానికి టాగ్స్ సంఘం సకల ఏర్పాట్లు చేసింది. స్థానిక ఫాల్సం నగరం లో ఉన్న ఫాల్సం హైస్కూల్ థియేటర్ లో శనివారం జనవరి 14వ తేది 2023 మధ్యాన్నం 12 గం కు నుండి టాగ్స్ సంక్రాంతి సంబరాలు మొదలయ్యి రాత్రి 11 గం వరకు కొనసాగుతాయి.

శాక్రమెంటో తెలుగు సంఘం సంక్రాంతి సంబరాలలో ముఖ్యాంశాలు:
1. స్థానిక తెలుగు బాల బాలికలు, పెద్దలచే కమ్మని లలిత గీతాలు
2. కర్ణాటక సంగీత కళా ప్రదర్శనతో అలరించనున్న కళాకారులు
3. నృత్య ప్రధాన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోనున్న 400 మందికి పైగా స్థానిక కళాకారులు
4. స్థానిక ఫాల్సం నగరంలో ఉన్న రుచి ఇండియన్ రెస్టారెంట్ వారిచే తెలుగు పండుగ భోజనం

సంక్రాంతి వేడుకల సందర్భంగా టాగ్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక ఫాల్సం నగరంలో ఉన్న రుచి ఇండియన్ రెస్టారెంట్ వారు వండిన నోరూరించే గోంగూర, అరిసె, బొబ్బట్టు తో కూడిన పసందైన తెలుగు వంటకాలు, మరి ఇంకెన్నో విశేషాలతో ఆహుతులను అలరించడానికి సర్వం సిద్ధం అయ్యింది. కదలి రండి, కలసి రండి, సంక్రాంతి సంబరాన్ని ఉమ్మడిగా జరుపుకొందాము అని టాగ్స్ఇచ్చిన పిలుపుకు స్పందించిన స్థానిక తెలుగు కుటుంబాలు 1500 మందికి పైగా వేదిక కు తరలిరావడానికి సిద్ధం అయ్యారు. టాగ్స్ చైర్మన్ అశ్విన్ తిరునాహరి, ప్రెసిడెంట్ రాఘవ చివుకుల నేతృత్వంలో టాగ్స్ కార్యవర్గం సంక్రాంతి సంబరాలకు సకల ఏర్పాట్లు చేసింది.

టాగ్స్ సౌజన్యం తో శాక్రమెంటో శివారు నగరాలైన స్థానిక ఫాల్సం, నాటోమాస్, ఎల్ డోరాడో, మరియూ రాంచో కార్డోవా సెంటర్లలో చదువుతున్న సిలికానాంధ్ర మనబడి విద్యార్థులు చక్కని తెలుగు పద్యాలు, కథలు, పాటలు వేదికపై ప్రదర్శనకు సంసిద్ధులవుతున్నారు. మనదైన భాషను తరువాతి తరాలకు అందజేయడానికి సిలికానాంధ్ర మనబడి చేస్తున్న ప్రయత్నంలో అందరూ తోడ్పడాలని ఈ సందర్భంగా టాగ్స్ విజ్ఞప్తి చేసింది. టాగ్స్ సంక్రాంతి సంబరాల సందర్భంగా

ముందస్తుగా నవంబర్-డిసెంబర్ నెలలో టాగ్స్ స్థానిక సభ్యులకు, బాల బాలికలకు బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చదరంగం, క్రికెట్ తదితర పోటీలు నిర్వహించి, ఆ పోటీలలో గెలుపొందిన విజేతలకు సదరు క్రీడా వేదికలపై టాగ్స్ కార్యనిర్వాహక సభ్యులు జ్ఞాపికలు అందజేసారు.

అంతకు మునుపు శనివారం జనవరి 7న శ్రీ శ్రీనివాస కల్యాణోత్సవాన్ని అదే వేదిక ప్రాంగణంలో ఉదయం 9 గం కు టాగ్స్ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం కోసం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి విచ్చేసిన పూజారులు శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవం పూజ ను నిర్వహించారు. పూజానంతరం ప్రత్యేకంగా తయారుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు టాగ్స్ కార్యకర్తలు అందజేశారు. అనంతరం జరిగిన చిన్నారులకు భోగిపళ్లు కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రేగిపళ్ళు, పూలు, అక్షంతలతో చిన్నారులను పూజకు విచ్చేసిన పెద్దలు అందరూ ఆశీర్వదించారు. కాలిఫోర్నియా శాక్రమెంటోలో శ్రీ శ్రీనివాస కల్యాణోత్సవ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన వారిలో టాగ్స్ కార్యవర్గ సభ్యులు, టాగ్స్ ట్రస్టీలు, టాగ్స్ సలహా మండలి సభ్యులు, టాగ్స్ ఫౌండేషన్ బోర్డు సభ్యులు మరియు టాగ్స్ కార్యకర్తలు ఉన్నారు. టాగ్స్ కార్యక్రమాల సమాచారం కోసం టాగ్స్ వెబ్ సైటు https://sactelugu.org/ లేదా టాగ్స్ ఫేస్ బుక్ https://www.facebook.com/SacTelugu/ కు సంప్రదించాలని టాగ్స్ కార్యనిర్వాహక సభ్యులు కోరారు.

OOO

## టాగ్స్ నేతృత్వంలో జనవరి 7, 2023 న శాక్రమెంటో లో జరిగిన శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవ చిత్రమాల












గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization: Federal Tax ID: 92-0189840
TAGS
www.sactelugu.org
Sankranti Sambaralu & 20th Anniversary Celebrations
సంక్రాంతి సంబరాలు & 20వ వార్షికోత్సవ వేడుకలు
Date & Venue:
14th Jan 2023, 12 pm - 9 pm.
Folsom High School,
1655 Iron Point Rd Folsom 95630.
Tickets: Ages (13yrs and above): $20 Ages (5 to 12yrs): $15
10% discount in NRI Adda App before January 7th
Use discount code TAGS2023
Ticket Sales: https://sactelugu.org/registration
Light Lunch and Festival Dinner included.
NRI Adda
SHREYUS INDIAN SUPERMARKET
NAG DONDAPATI
REAL ESTATE AGENT
859 536 5308
CAL DRE# 02186344
THE VIRTUAL REALTY GROUP
Ram Busam
214-597-8346
916-888-1579
Realtor® & Loan Officer
SunshineRealtyMortgage@gmail.com
Shankar Reddy Pathi
Realtor & Loan Officer
916 390 2169
https:/sactelugu.org/ https://facebook.com/sactelugu


గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization: Federal Tax ID: 92-0189840
TAGS
www.sactelugu.org
Invites you to join
SRINIVASA KALYANAM
శ్రీనివాస కళ్యాణం
Bhogi Pallu
FREE ENTRY
Kalyanam ticket : $58/family
Light lunch served
Date : 7th Jan 2023, 8 am.
Details and registration link:
https://sactelugu.org/registration
Venue:
Folsom High School, 1655 Iron Point Rd Folsom 95630.
సంక్రాంతి సంబరాలు-2023
2వ వార్షికోత్సవం
RUCHI
INDIAN CUISINE
Shankar Reddy Pathi
Realtor & Loan Officer
916 390 2169
mindtronix
www.mindtronix.com
Contact: sactags@gmail.com
https:/sactelugu.org/ https://facebook.com/sactelugu

# శాక్రమెంటో తెలుగు సంఘం కార్యక్రమాలు

2023 సంక్రాంతి సంబరాలలో ముందస్తు భాగంగా, శాక్రమెంటో తెలుగు సంఘం (టాగ్స్) వారు నవంబర్ – డిసెంబర్ నెలలో నిర్వహించిన ఆటల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శాక్రమెంటో నగరంలోని ఫాల్సం నగరంలో నవంబర్ ఆటల పోటీలు ఘనంగా జరిగాయి. నవంబర్ లో జరిగిన క్రికెట్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర పోటీలలో టాగ్స్ సభ్యులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డిసెంబర్ నెలలో బాడ్మింటన్ పోటీల నిర్వహణకు టాగ్స్ ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొని టాగ్స్ ఆటల పోటీలను విజయవంతం చేశారు. కాలిఫోర్నియా శాక్రమెంటోలో టాగ్స్ ఆటల పోటీలు విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన వారిలో టాగ్స్ కార్యవర్గ సభ్యులు, టాగ్స్ ట్రస్టీలు, టాగ్స్ సలహా మండలి సభ్యులు, టాగ్స్ ఫౌండేషన్ బోర్డు సభ్యులు మరియు టాగ్స్ కార్యకర్తలు ఉన్నారు.

**శాక్రమెంటో తెలుగు సంఘం (టాగ్స్) డిసెంబర్ నెల ఆటల పోటీల చిత్ర మాలిక**







TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
TAGS
WELCOMES YOU
సుస్వాగతం
TAX ID: 92-0189840


TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
TAGS
WELCOMES YOU
సుస్వాగతం
TAX ID: 92-0189840


NORTHERN CA
BADMINTON CLUB


గ్రేటర్ శాక్రమెంటో
తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF
GREATER SACRAMENTO
TAGS
WWW.SACTELUGU.ORG
TAX ID: 92-0189840
JOOLA


గ్రేటర్ శాక్రమెంటో
తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF
GREATER SACRAMENTO
TAGS
సుస్వాగతం
WWW.SACTELUGU.ORG
TAX ID: 92-0189840


NORTHERN CA.
BADMINTON CLUB


TELUGU ASSOCIATION OF
GREATER SACRAMENTO
TAGS
WELCOMES YOU
సుస్వాగతం
TAX ID: 92-0189840






గ్రేటర్ శాక్రమెంటో
తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF
GREATER SACRAMENTO
TAGS
WELCOMES YOU
సుస్వాగతం
WWW.SACTELUGU.ORG
TAX ID: 92-0189840


గ్రేటర్ శాక్రమెంటో
తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF
GREATER SACRAMENTO


NORTHERN CA.
BADMINTON CLUB


గ్రేటర్ శాక్రమెంటో
తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF
GREATER SACRAMENTO
TAGS
WELCOMES YOU
సుస్వాగతం
WWW.SACTELUGU.ORG
TAX ID: 92-0189840


గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization: Federal Tax ID: 92-0189840
www.sactelugu.org
TAGS SPORTS EVENTS
సంక్రాంతి సంబరాలు-2023
TAGS
20వ వార్షికోత్సవం
BADMINTON
3rd Dec 2022
VENUE:
TABLE TENNIS
4th Dec 2022
2421 MERCANTILE DR SUITE D,
RANCHO CORDOVA, CA
GRAND SPONSORS
SHREYUS
INDIAN SUPERMARKET
DevRabbit
Smart IT Delivered
Shankar Reddy Pathi
Realtor & Loan Officer
916 390 2169
Ram Busam
214-597-8346
916-888-1579
Realtor® & Loan Officer
SunshineRealtyMortgage@gmail.com
Details and registration link:
https://sactelugu.org/registration
Contact: sactags@gmail.com
https://sactelugu.org/
https://facebook.com/sactelugu

# టాగ్స్ కమిటీలలో పాలు పంచుకునే సదవకాశం

# Opportunities in TAGS Committees

Since TAGS' inception in the year 2003, TAGS has been dedicated to promoting Telugu Language and Culture in Greater Sacramento. There are many opportunities in TAGS for those who are interested in serving the Telugu community in and around Greater Sacramento. Please contact TAGS President or Chairman at sactags@gmail. com to find out about upcoming opportunities in TAGS Committees. TAGS welcomes Youth Volunteers from Middle Schools & High Schools across greater Sacramento.

We sincerely thank all TAGS Volunteers for all their hard work & extraordinary services. TAGS looks forward to their continued help & support in all our future events and projects.

Please join us in congratulating all the TAGS Volunteers and request TAGS members & Friends to extend your support and cooperation to the TAGS team for the better management of the organization and service to our community in Greater Sacramento.

Let's all work together and build a strong Telugu community!!



# టాగ్స్ 2022/2023 కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు

టాగ్స్ 2022/2023 కార్యక్రమాల ఫోటోలు, వీడియోల వీక్షణకు ఈ క్రింది లంకెలను ఉపయోగించండి:

https://www.facebook.com/SacTelugu/photos_stream

https://www.facebook.com/SacTelugu

https://www.instagram.com/tags.sacramento/



## టాగ్స్ కార్యకర్తల నియామకం




కార్యకర్తలు లేని స్వచ్ఛంద సంస్థ ఊహించడం కష్టం, టాగ్స్ అందుకు మినహాయింపు కాదు. సంక్రాంతి 2020 పండుగ సంబరాల సందర్భం గా ఫాల్సం హై స్కూల్ థియేటర్ కు విచ్చేసిన 1500 కి పైగా అతిధులకు స్వాగత సత్కారాలు, బ్యాక్ స్టేజి మరియు భోజన తదితర కార్యక్రమాలను సమన్వయం చెయ్యడానికి వంద మందికి పైగా టాగ్స్ కార్యకర్తలు సేవలు అందించారు. జనవరి 2021 న శ్రీనివాస కళ్యాణ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు చేయి చేయి కలిపారు. పూర్తి సమయ కార్యకర్తల నియామకం ద్వారా 2023 లో తలపెట్టిన కార్యక్రమాల సన్నాహాల పని వేగాన్ని పెంచేందుకు టాగ్స్ విశేషంగా కృషి చేస్తోంది. టాగ్స్ కార్యకర్త గా బాధ్యతలు స్వీకరించడానికి ఆసక్తి ఉన్న హైస్కూల్ విద్యార్థులు, పెద్దలు sactags@gmail. com ఈమెయిల్ లో సంప్రదించాలని కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేసారు. మీరు లేదా మీ పిల్లలు టాగ్స్ కు కార్యకర్తగా (లేదా యువ కార్యకర్తగా) సహాయ సహకారాలు అందించాలంటే ఈరోజే మాకు ఈమెయిలు చెయ్యండి.



# టాగ్స్ కార్యక్రమాల సమాచారం నమోదు కొరకు..

2023 వ సంవత్సరానికి టాగ్స్ చేపట్టబోయే సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని వివరాలను తెలుసుకోవాలనుకునేవారు http://www. sactelugu. org లేదా https://www. facebook. com/SacTelugu ను సందర్శించాలని లేదా sactags@gmail. com కు ఈమెయిలు లో సంప్రదించాలని TAGS కార్యనిర్వాహక సభ్యులు కోరారు. టాగ్స్ చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని వివరాలు మీ ఈమెయిలు కు అందాలంటే ఈరోజే టాగ్స్ న్యూస్ లెటర్ కు మీపేరు ఈ లంకె ద్వారా నమోదు చేసుకోవలసినదిగా మనవి: https://tinyurl. com/jointags



# విరాళాలకు విజ్ఞప్తి



## TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO (TAGS)

A 501(c)(3) Non-Profit Organization – Federal Tax Id: 92-0189840

### Donor Pledge Form

*Please complete your contact information below check all that applies:*

Donor(s) Name: ______________________________________________

Address: ________________________________________________

Phone: ______________________ Email: ____________________

Signature: _____________________ Date: _________________

**A GIFT OF SUPPORT**

☐ I enclose a check for $____________, payable to TAGS

☐ I Pledge a gift of $______________, payable on or before __________

**Please put my gift toward:**

☐ General Support of TAGS Mission

☐ Education Fund

☐ TAGS Katha Kavita Contest

☐ Other or Split between:
____________ &
________________________

**Other Directions:**

☐ My employer participates in the matching gift program
Name of Employer:
______________________

☐ I would like this donation to be anonymous.

☐ (Optional) My donation is in memory of: ______________
Please send an acknowledgement to
Name: ____________________
Address: __________________

**A GIFT OF YOUR TALENTS & TIME**

I would like to volunteer my time to help by offering the following skills:

☐ Organizing ☐ Fundraising ☐ Marketing ☐ Other: _____

**Please write check on the name of TAGS and mail to:**

**TAGS, Post Box: 1666, Folsom, California 95763**

Now you can donate to TAGS online here: **https://tinyurl.com/donatetags**

*** Thank you ***

**Website:** http://www.sactelugu.org
**Facebook:** https://www.facebook.com/SacTelugu

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక – 2023 వార్షిక పత్రిక – రచనలకు ఆహ్వానం!

మిత్రులారా...శాక్రమెంటో తెలుగు సంఘం ప్రచురించే "శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక" – 2023 నుండి వార్షిక పత్రిక రూపంలో వెలువడుతుంది. అందులో భాగంగా మొదటి వార్షిక సంచిక జనవరి 15, 2023 న విడుదల అవుతుంది. మా రెండవ వార్షిక సంచిక లో ప్రచురణ నిమిత్తం మీకిదే మా ఆహ్వానం – మీ కథలు, కవితలు, మీరు సందర్శించిన ప్రాంతాల విశేషాలు, చిత్రాలు, వ్యాసాలు (ఆధ్యాత్మికం, పరిశీలన, పరిశోధన, విమర్శ తదితర), పుస్తక పరిచయం, జోక్స్, స్థానిక తెలుగు కుటుంబాలు లేదా వారి పిల్లల ప్రతిభా పాటవాల గురించి మాకు తెలియజేయాలనుకొంటే http://lekhini.org ను లేదా ఆన్‌లైన్‌లో Google ఇన్‌పుట్ సాధనను https://www.google.com/intl/te/inputtools/try/ ఉపయోగించి తెలుగులో, టైపు చేసి మాకు పంపండి. మీ ఆర్టికల్స్ మాకు పంపవలసిన ఈమెయిల్: telugusac@yahoo.com . పిల్లలు, పెద్దలు వేసిన బొమ్మలను, తీసిన ఫోటోలను మాకు పంపవచ్చు. ఆపై శాక్రమెంటో తెలుగు వెలుగు వార్షిక సంచిక లో వాటిని పరిశీలించి ప్రచురించే బాధ్యత మాదేనని సవినయంగా మీకు మనవి చేస్తున్నాము. మీ ఆర్టికల్స్ మాకు అందవలసిన **ఆఖరి తేదీ: డిసెంబర్ 20, 2023.** "శాక్రమెంటో తెలుగు వెలుగు" పత్రిక లోని రచనల సర్వహక్కులూ ఆయా రచయితలకూ, రచయిత్రులకూ మాత్రమే చెందుతాయి. రచనలలోని అంశాలకూ, అభిప్రాయాలకూ, అచ్చుతప్పులకూ తత్సంబంధిత రచయిత/రచయిత్రులదే బాధ్యత అని గమనించగలరు.

"శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక" 2022 వార్షిక సంచిక కాపీ, మరియు పూర్వ సంచికలు ఈ లంకె లో ఉంచబడ్డాయి: https://sactelugu.org/tags-patrika/ . శాక్రమెంటో తెలుగు వెలుగు సంచిక మీ ఈమెయిలుకు ఠంచనుగా అందాలంటే, ఈరోజే టాగ్స్ న్యూస్ లెటర్ కు ఈ లంకె ద్వారా నమోదు చేసుకోవలసినదిగా మనవి: https://tinyurl.com/jointags.

**ధన్యవాదాలు!**

**"శాక్రమెంటో తెలుగు వెలుగు" పత్రిక సంపాదక బృందం.**

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# ధారావాహికలు



# స్ఫూర్తి ప్రదాత – నేతాజీ సుభాష్ చంద్రబోస్

.. ఉమా



'మీరు నాకు రక్తం ఇస్తే.. నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను' అనే నినాదంతో భారతదేశ స్వాతంత్ర పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేకత సాధించుకున్నారు నేతాజీ సుభాష్. ఒడిషా రాష్ట్రంలోని ఖాట్గాలో 1879, జనవరి23న ప్రభావతి దేవి, జానకినాథ్ బోస్ దంపతులకు నేతాజీ జన్మించారు. నేతాజీ తండ్రి అడ్వకేట్. జాతీయవాది కూడా అయిన ఆయన బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా పనిచేశారు. చిన్నతనం నుంచి చురుగ్గా ఉండే నేతాజీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందల ప్రభావంతో సన్యాసం స్వీకరించారు. మానవసేవే మాధవసేవ అన్న రామకృష్ణుడి ఉపదేశంతో దేశసేవకు నడుంకట్టారు. జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి పలు పోరాటాల్లో భాగస్వామి అయ్యారు. 1920లో ఇండియన్ సివిల్ సర్వీసెస్ కు ఎంపికైనప్పటికీ తృణప్రాయంగా ఉద్యోగాన్ని వదులుకొని దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే తన ప్రధమ కర్తవ్యం అని ఉద్యమంలోకి అడుగుపెట్టారు. దేశానికి స్వేచ్ఛ రావాలంటే సొంత సైన్యంతో పాటు ఇతర దేశాల సహకారం కూడా అవసరమని భావించాడు. ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి భారత్ కు స్వతంత్రం తీసుకురావడంలో కీలకపాత్ర వహించాడు. అంతకు మునుపు రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీజీతో

సిద్ధాంతపరంగా విభేదించి పదవికి రాజీనామా చేశారు. గాంధీజీ ఆచరించిన అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని.. పోరుబాట కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ బలంగా నమ్మారు. ఈ అభిప్రాయంతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించారు. అయితే నేతాజీ మరణం వెనుక ఉన్న మిస్టరీ ఇంకా వీడలేదు.1945, ఆగస్టు 22న నేతాజీ ప్రయాణించిన యుద్ధ విమానం ప్రమాదానికి గురై ఆయన వీరమరణం పొందినట్లు జపాన్ రేడియో ప్రకటించింది. అయితే ఈ ప్రకటనపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం నేతాజీకి సంబంధి వంద సీక్రెట్ ఫైళ్లను విడుదల చేసినప్పటికీ ఆయన మరణం వెనుక కారణాలు ఇప్పటికీ ప్రపంచానికి ఓ మిస్టరీలానే మిగిలిపోయింది.



శ్రీ ఆర్యా పత్రికలో సంపాదకుడిగా ఆయన రాసిన వ్యాసాలు స్వాతంత్ర సమరంలో పాల్గొనే వీరుల్లో ఉత్సాహాన్ని నింపాయి. తత్వశాస్త్రంలో డిగ్రీ పూర్తిచేసి, ఇంగ్లండ్‌కు వెళ్లిన సమయంలోనే జలియన్ వాలా బాగ్ ఉదంతం చోటుచేసుకుంది. ఐసీఎస్ శిక్షణ తీసుకున్నా అధికారిగా బాధ్యతలు స్వీకరించక స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బ్రిటిష్ అధికారి వెల్స్ క్యూన్ భారత్ పర్యటనకు వ్యతిరేకంగా చిత్తరంజన్ దాస్‌తో కలిసి జరిపిన పోరాటంలో అరెస్టయ్యారు.

స్వతంత్ర పోరాటంలో భాగంగా 11 సార్లు జైలుకు వెళ్లిన సుభాష్ చంద్రబోస్.. ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి భరతమాతను రక్షించేందుకు 'చలో ఢిల్లీ', 'నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అనే నినాదాలను ఇచ్చారు. నేతాజీ ఆధ్వర్యంలో 1944 ఫిబ్రవరి 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండో ప్రపంచ యుద్ధం ఆరంభం కావడంతో ఆంగ్లేయులను దెబ్బ తీయడానికి ఇదే సువర్ణవకాశమని నేతాజీ భావించారు. యుద్ధం ప్రారంభం కాగానే కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాన్‌లో ఆయన పర్యటించారు. జపాన్ సహాయంతో యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఏర్పాటు చేశారు. జపాన్ అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వంను సింగపూర్ లో ఏర్పరచారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నేతాజీ జరిపిన పోరాటం వారికి ముచ్చెమటలు పట్టించింది. అహింస మార్గంలో మాత్రమే స్వతంత్రం లభించదని, ఆయుధాలను చేతపడితేనే సాధించగలమనే నినాదాన్ని నేతాజీ లేవనెత్తారు. భారత్‌కు ఉత్త చేతులతోనేకాదు, ఆయుధాలతో కూడా పోరాడటం తెలుసని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత నేతాజీకే దక్కుతుంది.



జనవరి 23న బోస్ పరాక్రమ దినం గత ఏడాది నుంచి భారత పరిషత్వం నిర్వహిస్తోంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతిని పురస్కరించుకొని ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అంతకు మునుపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ జనవరి 21న ప్రకటించారు. నల్లరాతి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. నేతాజీ జయంతి జనవరి 23న దీనిని ఆవిష్కరిస్తారు.

స్వతంత్రం కోసం తన 23వ ఏటనే భారత జాతీయ కాంగ్రెస్‌లో సభ్యుడిగా చేరిన నేతాజీ.. బ్రిటిషర్ల ఆధిపత్యాన్ని అణచివేయడానికి జీవితమంతా పోరాడారు. తన 41వ ఏటనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. అహింసామార్గం ఆంగ్లేయులకు అర్థంకాని భాషని తెలుసుకున్న బోస్ 1941లో గృహనిర్బంధంలో ఉన్నప్పుడు బ్రిటిష్ సైన్యం కళ్లుగప్పి కలకత్తా నుంచి అదృశ్యమయ్యారు. ఇంటి బయట ఇరవైనాలుగు గంటల నిఘా ఉండగా అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఎక్కడో బెర్లిన్ లో ప్రత్యక్షం కావడం, ప్రపంచ చరిత్రలోనే ఒక అద్భుతమైన ఘట్టం. దాదాపు పదిరోజుల పాటు నేతాజీ ఇంట్లోనే ఉన్నారనే భ్రమ కలిగించి బ్రిటిష్ అధికారుల కళ్ళల్లో కారంకొట్టడం ఆయన వ్యూహ రచనాపటిమకు మంచి ఉదాహరణ.

సాయుధ పోరాటాన్ని బలంగా నమ్మిన బోస్.. జనరల్ మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సింగపూర్, మలేషియాల్లోని భారత జాతీయ సైనికదళానికి జీవం పోశారు. 1944 ఫిబ్రవరి 4న బర్మా రాజధాని రంగూన్ నుంచి భారత్ సరిహద్దులకు ఇండియన్ సైన్యం ప్రయాణమైంది. తర్వాత రెండేళ్లలో కోహిమా కోట, తిమ్మాపూర్– కోహిమాను సైనిక దళం చేరుకుంది. భారత్ జాతీయ సైనిక దళ దాడుల దాటికి తట్టుకోలేక బ్రిటిష్ సైన్యం కుదేలయింది. “నా జీవితం వివేకానందుని ప్రభావంతో రూపొందింది.. జ్వాలాంతమైన వివేకా నందుని దేశభక్తి భావాలు నా రక్తనాళాలలో లావాలా ప్రవహించి నన్ను ఉత్తేజపరుస్తూ జాతీయోద్యమంలో ముందుకు నడిపిస్తున్నాయి” అని బోస్ సగర్వంగా చెప్పుకొన్నారు.

1945 ఆగస్టు 18న ఫార్మోజా సమీపంలో విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లుగా టోక్యో రేడియో ప్రకటించింది. అయితే అప్పట్లో విమాన ప్రమాదం ఏదీ జరగలేదని పలు నివేదికలు తెలిపాయి. నేతాజీ ఎప్పటివరకు జీవించి ఉన్నారు, చివరి రోజులు ఎక్కడ ఏవిధంగా గడిచాయనేది ఇప్పటికీ అంతుచిక్కని రహస్యమే. జవహర్ లాల్ నెహ్రూ అంత్యక్రియలకు సుభాష్ చంద్రబోస్ హాజరైన దృశ్యం, అంటూ ఒక వార్తా పత్రిక ప్రచురించిన కథనం యొక్క ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. సుభాష్ చంద్రబోస్ మాదిరిగా ఉన్న ఒక వ్యక్తి  జవహర్ లాల్ నెహ్రూ పార్థివ దేహం పక్కన నిలిచున్న చిత్రాన్ని ఈ వార్తా కథనం ప్రచురించింది. ఈ దృశ్యాలు నెహ్రూ అంత్యక్రియల డాక్యుమెంటరిలో బయటపడినట్టు ఈ పోస్టులో తెలిపారు. ఆ తరువాత ఆ ఫోటోలో జవహర్ లాల్ నెహ్రూ పార్థివ దేహం పక్కన నిలిచున్నది కంబోడియా బౌద్ధ గురువు వీర ధర్మవర మహాతెర అని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాదని ప్రముఖ రచయిత అనుజ్ దార్ తన ట్వీట్లో తెలిపారు. కంబోడియకు చెందిన బౌద్ధ గురువు వీర ధర్మవర మహాతెర 1999లో అమెరికాలో మరణించారు. ‘ది న్యూయార్క్ టైమ్స్’ వార్తా సంస్థ వీర ధర్మవర మహాతెర మరణ వార్త ను ధృవీకరించింది. ఇదంతా ఎందుకు

చెబుతున్నానంటే నేతాజీ విమాన ప్రమాదంలో మరణించలేదనే వార్తను ప్రజలు ఇప్పటికీ బలంగా నమ్ముతున్నారు, ఎందుకంటే ఆయన శౌర్యం, ధైర్యం, సంఘటనా కుశలత, ప్రయత్నశీలత, త్యాగం, బలిదానాలనే అత్యుత్తమ ఆదర్శాలను ప్రపంచం ముందుంచిన మహానాయకుడు – ఆయన అమరుడు అని ప్రజల నమ్మకం. జననం తప్ప మరణం లేని యోధుడు నేతాజీ అంటే అతిశయోక్తి కాదు. ఇదిలా ఉండగా జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ ఆలయంలో ఉంచిన నేతాజీ అస్థికలకు డీఎన్ఏ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు ఆయన కుమార్తె అనితా బోస్. తన మృతిపై ఇప్పటికీ కొందరికి ఉన్న అనుమానాలకు డీఎన్ఏ పరీక్ష సమాధానాలు ఇస్తుందన్నారు ఆమె. నేతాజీ ఎప్పుడూ ఆధునిక, ఆనంద భారత్ కోసమే కలలు కనేవారన్నారు. నేతాజీ ఆలోచనలు, సిద్ధాంతాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. 1999 లో భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ ఎంకే ముఖర్జీ కమిషన్ మాత్రం విమాన ప్రమాదం తర్వాత కూడా బోస్ సజీవుడిగానే ఉన్నారని పేర్కొంది. దాంతో, టోక్యోలోని రెంకోజీ ఆలయంలో ఉన్న అస్థికలు ఎవరివన్న విషయంలో సందేహాలు బయల్దేరాయి. ఈ నేపథ్యంలో, అనితా బోస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మాండలే జైలులో బోస్ ను బంధించినప్పుడు, హిందువుల పూజ చేసుకునే హక్కుకై పోరాడారు. దుర్గా పూజను ఒక హక్కుగా, ఒక అధికారంగా ఆయన పేర్కొన్నారు. దుర్గా పూజ అంటే అమ్మను పూజించినట్టు, మాతృభూమిని పూజించినట్టు అంటూ ఆయన స్పష్టం చేశారు. రేడియో ఉపయోగాన్ని గుర్తించి, రేడియో ప్రసంగాల ద్వారా ఆయన దిశానిర్దేశం చేసేవారు. నిజానికి ఇప్పటి సోషల్ మీడియా ఏ విధంగా మన గడపలో సమాచారాన్ని అందిస్తోందో, అలాగే ఆ రోజుల్లో సమాచార విప్లవానికి కారణం రేడియో. అలాంటి సాధనాన్ని చక్కగా ఉపయోగించుకున్న దార్శనికుడు నేతాజీ. “నేతాజీ వల్లనే, ఇండియన్ నేషనల్ ఆర్మీ పోరాటం వల్లనే, వారి విజయాలవల్లనే బ్రిటిష్ వారి వెన్ను వణికి, స్వాతంత్ర్య ప్రకటన చేశారు“ అని డా. అంబేద్కర్ అన్నారు. ఇది నిర్వివాదాంశం.

భూమిని చీల్చుకు వచ్చే వెదురు మొక్కలాగా పెద్ద వృక్షమై ఎందరో దేశభక్తులకు ఆదర్శంగా నిలిచారు నేతాజీ, ఆయన ఇప్పటికీ స్ఫూర్తిని ఇస్తూనే ఉన్నారు నేతాజీ. మాతృభూమి దాస్యశృంఖలాలను తుత్తునియలు చేసిన వీరఖడ్గం నేతాజీ. జనవరి 23న పరాక్రమ్ దివస్ సందర్భంగా దేశానికి ప్రాణాలర్పించిన మన దేశ సైనికులకు కృతజ్ఞతలు తెలుపుదాం. మనం నేతాజీ సుబాస్ చంద్రబోస్‌కు నివాళులర్పిద్దాం. నేతాజీ స్ఫూర్తి తో నేడు వాడవాడలా విస్తరించి ఉన్న నేతాజీ యువజన సంఘం తరఫున ఔత్సాహిక యువకులు తమను సాధ్యమైనంత సమాజసేవ చేస్తున్నారు. మరి మనం కూడా వారికి తలో చెయ్యివేసి సాయం చేద్దామా?

ooo

# అన్నాచెల్లెలి గట్టు – 10వ బిట్టు

కలికి (వెంపటి హేమ – భారత్)

"టక్, టక్, టక్" — వేళ్ళు ముడిచి ముడుకులతో తలుపుమీద కొట్టింది అనూరాధ. అచ్చంగా వడ్రంగిపిట్ట ముక్కుతో మానుపైన కొట్టినట్లు చప్పుడయ్యింది. అది ఆ స్నేహితురాళ్ళిద్దరూ కుదుర్చుకున్న ఒప్పందం. తలుపు తెరవకముందే వచ్చినది ఎవరో తెలుసుకునేందుకు ఏర్పరచుకున్న సంకేతమది. అనూరాధ, కాంచనలమధ్య ఈనాడు కొత్తగా పుట్టిన స్నేహం కాదది, ఓనమాలు దిద్దుకున్ననాటినుండీ ఉన్న పరిచయం. వాళ్ళిద్దరూ ఒకేరోజున, ఒకే క్లాసులో, ఒకే బడిలో జేరారు. ఆనాడు మొదలైన స్నేహం ఈ నాటివరకూ కొనసాగుతూనే ఉంది. కానీ కాలేజి దగ్గర వాళ్ళిద్దరిమధ్య ఎడం వచ్చింది. ఇద్దరూ టెంత్ మంచి మార్కులతో పేసయ్యారు. కాంచన కాలేజీలో చేరింది, అనూరాధను తండ్రి చదువు మాన్పించాడు. అనూరాధ ఇల్లుపట్టి రెండే ళ్ళయ్యింది. కాంచన ఇంటర్ పూర్తిచేసి, బి.ఎస్సీ లో చేరింది. వాళ్ళిద్దరూ ఇదివరకులా రోజూ కలుసుకోలేకపోయినా, అప్పుడప్పుడు కలుసుకుంటూ ఆనాటి స్నేహాన్ని అలాగే నిలుపుకున్నారు.

"రేపు "శివరాత్రి" కదా – లక్ష్మణేశ్వరతీర్థంలో గొప్ప తిరణాల జరుగుతుంది, కాలేజీ అమ్మాయిలమందరమూ కలిసి రేపు ఆ తీర్థానికి వెళ్ళాలనుకుంటున్నాము, నువ్వుకూడా రావే" అంటూ, కాంచన కాలేజీకి వెళ్ళుతూ దారిలో అనూరాధవాళ్ళ ఇంటి దగ్గర ఆగి, చెప్పివెళ్ళింది. అనూరాధ తండ్రి ఊళ్ళో లేడు. తీర్థానికి వెళ్ళడానికి తల్లిని అనుమతి అడిగింది అనూరాధ. తల్లి వెంటనే ఒప్పుకుంది, అనూరాధ తన స్నేహితురాలితో కలిసి లక్ష్మణేశ్వరం వెళ్ళడానికి. అనూరాధకు బ్రహ్మానందమయ్యింది.

" సరిగా సమయానికి నాన్న ఊళ్ళో లేకపోవడం నిజంగా నా అదృష్టం, ఉంటే ఒక్కనాటికి నన్ను పంపేవారు కాదు" అనుకుంది అనూరాధ.

అనూరాధ తండ్రి శేషగిరి నిరంకుశుడు. ఆయన అనుమతి లేకుండా ఆ ఇంటిలో ఎవరు ఏమి చేసినా ఆయన ఊరుకోడు. తల్లి జానకి భర్తకు పూర్తిగా వ్యతిరేకం. పాలుతాగి పోతున్న పిల్లినికూడా గట్టిగా అదలించని శుద్ధ సాత్వికురాలు ఆమె. కూతురు అనుమతి అడగగానే, "పోనీ పాపం! ఈ ఒక్కరోజుకీ సరదాగా వెళ్ళి వస్తుంది. తండ్రి ఊళ్ళో ఉంటే ఎలాగా వెళ్ళనిచ్చేవారుకాదు. వెళ్ళేది అమ్మాయిలతోనేకదా, అభ్యంతరమెందుకు" అనుకుంది జానకి.

తను తిరణాలకు వస్తున్న విషయం కాంచనకు చెప్పివస్తా – నంటూ తల్లికి చెప్పి, కాంచన వాళ్ళ ఇంటికి బయలుదేరింది అనూరాధ.

ఎన్నిసార్లు కొట్టినా తలుపు తెరవబడకపోయేసరికి అనూరాధకు విసుకొచ్చింది. " తల్లీ, కూతురూ కలిసి ఎక్కడికైనా వెళ్ళారనుకోడానికైనా గుమ్మానికి తాళం వేసిలేదు. వీళ్ళేమైపోయినట్లు" అనుకుంది.

సరిగా ఆ సమయంలో దేవుడి ఊరేగింపు జరుగుతోంది ఆ వీధి వెంట. బాజా భజంత్రీలతో బ్రహ్మాండంగా సాగుతోందది. అనూరాధ వెనక్కి తిరిగి తలుపునానుకుని ఆ ఊఱేగింపును చూస్తూ నిలబడింది. అంతలో హఠాత్తుగా తలుపులు తెరుచుకున్నాయి. తలుపు నానుకునివున్న అనూరాధ పరాకుగా ఉండడంతో, నిలదొక్కుకోలేక తూలి పడిపోబోయింది. అకస్మాత్తుగా రెండు చల్లని చేతులు ఆమెను పడిపోనీకుండా పట్టుకుని ఆపాయి. అతిచల్లని స్పర్శ! అకస్మాత్తుగా జరిగిన ఆ సంఘటనకు అనూరాధ ఒళ్ళు జలదరించింది.

అనూరాధను పడిపోకుండా పట్టుకున్న వ్యక్తి పేరు శ్రీనివాస్, కాంచనకు పెద్దమ్మ కొడుకు. చిన్నప్పుడు, అప్పుడప్పుడు అతన్ని కాంచన వాళ్ళ ఇంట్లో చూసిన గుర్తుంది అనూరాధకు. కలిసి ఆడుకునేవారు. అతడు అప్పుడు కుర్రాడు. ఇప్పుడు సుమారుగా పాతికేళ్ళ యువకుడు. స్నానం చేసి, తలైనా తుడుచుకోకుండా లుంగీ కట్టుకుని, బుజాలమీదుగా తువ్వాలు కప్పుకుని ఉన్నాడు. అంతలా ఆగకుండా తలుపు కొడుతున్న దెవరో చూడాలని హడావిడిగా వచ్చాడేమో, అతనికి తలతుడుచుకునే వ్యవధి లేకపోయింది. అతని తలనుండి కారుతున్న నీటితో అనూరాధ బట్టలు కూడా తడిశాయి.

అనూరాధ కంగారుపడింది. అతని చేతులనుండి విడిపించుకుని దూరంగా వెళ్ళి నిలబడి అడిగింది, “క — క — క — క్కాంచన ఏమయ్యింది?” కంగారుపడం వల్ల అనూరాధకు మాట తడబడింది.

అతడు చిరునవ్వు నవ్వాడు. “ ఐతే మా కాంచన చెప్పిన డియరెస్టు అండ్ బెస్టు ఫ్రెండువి నువ్వేనన్నమాట! నీ పేరు అనూరాధ కదూ? హలో! నాపేరు శ్రీనివాస్. కాంచనపెద్దమ్మ కొడుకుని. ఈ ఊరికి ఇంటర్వ్యూ కోసం వచ్చా, కాలేజీలో లెక్చరర్ పోస్టుకి” అన్నాడు.

“ముందు నాకు కాంచన ఏమయ్యిందో చెప్పండి, నన్ను రమ్మని, తనిలా మొహం చాటెయ్యడం ఏమీ బాగాలేదు” అంది అనూరాధ.

“నిజంగానే ఏమీ బాగాలేదు. అసలా టెలిగ్రామ్ రావడమే బాగాలేదు. కానీ వచ్చింది! కాంచన అక్కకి నెలలు నిండకముందే నొప్పులు వచ్చాయిట! వెంటనే బయలుదేరి రమ్మని టెలిగ్రామ్ ఇచ్చారు. ఉన్నబడంగా మా పిన్నీ, కూతురూ బయలుదేరి వెళ్ళాల్సివచ్చింది. ఒక్కసారి ఆగండి, నేను బట్టలు మార్చుకుని వచ్చి తక్కిన విషయాలు చెపుతా. అంతవరకు మీరిలా కూర్చోండి” అంటూ హాల్లో – అక్కడే ఉన్న కుర్చీ చూపించాడు.

అప్పుడు గమనించింది అనూరాధ, అతడు స్నానం చేసి, తలా, ఒళ్ళూ తుడుచుకోకుండా కంగారుగా వచ్చాడని. తన బట్టలకు అంటిన తడిని చూసి నవ్వుకుంది. ఆ తడి ఆరేవరకూ తను ఇంటికివెళ్ళడం ఎలాగా కుదరదు. తనిక్కడ కొంతసేపు ఉండక తప్పదు మరి” అనుకుని, ఫాన్ వేసి వచ్చి కుర్చీలో కూర్చుంది.

కొంతసేపట్లో అతడు తెల్లని పైజామా లాల్చీలు తొడుక్కుని, తల తుడుచుకుని క్రాపింగ్ నీటుగా దువ్వుకుని వచ్చి అనూరాధ కూర్చున్న చోటుకి కొంచెం ఎడంగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. “ఇప్పుడు చెపుతున్నా వినండి కాంచన ఏమందో...” అంటూ కొంటెగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ, “ నన్నుమాత్రం తప్పుపట్టకూడదు మరి” అన్నాడు.

“మిమ్మల్నేమీ తప్పుపట్టనులేండి, చెప్పండి, ఫరవాలేదు” అంది అనూరాధ.

“ఐతే వినండి... “ తిరణాళకు వెళ్ళడం కోసం రేపు ఒక నల్లపిల్ల పాపం!ఎంతో ఆశగా వస్తుంది, దాని మనసు నొచ్చుకోకుండా జాగ్రత్తగా ఈ విషయం చెప్పు- నేనిలా తప్పనిసరి పరిస్థితిలో అమ్మతో వెడుతున్నానని” అంటూ ఎంతో ఇదిగా చెప్పి వెళ్ళింది. తిరిగిరాగానే తప్పకుండా వచ్చి కలుస్తానని కూడా చెప్పమంది.” ఒక్క సెకన్ ఆగి అన్నాడు మళ్ళీ , " మీరు నాకు నల్లపిల్లని అనిపించడం లేదు మరి, కాంచన అలా ఎందుకంది?"

"మిల్కీవైట్ కాంచేన ముందు నేను నాలుపే కదా! అప్పుడప్పుడు అలా అంటుండినన్ను కాంచన, నాకేం కోపం రాదు. సరే, ఇక నేనేమనుకుంటాను... అలాంటి తప్పనిసరి పరిస్తితి వచ్చినప్పుడు ఎవరుమాత్రం ఏం చెయ్యగలరు! నాకే ప్రాప్తం లేదు అనుకుంటా. "జన్మకో శివరాత్రి" అనుకున్నా! ఇప్పుడు నాప్రాప్తం ఇంతేనని సరిపెట్టుకుంటా... మళ్ళీ నా జన్మలో ఇటువంటి మంచి అవకాశం వస్తుందనుకోను” అంటూ బాధగా నిట్టూర్చింది అనూరాధ.

శ్రీనివాస్ నొచ్చుకున్నాడు, “రేపు నేను ఎలాగా తిరణాలకు వెళ్ళాలనుకుంటున్నా. మీకు అభ్యంతరం లేకపోతే మా చెల్లెలి బదులు మీకు నేను తోడుంటా.”

అనూరాధ తలపైకెత్తి అతనిముఖంలోకి సూటిగా చూసింది. ఆ చూపును చదవగలిగాడు శ్రీను.

“ఏమంత పరిచయముందని ఇతనితో వెళ్ళడం – అని మీ కనిపిస్తే ఎవరిదారిన వాళ్ళం వెడదాము. ఒకళ్ళతో ఒకళ్ళం కనీసం ఒక్క మాటకూడా మాటాడుకోవద్దు. కానీ ఏదైనా అవసరం వస్తే నన్ను పిలవండి. వెంటనే నేను పలుకుతా. అంతవరకూ పక్కపక్కల నడుస్తున్నా మీరెవరో, నేనెవరో అన్నట్లుగా ఉందాము. సరా” అని, “నా ఐడియా బాగుందికదూ” అని అడిగాడు అతడు.

ఏమీ జవాబు చెప్పకుండా అనూరాధ ఆలోచనలో పడింది. “ఇది నాకు అనుకోకుండా వచ్చిన అవకాశం. నేను దీనిని చేజేతులా జారవిడుచుకుంటే మళ్ళీ ఈ జన్మకి మరో అవకాశం చచ్చీదాకా కూడా రాకపోవచ్చు. ఇతను చెప్పినట్లు చేస్తేసరి, మనిషి మంచివాడనే అనిపిస్తున్నాడు. అయినా, ఎవరిదారిన వాళ్ళు వెళ్ళాడమే కదా” అనుకుంది అనూరాధ. ఎట్టి పరిస్థితిలోనూ ఆయాచితంగా వచ్చిన తిరణాలకు వెళ్ళే అవకాశాన్ని జారవిడుచుకోవా లనుకోలేదు ఆమె. అందుకే అన్నారు పెద్దలు, “బుద్ధిః కర్మానుసారిణీ” అని!

“రేపు నేను పెండరాళే భోజనం చేసి వచ్చేస్తా, మీరూ సిద్ధంగా ఉండండి. ఇద్దరం ఎవరిదారినవాళ్ళమ్ కలిసి వెడదాము” అంటూ నవ్వింది అనూరాధ.

"ఓ. కే. " అంటూ అతడూ నవ్వాడు. "రేపు తొమ్మిదయ్యేసరికి నేను సిద్ధంగా ఉంటాను. మీరు రాగానే బయలుదేరుదాము. బై ది బై! దొడ్లో మల్లిపందిరి విరబూసింది. కావాలనుకుంటే  కోసుకువెళ్ళండి, ఈలోగా మీ బట్టలకంటిన తడి కూడా ఆరిపోతుంది" అన్నాడు శ్రీను. వెంటనే అనూ మొహం విప్పారింది. అంతా తెలిసిన చోటే కనుక లేచి దొడ్డివైపుకి పరుగెట్టింది, మల్లెమొగ్గలు కోసుకోడానికి. మల్లెల మీద ఆశలేని మగువలుంటారా ఈ భూమి మీద!

వెనకాలే వెళ్ళాడు శ్రీను. క్రిందిబారు మొగ్గలు అనూ కోస్తూంటే, ఎత్తుగా ఉన్నవి శ్రీను కొయ్యసాగాడు. ఇద్దరూ అలా ఆ మల్లెపందిరి చుట్టూ తిరుగుతూ మల్లెమొగ్గలు కోస్తూ క్రమంగా కబుర్లు చెప్పుకోడం మొదలుపెట్టారు. "కలిసి ఏడడుగులు వేస్తే చాలు స్నేహితులౌతారు" అంటారు. అలాంటిది వాళ్ళు ఆ మల్లిపందిరి చుట్టూ తిరుగుతూ అంతకంటే ఎన్నో రెట్లు ఎక్కువే అడుగులు వేశారు. కలిసి అన్ని అడుగులు నడిచాక వాళ్ళిద్దరిమధ్య స్నేహం కలిసిపోడంలో ఆశ్చర్యమేముంది! మల్లెమొగ్గలు కొయ్యడం పూర్తి అయ్యేసరికి వాళ్ళిద్దరూ స్నేహితులుగా మారడమేకాడు, ఒకరినొకరు "అనూ" అంటే, "శ్రీనూ" అంటూ పేర్లుపెట్టి పిలుచుకోసాగారు.

# # #

మరునాడు లేచింది లగాయితూ తిరణాలకు వెళ్ళే సమయం కోసం తహతహలాడుతూ ఎదురుచూడసాగింది అనూరాధ. నిలుచున్నచోట నిలబడకుండా ఇల్లంతా అల్లంగమ్ తిరుగుతున్న కూతుర్ని చూసి మూసిముసిగా నవ్వుకుంది జానకి, అనూరాధ తల్లి. ఆమెకు తన చిన్నతనం గుర్తొచ్చింది. తమ ఊళ్ళో దసరా పండుగ అమ్మవారి గుడిలో గొప్పగా జరిగేది. అమ్మవారికి రోజుకో రూపంగా ముస్తాబు చేసేవారు. ఆరోజుల్లో తానూ గుడికి వెళ్ళడం కోసం ఇలాగే తహతహలాడేది ఆ పదిరోజులూ – గుడికివెళ్ళి ఆ రోజు అమ్మవారిని ఎలా అలంకరించారో చూడాలని!

"అనూరాధను బడి మానిపించాక, ఆమె ఇల్లుకదిలి ఎక్కడికీ వెళ్ళిందిలేదు. తండ్రి ఊళ్ళో ఉంటే ఆమెకు ఈ వేళ కాంచనతో కలిసి తీర్థానికి వెళ్ళే ఈ అవకాశం దక్కేది కాదు. పాపం, వెర్రిపిల్ల! జన్మకో శివరాత్రి! వెళ్ళిరానీ" అనుకుంది జానకి, ఆ  తరువాతి కాలంలో కాంచన ఉనికిలో వచ్చిన మార్పులేమీ ఆమెకు తెలియకపోవడంవల్ల.

కాంచన ఊళ్ళో లేదన్న విషయం అనూరాధ తల్లికి చెప్పలేదు.

భయంకరమైన కట్టడిలో పెరిగిన పిల్లలు, ఏమాత్రం అవకాశం దొరికినా ఆ కట్లు తెంపుకుని స్వేచ్ఛా విహంగాలై వినీలాకాశంలో విహరించాలని అనుకోవడం సహజం. అనూరాధకి ఈరోజు అటువంటి అవకాశం దొరికింది. దాని నామె సంపూర్ణంగా వినియోగించుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంది. కన్నతల్లిని మోసగిస్తున్నదన్న ఆలోచనే రాలేదు ఆమెకు! "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభం" అన్నారు పెద్దలు!

తొమ్మిదయ్యే సరికల్లా భోజనం చేసి, చక్కగా ముస్తాబై, బారుగా జడల్లుకుని, తలలో మల్లిపూలుచెండు పెట్టుకుని తల్లి ఎదుట నిలబడింది అనూరాధ, సెలవు అడగడం కోసం. పదహారణాలా తెలుగింటి అమ్మాయిలా ముస్తాబై వచ్చిన తన కూతుర్ని చూసి ఆ తల్లి మురిసిపోయింది. "కాంచనంత తెలుపు కాకపోవచ్చు గాని, దీనికున్న చక్కదనం కాంచనకేదీ" అనుకుంది మనసులో.

"అప్పుడే బయలుదేరాలా? ఇవిగో వందరూపాయిలు, సరిపోతాయిగా... జాగ్రత్తగా వెళ్ళిరా. కాంచన అమ్మగారిని అడిగానని చెప్పు, మర్చిపోకేం! అందరూ కలిసికట్టుగా ఉండండి. విడిపోతే దారి తప్పిపోతారు. చీకటి మూసుకులో ఘోరాలు దాగి ఉంటాయి, చీకటి పడకముందే ఇల్లు చేరాలి సుమీ!" కూతురు ఇల్లుదాటి వెళ్ళేవరకూ అలా ఏవేవో జాగ్రత్తలు చెపుతూనేవుంది ఆ తల్లి.

# # #

గగన వీధిని మేఘాలు పరుగులుపెడుతున్నాయి. చల్లనిగాలి మెల్లమెల్లగా వీస్తూ ఎండని వేడెక్కనీయడంలేదు. ఆహ్లాదకరంగా ఉందనిపిస్తోంది వాతావరణం. బిరబిరా నడుచుకుంటూ కాంచన ఇంటికి చేరింది అనూరాధ. అప్పటికే తయారై అనూరాధ రాకకోసం ఎదురుచూస్తున్న శ్రీనివాస్, అల్లంత దూరంలో ఆమె కనిపించగానే ఇంటికి తాళం వేసి, గబగబా గుమ్మాలుదిగి వీధిలోకి వచ్చేశాడు. ముందురోజు చేసుకున్న నిర్ణయం ప్రకారం ఒకరినొకరు పలకరించుకోకుండా, ఇద్దరిమధ్యా అసలు పరిచయమే లేనట్లుగా, ఎవరిదారిన వాళ్ళు నడవసాగారు. శ్రీనివాసుకు ఆ ఊరినిగురించి ఏమీ తెలియకపోయినా అనూరాధకి కొంచెంగా తెలుసు – కాలేజీ పక్కనుండి గోదావరి వారగా వెళ్ళే రోడ్డు నేరుగా లక్ష్మణేశ్వరం వెడుతుందని ఎవరో అనగా ఆమె విని ఉంది. అంతేకాదు, ఆ దారి వెంట తండోప తండాలుగా నడిచి లక్ష్మణేశ్వరమ్ వెడుతున్న భక్తులు కనిపించారు. ఇక దారికోసం తడుముకోవలసిన అవసరం లేకపోయింది. వారితోపాటుగా తామూ నడవసాగారు అనూ, శ్రీనూ కూడా.

జనసందోహాన్ని చూసిన శ్రీనివాస్ కి భయం పుట్టింది, తనదీ అనూది చెరోదారీ అయిపోతుందేమోనని. వెంటనే అతడు ఆమె పక్కకొచ్చి నడవసాగాడు. ఇంకా కొంతదూరం నడిచేసరికి ఇద్దరూ ఒకేచోట ఉండాలంటే అదికూడా సరిపోదనిపించడంతో, వెనక ఏర్పరచుకున్న నిబంధనలన్నీ మర్చిపోయి, చేయీ చేయీ కలుపుకుని నడవసాగారు. అలా వాళ్ళు జంటగా నడిచి నడిచి ప్రభలున్నమైదానాన్ని చేరుకున్నారు. గుడి దగ్గరకి వచ్చేసరికి వాళ్ళు, ఒకరికొకరు అత్యంత ఆత్మీయులుగా మారిపోయారు.

లక్ష్మణేశ్వరం పశ్చిమగోదావరి జిల్లాలో, గోదావరీ పాయల్లో ఒకటియైన వశిష్ట నదీ తీరానవున్న సుప్రసిద్ధ శైవ క్షేత్రం. శ్రీరామచంద్రుడు సీతా, లక్ష్మణ సమేతుడై దండకారణ్యంలోని గోదావరీ తీరంలో సంచరిస్తున్నప్పుడు శివరాత్రి పుణ్యకాలం సమీపించింది. అప్పుడు లక్ష్మణుడు గోదావరీ తీరంలో ఒక శివలింగాన్ని ప్రతిష్టించి, పూజకు ఏర్పాట్లు చేశాడుట. ఆ శివలింగానికి శివరాత్రి రోజున, అవతారమూర్తులైన వారు ముగ్గురూ తొలిసారిగా భక్తిశ్రద్ధలతో పూజ చేశారని స్థలపురాణం చెపుతోంది. లక్ష్మణునిచే ప్రతిష్ఠించబడిన శివలింగం కనుక అక్కడ స్వామి లక్ష్మణేశ్వరస్వామిగా ప్రసిద్ధిపొందాడు. ప్రతి

శివరాత్రికి ప్రత్యేకంగా అక్కడ గొప్ప పండుగ జరుపుతారు. సీతారామలక్ష్మణులచేత పూజింపబడిన ఆ లింగాన్ని తాముకూడా పూజించి తరించాలని భక్తజనులు దేశం నలుమూలలనుండీ ప్రతి సంవత్సరం శివరాత్రికి అక్కడికి తండోపతండాలుగా తరలివస్తారు. ప్రతి ఏటా శివరాత్రినాడు అక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది. ఆ చుట్టుపక్కల ఊళ్ళలోని జనం నడిచే వెడతారు దైవ దర్శనానికి.

అనూరాధా శ్రీనివాసులు ముందుగా పళ్ళు, కొబ్బరికాయ పూజా సామగ్రి కొనుక్కుని దైవదర్శనానికి వెళ్ళారు. దైవానికి పళ్ళు, కొబ్బరికాయ సమర్పించి ప్రసాదం తీసుకున్నారు ఇద్దరూ. శివునికి లక్షపత్రి పూజ జరుగుతోంది. వేద పండితులు చదువుతున్న మంత్రాలు శ్రవణ పేయంగా వినిపిస్తున్నాయి. గుడి మండపంలో లక్షపత్రి పూజాకై మారేడుదళాలు గుట్టగా పోసి ఉన్నాయి. కొంతమంది భక్తులు వాటిని శుభ్రం చేస్తున్నారు. భక్తులు ఒకరొకరుగా వచ్చి గుడిగంటను మోగిస్తుండడంతో గంటానాదం అవిశ్రాంతంగా వినిపిస్తోంది. అనూ, శ్రీను గుడి మండపంలో ఒక వారగా కూర్చుని ప్రసాదాలు పంచుకు తిన్నారు. ఇద్దరూ ఇలా కలిసి తిరగడం, ప్రసాదాలు పంచుకు తినడం – ఇదంతా ఒక నూతనానుభవంగా ఉండి, గగుర్పాటు కలిగిస్తోంది వాళ్ళిద్దరికీ కూడా. అంతలో “అనూరాదమ్మగారూ” అంటూ ఎవరో తనను పేరుపెట్టి పిలిచినట్లై తలెత్తి చూసి, గతుక్కుమంది అనూరాధ.

ఎదురుగా తన తండ్రి నడుపుతున్న ఫాన్సీ షాపులో పనిచేసే గణపతి కనిపించాడు. అతడు దగ్గరగా వస్తూ, “అయ్యబాబోయ్! ఎవరో అనుకున్నానండి అమ్మాయిగారూ, మీరేనాండీ” అన్నాడు ఆశ్చర్యపోతూ.

అనూరాధ తడబడింది. అంతలోనే సద్దుకుని, “ఔను, బంధువులతో కలిసి తిరణాలకొచ్చాను. ఈయన వాళ్ళ అబ్బాయి. నేను దారితప్పిపోతే, నన్ను వెతుక్కుంటూ వచ్చారు ఈయన. మీవాళ్ళెక్కడ? వాళ్ళు మీతోరాలేదా'''అని మాటమార్చి అడిగింది అనూరాధ. ఆమె అలా అబద్ధం ఎందుకు చెప్పిందో అర్థం చేసుకోలేని శ్రీనివాస్ తెల్లమొహం వేశాడు, కానీ ఏమీ మాట్లాడకుండా ఉండిపోయాడు.

"ఎవరూ రాలేదమ్మా. పిల్లాడికి ఒళ్ళుబాగోలేదు, తల్లి కొడుకుని కనిపెట్టుకుని ఉంది. నేను పిల్లాడి ఆరోగ్యం కోసం వాడిపేరున పూజ చేయిద్దామని ఇటు వచ్చా. ఇక ఉంటానమ్మా! వెడతా బాబూ"అంటూ అతడు వెళ్ళిపోయాడు.

అనూరాధ శ్రీనుకి సంజాయిషీ చెప్పుకుంది, “ఏం చెయ్యను చెప్పు, వీడొట్టి తంపులమారి తెంపి! మా నాన్నకి నమ్మిన బంటు. ఆయనతో ఏం చెపుతాడోనన్న భయంతో, పెద్దవాళ్ళతో కలిసివచ్చాననుకోడం కోసం అలా అబద్ధమాడా. ఇంకా నాకు నమ్మకం లేదు, వీడు మా నాన్నకు పితూరీ చెయ్యకుండా ఊరుకుంటాడని.”

“ వెళ్ళిపోయాడుగా. ఇంక అతన్ని తలుచుకోవద్దు. మనం కాసేపు అటూ ఇటూ తిరిగి ఎంజాయ్ చేద్దామ్, పద” అంటూ లేచాడు శ్రీను. అతన్ని అనుసరించింది అను.

ఆ తరవాత వెళ్ళి వాళ్ళు "ఫ్లైయ్యింగ్ వీల్", "రోలర్ కోస్టర్" ఎక్కారు, ఎన్నెన్నో గేముల్లో పాల్గొన్నారు, తిరణాల మొత్తం తిరిగి చూశారు. తిరిగితిరిగి అలిసిపోయారు. టీ తాగడం కోసం ఒక "టీ స్టాల్" దగ్గర ఆగారు వాళ్ళు.

పొద్దు పడమటకి వాలింది. అకస్మాత్తుగా వాతావరణంలో ఏదో మార్పు చోటుచేసుకుంది. అప్పటికే చాలామంది యాత్రీకులు తిరుగుప్రయాణమై వెళ్ళిపోతున్నారు. శ్రీను, అనూలకు  మాత్రం ఇంకా తనివితీరినట్లు అనిపించడంలేదు. కానీ, ప్రకృతి వాళ్ళకు సహకరించలేదు.

గాలి జోరుగా వీయసాగింది. మేఘాలు గుమిగూడి సూర్యుణ్ణి కమ్మెయ్యడంతో పొద్దు తెలియలేదు ఎవరికీ. "బంగాళాఖాతంలో "అల్పపీడనద్రోణి" ఏర్పడిందని రేడియోలు ఘోషించాయని జనం చెప్పుకోడం మొదలుపెట్టారు. ఏ క్షణం లోనైనా వాన కురిసేలా ఉంది వాతావరణం. తొందరగా ఇళ్ళు చేరాలని టోందరపడసాగారు జనం. షాపులు పెట్టుకున్నవాళ్ళ కంగారు చెప్పనలవి కాకుండాఉంది. అనూ, శ్రీను కూడా తప్పనిసరిగా తిరుగు ప్రయాణమయ్యారు.

ఇదివరకులా ఇప్పుడు మందితో కలసి నడిచేందుకు కుదరదు. వచ్చేటప్పుడు అందరి గమ్యమూ ఒకటే – అది లక్ష్మణేశ్వరము. కానీ ఇప్పుడు వేరువేరు ఊళ్ళనుండి వచ్చిన జనం వేరువేరు దారులు పట్టుకుని తిరిగి వెడుతున్నారు. తాము ఏ దారిని వచ్చారన్నది వాళ్ళు గుర్తించలేకపోయారు. ఒక కుటుంబం గుంపుగా వెడుతూంటే వాళ్ళని ఆపి, దారి అడిగారు.

ఆ కుటుంబంలో పెద్దావిడ వీళ్ళవైపు పరిశీలనగా చూసి, "చక్కగా ఉంది మీ జోడీ! ఇదిగో అమ్మాయీ , మీకు పెళ్ళాయ్యి ఎన్నాళ్ళయ్యింది" అని అడిగింది.

ఆమె అలా అడిగేసరికి అనూ సిగ్గుపడి తలదించుకుంది. శ్రీను ఆమెను చెయ్యిపట్టుకుని వేరేచోటికి తీసుకెళ్ళిపోయాడు. కానీ, ఆ పెద్దామె మాటలు వాళ్ళ మనసులో ఏవేవో కొత్త ఊహలు రేపాయి. వాళ్ళకు ఇంతవర కెప్పుడూ ఎరుగని కొత్తకొత్త ఆలోచనలు రావడం మొదలుపెట్టాయి. వాళ్ళ హృదయాల్లో ఏదో తెలియని అలజడి మొదలయ్యింది. ఇదివరకులా స్వేచ్ఛగా ఒకరినొకరు చూసుకోలేక వాళ్ళు, ఒకళ్ళనొకళ్ళు దొంగచూపులు చూసుకోసాగారు.

శ్రీనివాస్ మరో వ్యక్తిని అడిగాడు దారి. అతడు ఆ ఊరివాడే కావడంతో వాళ్ళను చూసి జాలిపడ్డాడు. " వానొచ్చేలా ఉంది, తొందరగా వెళ్ళండి. రోడ్డుదారైతే చుట్టు. ఉత్తరంగా కొంతదూరం వేడితే తూరుపుపడమరలుగా ప్రవహిస్తున్న కాలవ ఒకటి కనిపిస్తుంది.  ఆ కాలవ గట్టుమీద తూరుపుగా నడిస్తే – అది అడ్డదారి, మీ ఊరు తొందరగా చేరుకుంటారు. ఆకాశాన్ని చూస్తే మీరు తడిసిపోక తప్పదనిపిస్తోంది. తొందరగా నడవండి" అంటూ అతడు సానుభూతితో మాట్లాడాడు. అతనికి ధన్యవాదాలు చెప్పి, అతడు చెప్పిన దారివెంట వేగంగా నడివసాగారు వాళ్ళు. ముందు శ్రీను, అతనివెనుక అనూ! ఒక కిలోమీటరైనా నడిచారోలేదో సన్నగా  చినుకులు మొదలయ్యాయి. వాళ్ళు అతడు చెప్పిన కాలవగట్టు వెంబడి నడవసాగారు.

కొద్దిసేపట్లో గాలి జోరు పెరిగింది, వానహోరు హెచ్చింది. తరచూ మెరుస్తూ, ఉరుముతూ బీభత్సంగా ఉంది ఆకాశం. కాలువకి ఇటూ అటూ ఉన్న పంటపొలాలు గాలికి అలలు అలలుగా అందంగా కదులుతున్నాయి. పొలాలకు ఆవలగా మట్టిదిబ్బలపై నాటిన సరుగుడుమొక్కలలో చేరి గాలి ఈలలు వేస్తోంది. చూస్తూండగా వాన కుండపోతగా కురవసాగింది. వర్షధారలమాటున ప్రకృతి మసగబారి, కళ్ళకు ఏమీ సరిగా కనిపించడం లేదు. నీటిధారలు మీదపడి సూదుల్లా గుచ్చుకోడం మొదలుపెట్టాయి. ఉరుముల మెరుపుల జోరు పెరిగింది. పెద్దగా మెరిసిన మెరుపుకాంతిలో కాలవపక్కనున్న కొబ్బరి తోటలో ఒక చిన్న పాక కనిపించింది. వాన ఉధృతం తగ్గేవరకు అందులో తలదాచుకోవాలన్న ఉద్దేశంతో వాళ్ళు అటు పరుగెత్తారు. మరో మెరుపు వెలుగులో ఆ పాకలో ఒక వారగా బోలెడు వట్టిగడ్డి కుప్పగా వేసి ఉంది. ఆ పాకలో పశువులు లేవు. కానీ, ఆ గడ్డిమీద రెండు పెద్దపెద్ద పాములు చెర్లాడుతూండడం మెరుపుల వెలుగులో కనిపించింది. రెండడుగులు ముందుకు వేసిన అనూరాధ కెవ్వున అరిచి వెనక్కి వచ్చి భయంతో ఒణుకుతూ శ్రీనుని అల్లుకుపోయింది. ఆ పాములు రెండూ ఆ అలజడికి జడిసి చెరోపక్కకీ పారిపోయాయి.

విపరీతమైన భయంతో తనను వాటేసుకున్న అనూరాధను చేరదీసుకుని ఆమెకు ధైర్యం చెప్పాడు శ్రీనివాసు. "భయంలేదు అనూ, అకస్మాత్తుగా చూడగానే రెండూ ఒకేపోలికగా కనిపించడంతో జనం వీటిని చూసి త్రాచుపాములనుకుని భయపడి చంపుతారుగాని, త్రాచుకున్నట్లు వీటికి పడగ గాని, విషమున్న కోరలుగానీ ఉండవు. ఇదొట్టి పిరికిగొడ్డు. పేరు జెర్రిగొడ్డు! అలికిడి తెలియగానే ఆమడదూరం దౌడు తీస్తుంది గాని కరవడానికి ఎంతమాత్రం ప్రయత్నించదు. చూడు, మనం రాగానే అవి ఎలా పారిపోయాయో! వీటిని చూసి భయపడనక్కరలేదు. పైగా ఇవి పొలంలోని ఎలకల్ని పట్టి, రైతులకు మేలుచేస్తాయి కూడా."

అతని మాటలు విన్నాక అనూరాధ భయం తగ్గిందిగాని, ఆ కౌగిలి సడలలేదు. పరస్పర పరిష్వంగంలో మైమరచి వాళ్ళు తామున్న స్థితిని, పరిసరాల్ని పూర్తిగా మర్చిపోయారు. పరువానికివచ్చిన వయసుకావడంతో వాళ్ళకు తాము చూసిన పాములజంట అద్భుతవిన్యాసం ప్రేరణ అయ్యింది. చలిగా ఉన్న వాతావరణం, అరుదైన ఏకాంతం దానికి తోడయ్యి వాళ్ళని హద్దుమీరేలా చేసింది. పాకలో పరుచుకుని ఉన్న వట్టిగడ్డి వాళ్ళకు పానుపయ్యింది. పాముల కలయిక వాళ్ళకు పాఠాలు నేర్పింది. జరగరాని తప్పు జరిగిపోయింది.

“నిద్ర సుఖమెరుగదు” అంటారు. అలసి సొలసిన ఆ యువజంటకు నిద్ర ముంచుకురావడంతో, ఆ గడ్డిమీదపడుకుని, అలాగే నిద్రపోయారు. వాన ఎడతెరిపి లేకుండా కురుస్తూనేవుంది ఆ రాత్రంతా. ఏ తెల్లారుఝాముకో గాని తెరిపినివ్వలేదు ఆ వాన.

వానమేఘాలు తొలగిపోడంతో యధాప్రకారం, శల్యూష సమయమయ్యేసరికి ఆకాశం ఒక విధమైన అలౌకిక కాంతితో నిండిపోయింది. అదే బ్రాహ్మీముహూర్తం!

రాత్రులందు సంచరించే జంతువులన్నీ తిరిగి తమతమ నివాసాలకు చేరుకునే సమయమది. పొలాల్లో సంచరించి, రాత్రంతా ఆహారం కోసం వేటాడిన గుంటనక్కలు, బొరియల్లో దూరబోతూ, మూకుమ్మడిగా అన్నీకలిసి గట్టిగా ఊళలు

వెయ్యసాగాయి. రాత్రంతా వేటాడిన గుడ్లగూబ వేటముగించి గూటికి మళ్ళబోతూ కఠోరస్వరంతో పలికింది. ఆ సందడికి అనూరాధకు మెలకువవచ్చింది. ఆ కనువెలుగులో తను ఉన్న చోటును, తన పక్కనే ఉన్న వ్యక్తిని చూసి ఒక్కసారి దిగ్భ్రాంతికి లోనయ్యింది. ఒకదాని వెనుక ఒకటిగా ఆమెకు జరిగినవన్నీ గుర్తుకువచ్చి కంగారుపడింది. పశ్చాత్తాపంతో భోరున ఏడ్చింది, ఆ సందడికి శ్రీనివాసుకి కూడా మెలకువ వచ్చింది. "ఏమయ్యిందని అనూ! అంతలా ఏడుస్తున్నావు, ఎండుకని" అని అడిగాడు, ఆమెను ఓదార్పుగా దగ్గరకు తీసుకుని. అతని కౌగిలిని విడిపించుకుని దూరంగా తొలగి నిలబడింది అనూరాధ...

"ఏమయ్యింది" అంటూ నెమ్మదిగా అడుగుతున్నావా? పెళ్ళికాకముందు ఏ జంటా చెయ్యకూడని తప్పు మనం చేశాము. దీనివల్ల ముందుముందు ఏమేమి అనర్థాలు రానున్నాయో" అంటూ ఏడ్చింది అనూరాధ.

శ్రీనివాస్ నొచ్చుకున్నాడు. "అలా అనొద్దు, మన మిద్దరం త్వరలోనే పెళ్ళిచేసుకుందాం. ఐ లవ్ యూ అనూ! మా అమ్మా నాన్న నా మాట కాదనరు. ఇంటికెళ్ళగానే వాళ్ళకు అంతా చెప్పి, మీవాళ్ళ దగ్గరకు పంపుతా పెళ్ళిమాటలకు. నన్ను నమ్ము అనూ."

" మనకు పెళ్ళి జరగాలంటే మానాన్నకూడా ఒప్పుకోవాలికదా! ఆయన బుద్ధి ఎప్పుడు ఎలా పని చేస్తుందో ఆయనకే తెలియదు. అయ్యో! నేనింత మతిమాలినదాన్ని అయ్యానేమిటో" అంటూ ఆమె మరింతగా ఏడ్చింది. దిగ్భ్రాంతుడయ్యాడు శ్రీనివాస్.

అకస్మాత్తుగా తెలివితెచ్చుకున్నదానిలా అనూరాధ, తనను చుట్టివున్న శ్రీనివాస్ చేతులనుండి విడిపించుకుని, లేడిపిల్లలా మహా వేగంతో ఇంటివైపుగా పరుగుపెట్టింది. తెల్లబోయాడు శ్రీనివాస్. ఇక చేసేదేమీలేక ఆమె వెనకాల తానూ శీఘ్రంగా బయలుదేరాడు. వాళ్ళు తిరణాలలో కొన్న వాటిని గురించి వాళ్ళిద్దరూకూడా పట్టించుకోకపోడంతో అవి ఆ పాకలోనిగడ్డిలో పడి ఉన్నాయి.

# # #

అనూరాధ ఇంటిని సమీపించేసరికి తెల్లారింది కానీ ఇంకా పూర్తిగా వెలుగు రాలేదు. ఔట్ హౌస్ లో కాపురముంటూన్న పనిమనిషి పద్దాలు, వీధిగుమ్మం కడిగి ముగ్గు వేస్తోంది. అనూరాధ ఇల్లు చేరింది. ఆ అలికిడికి తలెత్తి చూసింది పద్దాలు.

"అమ్మయ్య ! లేచారాండీ అమ్మాయిగారూ! ఈ చుక్కలు ఎలా కలపాలో మర్చిపోయా. కాస్త కలిపి చూపించండమ్మా"అంటూ ముగ్గుచిప్ప ఆమె చేతిలోఉంచి, పక్కన నిలబడింది. ముగ్గురంధిలో పడి అనూరాధ వీధిలోంచి వచ్చిందన్నది గమనించనేలేదు పద్దాలు.

ఆ ముగ్గు ఎలా కలిపాలో పద్దాలుకి చెప్పి, అనూరాధ గప్ చుప్గా తనదగ్గరున్న తాళంతో తలుపుతెరిచింది. ఇంట్లో ప్రవేశించగానే ఆమెకి గదిలోంచి తల్లి మూలుగు వినిపించింది. వేగంగా వెళ్ళి తలారా స్నానం చేసి, పొడిబట్టలు కట్టుకుని తలకి పిడప చుట్టుకుని తల్లిదగ్గరకు వచ్చింది అనూరాధ. బాధతో మూలుగుతూ కళ్ళుమూసుకుని పడుకున్న తల్లి

ఒంటిమీద చెయ్యివేసి, "అమ్మా! బాధగావుందా" అని ప్రేమగా అడిగింది. కూతురు పిలుపువిని కళ్ళుతెరిచింది జానకి. " నిన్న సాయంకాలం బాధమొదలయ్యింది. భరించలేక రెండు నిద్రమాత్రలు మింగి ఆరుగంటలకే పడుకుండిపోయా. నీకు తాళం ఇచ్చి పంపించడం మంచిదయ్యింది." అంది జానకి.

తల్లి తను రాత్రే ఇంటికి వచ్చినట్లు అనుకుంటున్నదని అర్థం చేసుకున్న అనూరాధ లోలోన సిగ్గుతో చితికిపోయింది. కానీ పైకి తల్లితో ఏమీ అనలేదు. నిన్ననే తల్లి అనారోగ్యంగా కనిపించినా, తిరణాలకు వెళ్ళే బులబాటంలో ఆ సంగతిని పట్టించుకోలేదు తను. తల్లి కోసం తను తిరణాలకు వెళ్ళకుండా ఆగి ఉంటే ఏ సమస్యాలేకుండా ఎంత బాగుండేదో... కానీ, గతజల సేతుబంధనంతో ప్రయోజనమేముంది – అనుకుంది అనూరాధ.

మ్లానమై యున్న కూతురు ముఖం చూసి నొచ్చుకుంది తల్లి. ఆ బాధంతా తన అనారోగ్యం వల్ల వచ్చినదే – అనుకుంది. "ఫరవాలేదు, మరీ అంత యిడవ్వకు. రేపటికి తగ్గిపోతుందిలే " అంది ఓదార్పుగా. తన అనారోగ్యమే కూతురి దుఃఖానికంటకీ కారణమనుకున్న జానకి.

"అలా అనకమ్మా! ఎన్నాళ్ళని పడతావిలా? ఒకసారి డాక్టర్ కి చూపించడం బాగుంటుంది."

"ఔను, నేనూ ఈ బాధ పడలేకపోతున్నాను, నాన్నరాగానే తీసుకెళ్ళమంటా. ఈలోగా నువ్వు నాకోకప్పు కాఫీ చేసి ఇవ్వు. రాత్రి తిండి తినలేదేమో, చాలా నీరసంగా ఉంది" అంది జానకి.

కాఫీ తయారు చెయ్యడం కోసం లోపలకు వెళ్ళింది అనూరాధ. తల్లి ఏప్రశ్నలూ వెయ్యకపోడంతో కొంతవరకు మనసు తేలికపడింది ఆమెకు.

మౌనంగా బాధను ఓర్చుకుంటూ ప్రశాంతంగా కనిపించే ప్రయత్నంలో ఉన్న జానకికి మరేవిషయాలూ స్ఫురించలేదు. అంతలో వీధిగుమ్మంలో కారు ఆగిన చప్పుడు వినిపించింది.

అనూరాధ తండ్రి శేషగిరి బిజినెస్ పనిమీద తరచూ ఊళ్ళుపట్టుకుని తిరుగుతూ ఉంటాడు. అతనికి సంసారం మీదున్న ప్రేమ కంటే తన బిజినెస్సు మీదే మక్కువ ఎక్కువ. ఇంట్లో ఎవరి మీదైనా అతనికి ప్రేమలాంటిది ఏదైనా ఉందంటే అది కొడుకు ఒక్కడిమీద మాత్రమే. కొడుకు చాలా పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగం చేస్తూ, గొప్పగా బ్రతకాలన్న కోరికతో, కొడుకునొక ప్రత్యేకమైన పద్ధతిలో పెంచాలనుకున్నాడు. పదేళ్ళ వయసులోనే కొడుకును ఇంటినుండి దూరం చేసి, ఎక్కడోదూరంగా ఉన్న రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించి చదివించసాగాడు. కూతురంటే అతనికి ఎప్పుడూ చిన్నచూపే! దండగమారి పని — అని అనూరాధ ఎంత ప్రాధేయపడినా ఆమెను కాలేజీలో చేర్పించలేదు. శేషగిరికి బజారు వీధిలో ఉన్న ఫాన్సీ షాపు మాత్రమే కాదు, ఇంకా ఏవేవో బిజినెస్సులు కూడా ఉన్నాయి. బిజినెస్ పనిమీద పొరుగూరువెళ్ళిన శేషగిరి మరోమనిషినికూడా వెంట తీసుకువచ్చాడు. వచ్చినతన్ని హాల్లోని సోఫాలో కూర్చోబెట్టి, "రెండు కాఫీలు పంపు" అంటూ భార్యనుద్దేశించి కేకపెట్టాడు.

జానకి లేవలేని స్థితిలోఉంది. పద్దాలు మంచంపట్టిన తండ్రిని చూసి సాయంకాలానికి వస్తానంటూ, పక్క ఊళ్ళోని పుట్టినింటికి వెళ్ళింది. ఇక ఇప్పుడు ఆ కాఫీలు కలిపే బాధ్యత అనూరాధ దయ్యింది. కాఫీ కలిపి రెండుకప్పుల్లోపోసుకుని, ట్రేలో ఉంచి హాల్లోకి తీసుకువెళ్ళింది అనూరాధ.

నిన్నపడ్డ శ్రమతో అలసిన అనూరాధ కళ్ళు అరమోడ్పులుగా ఉన్నాయి. ఫేన్ గాలికి చెదిరిన ముంగురులు నుదుటిపై అందంగా కదులుతున్నాయి. ఎడతెగని పనివల్ల పరికిణీ కుచ్చిళ్ళు పైకి దోపుకోడంతో పరికిణీ అంచుచాటునుండి చీలమండల్ని అలంకరించివున్న జాలరు పట్టాలు మెరుస్తూ కనిపిస్తున్నాయి. ఆ వచ్చిన వ్యక్తికి ట్రే పట్టుకుని నిలబడిన ఆమె రూపం ముగ్ధమోహనంగా కనిపించడంతో, ఆమెను రెప్పవాల్చకుండా చూస్తూ ఉండిపోయాడు. ఆకలిగొన్న తోడేలు చూపుల్లాంటి ఆ చూపులు అనూరాధకు కంపరం పుట్టించాయి. ఇక తండ్రి మాటకోసం ఎదురు చూడకుండా ట్రేని, టీపాయ్ మీద ఉంచి అక్కడనుండి వెళ్ళిపోయింది అనూరాధ.

ఆమెకు వెనకనుండి తండ్రి మాటలు వినిపించాయి, " అది నా కూతురు అనూరాధ!"

(ఇక నుండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రికను "వార్షిక సంచిక" రూపంలో సంక్రాంతి కానుకగా పాఠకులకు అందించాలని నిర్ణయించడం జరిగింది. తదుపరి సంచిక జనవరి 2024 కి విడుదల అవుతుంది. అన్నాచెల్లెలి గట్టు ధారావాహిక ను ఆదరిస్తున్న పాఠకులకు ధన్యవాదాలు, వారికి మా విజ్ఞప్తి: అన్నాచెల్లెలి గట్టు - 11వ బిట్టు మరియు తదుపరి భాగాలను సిరిమల్లె పత్రిక - వారి పూర్వ సంచికలలో అందుబాటులో ఉంచింది. కావున పాఠక మిత్రులు ఈ క్రింద పేర్కొన్న సిరిమల్లె పత్రిక లంకె లో అన్నాచెల్లెలి గట్టు - 11వ బిట్టు మరియు తదుపరి భాగాలను చదువుకోగలరు. https://sirimalle.com/old-issues/ ధన్యవాదాలు)

# అశోక మౌర్య–17

డా. వల్లూరుపల్లి శివాజీరావు

## 11. అశోకుడు

### మహారాణులు

అనేక మూలాధారాల ప్రకారం అశోకుడికి అయిదుగురు భార్యలున్నారు. వీరు: దేవి (విదిష–మహాదేవి; శాక్యకుమారి), కౌరవాకి (కారువకి; చారువాకి), అసంధిమిత్ర, పద్మావతి; తిష్యరక్షిత (Tishyarakshita). ఈ అయిదుగురు వేరు వేరు మనస్తత్వాలు, ప్రవర్తనలు, నడవడికలు కలిగియున్న రాణులు. అలాగే బౌద్ధ సిద్ధాంతాలను అనుసరించే విషయంలో కూడా.

**దేవి:** మొదటి భార్య 'దేవి' (వెదిశదేవి; విదిష–మహాదేవి, విదిషా–దేవి) మధ్య భారతంలో అవంతి (Avanti) రాజ్యంలోని విదిష నగర ముఖ్య నాయకుడు, వ్యాపారస్తుడు, వైశ్య వర్ణానికి చెందిన 'దేవ' అనే వ్యక్తి ఏకైక పుత్రిక. ఈమెకు 'వైశ్యపుత్రీ–దేవి' అనే నామం కూడా ఉంది. క్రీ.పూ. 282 లో బిందు సారుడు తన 22 ఏళ్ల పుత్రుడు అశోకుడిని అవంతి రాజ్యానికి రాజప్రతినిధి (Viceroy) గా పంపిం చటం జరిగింది. ఒకసారి అశోకుడు విదిష నగరాన్ని దర్శించినప్పుడు అత్యంత సుందరి అయిన దేవి ని చూసి మోహించి వెంటనే వివాహం చేసుకోవటం జరిగింది.

వివాహం తరువాత ఉజ్జయినిలో ఆమెకు క్రీ.పూ. 280 లో ఒక సుందరుడయిన బాలుడు, 'మహేంద్ర' (పాలీ నామం: మహేంద) జన్మించాడు. రెండు ఏళ్ల తరువాత (క్రీ.పూ. 278) ఒక పుత్రిక కలిగింది. ఆమె పేరు 'సంఘమిత్ర' (పాలీ: సంఘమిత్త). మహేంద్ర, సంఘమిత్ర జననం అశోకుడి జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం, అయన భవిష్యత్తు జీవితాన్ని మలుపు తిప్పిన విషయం. అశోకుడి తరువాత కాలంలో బౌద్ధ మతాన్ని స్వీకరించిన బౌద్ధ సన్యాసి మహేంద్ర, సన్యాసిని సంఘమిత్ర శ్రీలంక కు వెళ్లి అచ్చట బౌద్ధ మతాన్ని ప్రవేశపెట్టి, దాని వ్యాప్తికి కృషి చేశారు. పట్టపురాణి హోదా కలిగిన 'దేవి' అశోకుడితో కలిసి పాటలీపుత్రలో ఉన్నదో లేదో ఇదమిద్ధంగా తెలియదు. కాని కొన్ని గ్రంధాల ప్రకారం అశోకుడు రాజు అయ్యే ముందు పాటలీపుత్ర తిరిగి వెళ్ళేటప్పుడు (క్రీ.పూ. 272 లో) దేవి తన పిల్లలను పెంచుకుంటూ విదిశలోనే ఉండిపోయింది.

**కౌరవాకి**: ద్వితీయ రాణి అయిన ఈమె కళింగ రాజ్యానికి చెందిన ఒక జాలరి కుమార్తె. కౌరవాకి అశోకుడి రెండవ పుత్రుడు 'తీవల' (Tivala/Tivara) మాతృమూర్తి. కౌరవాకి తన భర్త జీవన శైలి మార్చి, ప్రజల సంక్షేమాల గురించి ఆలోచింపచేసి, వాటి విధివిధాలను శిలా శాసన రూపంలో తీసుకు రావ టానికి కారణమైన నారీమణి. అశోకుడి ఇష్ట సఖి అయిన ఈమె నామం అశోకుడి శాసనాలలో జొప్పించ బడింది. ఉదాహరణకు అలాహాబాదు (ప్రయాగరాజ్) లోఉన్న ధర్మ స్థంభం మీద ఈమె పేరుతోపాటు ఈమె రాజకుమారుడు 'తీవల (తీవర) తల్లి' అని చెక్కబడింది. ఈమె అధికారులకు, మహామాత్రలకు మతపరమైన విషయాలలో, దాన ధర్మాల గురించిన ఆదేశాలను జారీ చేసినట్లు కూడా చెక్కబడింది.

ఆత్మస్థైర్యం, గట్టిసంకల్పం పుణికి పుచ్చుకున్న కౌరవాకి తన దాతృత్వం గురించి శాసనాల ద్వారా తన పేరు మీద భద్ర పరచాలనే కాంక్ష, కోరిక బలీయంగా ఉండేది. ఈ రెండవ రాణి బౌద్ధ విషయాలలో తన భర్త లాగానే కొంచెం సాత్వికురాలు.

**పద్మావతి**: మూడవ రాణి అయిన పద్మావతి గురించి వివరాలు లభించలేదు. కాని ఈమె ఒక రాజ పుత్రిక. అశోకుడితో ఈమె వివాహం వీరిద్దరి చిగురించిన ప్రేమ పర్యవసానమా లేక రాజకీయ బంధమా అనేది తెలియదు. కాని ఆమె అత్యంత సౌందర్యవతి. ఈమె అశోకుడి మూడవ పుత్రుడయిన 'కునాల' (Kunala) కి తల్లి. మధ్య వయస్సులో ఉన్నప్పుడే ఆమె మరణించింది.

**అసంధిమిత్ర:** ఈ నాలుగవ రాణి ఇప్పటి హరియాణా లోని కర్నల్ జిల్లాకు చెందిన 'అసంధివత్' అనే చిన్న రాజ్యానికి చెందిన రాజపుత్రి. అసంధిమిత్ర గురించి వివరాలు తెలియవు గాని ఈమెను అశోకుడు సింహాసనం ఎక్కిన తరువాత వివాహం చేసుకొనటం జరిగింది. అశోకుడి 'ప్రియ సతి' అయిన అసందిమిత్ర బుద్ధుడి యెడల అత్యంత విశ్వాసం గల బౌద్ధ భక్తురాలు.

ఒక సారి అసంధిమిత్ర చెరకుగడ ముక్క తింటున్నప్పుడు అశోకుడు "నీవు దీనిని తినే యోగ్య తను (కర్మను) ఆర్జించకుండా తింటున్నావుకదా' అని పరిహాసమాడటం జరిగింది. దీనికి ఈ మహా రాణి "నా అన్ని ఆనందాలు, సుఖాలు నా కర్మ ఫలితమే" అని జవాబు ఇచ్చింది. వెంటనే అశోకుడు "బౌద్ధ సన్యాసులకు 60,000 వస్త్రాలు మరుసటి రోజుకు లభించేటట్లు చేయి" అని సవాలు విసిరాడు. ఈ సవాలును అసంధిమిత్ర స్వీకరించి రాత్రి నిద్రకు ఉపక్రమించింది.

ఆ రాత్రి పాలక దేవుళ్ళు (guardian gods) ఆమెకు కలలో కనిపించి "క్రిత జన్మలోనీవు 'ప్రత్యేకబుద్ధ' (pratyekabuddha) కు ఒక బహుమతి ఇచ్చావు గాబట్టి దానికి తప్పకుండా ప్రతిఫలం ఉంటుంది" అని తెలియజేశారు. మరుసటి రోజు ఆమె అద్భుతంగా 60,000 వస్త్రాలు సేకరించ గలిగింది. ఉప్పొంగిపోయిన ఈ మౌర చక్రవర్తి ఆమెను తన అత్యంత ఇష్ట సఖి (భార్య) గా చేసుకొనటం (నియమించటం) జరిగింది. ఆ తరువాత ఆమెను 'పరిపాలకురాలుగా' నియమించబోతే ఆమె ఈ పదోన్నతి తిరస్కరించింది. అసంధిమిత్ర యెడల అశోకుడి కి ఉన్న అధిక ప్రేమ ఇతర భార్యల ఈర్ష్యకు కారణమైంది.

దీనిని అశోకుడు గమనించి అందరి రాణులకు ఒక పరీక్ష పెట్టటం జరిగింది. వంటశాలలో 16,000 రొట్టెలను (cakes) తయారుచేయించి ఒక దాని మీద రహస్యమైన చోట 'రాజ ముద్ర' ను వేయించాడు. ఈ రొట్టెలలో రాజముద్ర ఉన్న రొట్టెను తనకివ్వమని రాణులను ఆదేశించాడు. ఒక్క అసంధి మిత్ర మాత్రమే వెంటనే ఆ రొట్టెను కనిపెట్టి ఆయనకు ఇచ్చింది. అలా ఆమె ఉన్నత స్థాయి ఇతర రాణులకు తేట తెల్లమయ్యింది.

పట్టపురాణి హోదా పొందిన ఈ అసంధిమిత్ర సుమారు క్రీ.పూ. 240 లో అశోకుడి ముందే పైలోకానికి వెళ్ళిపోయింది. ***ఆమె మరణంతో అశోకుడి జీవితానికి ముగింపు ప్రారంభమైంది.***

అశోకుడి పాలనలో 29 వ ఏట ఆమె మరణించటం జరిగింది. అది ఈ మోర్య రాజు మరణానికి 8 ఏళ్ళు ముందు. అసంధిమిత్ర మరణానికి ఒక సంవత్సరం ముందు అశోకుడు తన ఏడవ ధర్మ స్థంభ శాసనం (Seventh Pillar Edict) ఇవ్వటం జరిగింది. ***ఈ ధర్మ స్థంభం మీద చెక్కబడిన శాసనం ఈ క్రింది విధంగా ఉంది.*** ఆతరువాత ఆయన శాసనాలు ఇవ్వటం ఆగిపోయింది. దీనిని ముఖ్య కారణం అసందిమిత్ర మరణం వల్ల ఆయనలో కలిగిన విచారం, బాధ. దీనితో పాటు కొన్ని వ్యక్తిగత కార ణాలు కూడా. ముఖ్యంగా అయిదవ భార్య (తిష్యరక్షిత: Tishyarakshita) సృష్టించిన సమస్యలు. వచ్చే సంచికలో (మే 2021) తెలుసుకుందాము.

### ఏడవ ధర్మ స్థంభ శాసనం (Seventh Pillar Edict)

తండ్రి బిందుసార మరణం తరువాత దాదాపు 4 ఏళ్ల తరువాత క్రీ.పూ. 268 లో తన కుటుంబం నుంచి అశోకుడు మూడవ మౌర్య చక్రవర్తిగా రాజ మకుటాన్ని ధరించటం జరిగింది. [అశోకుడు సింహాసనం అధిష్టించిన తీరు వివరాలు 'కౌముది' జూలై 2020 సంచికలో ఉన్నాయి]. అశోకుడు రాజు అయ్యేటప్పటికి జ్యేష్ఠ పుత్రుడు (మహారాణి దేవి పుత్రుడు) మహేంద్ర వయస్సు 14 ఏళ్ళు.]

'దేవనామ ప్రియదర్శి' (అశోక చక్రవర్తి) తన పాలనలో 27 వ ఏట (క్రీ.పూ. 241 లో) ఢిల్లీ-తోప్రా (Delhi-Topra) లో నెలకొల్పిన ఒక పెద్ద సంభం మీద ఒక భారీ శాసనం చెక్కించటం జరిగింది. ***ఈ స్థంభం మీద బౌద్ధ ధర్మం గురించి తన యోచనను, అభిప్రాయాన్ని, సందేశాన్ని, విధానాన్ని వివరిం చటం వెలిబుచ్చటం జరిగింది.***

> **"గతంలో రాజులు ప్రజలలో నైతికతను పెంపొందిస్తే వారు పురోగతి సాధించగలరు అని ఆశిం చారు. కాని ఆ ప్రజలలో నైతికత పెంపొందించటానికి వారు తగిన కృషి, ప్రయత్నాలు చేయలేదు."**
>
> *దీనిని గురించి ఆయన ఈ విధంగా పలకటం జరిగింది.*

**"ప్రజలు నైతికతను ఎలా పెంపొందిచుకోవచ్చు అనే విషయంమీద చాలా ఆలోచించాను. ఫలితంగా ఇవి స్ఫురించాయి: 'నైతికత గురించి ఒక రాజాజ్ఞ ఇస్తాను. దీనిని చూసి, విని ప్రజలు పాటించి, క్రమక్రమంగా తమలో నీతి, నియమాలను పెంపొందించుకుంటారు. ఈ లక్ష్యసిద్ధి నెరవేరటానికి ప్రజలకు వివిధ ఆజ్ఞలను ఇవ్వటం జరుగుతుంది. వీటిని సమర్ధవంతంగా నిర్వహించి, ప్రజలలో నైతికత, సత్ప్రవర్తన పెంపొందించి, దానిని వృద్ధి చేయటానికి నా అధికారులు కృషిచేయటం జరుగుతుంది. 'లజుకులు' (Lajukas; ఒక స్థాయి అధికారులు) పర్యవేక్షణలో కొన్ని వేలాది ప్రజలు ఉన్నారు."**

**"వెంటనే వారికి నేను ఆజ్ఞలు ఈ విధంగా జారీ చేశాను: ప్రజలు నైతికతకు దాసోహం అవ్వాలంటే పరి పరి విధాలుగా మీరు ఉద్బోధించండి. ఏవిధం అనేది మీ బుద్ధిని, తెలివిని వినియోగించి, నిర్ణయించండి."**

*దేవనామ ప్రియదర్శి ఇంకా ఈ క్రింది విధంగా వెల్లడించాడు:*

**“ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, నేను అనేక శిలా స్తంభాలను (ధర్మ స్తంభాలను) నెలకొల్పి, ‘ధర్మ మహామాత్రల’ను నియమించి నీతి, నియమాల గురించి ప్రకటనలు జారీ చేశాను.....రహదారుల వెంట మర్రి చెట్లు నటించాను, ఇవి మానవులకు, పశువులకు నీడను కల్పిస్తాయి.......విరివిగా మామిడి తోటలు వృద్ధి చేశాను.....ఒక బావికి మరో బావికి మధ్య 8 కోసుల దూరం ఉండేటట్లు అనేక బావులను త్రవ్వించాను; బావి లోపలకు దిగటానికి అనువుగా మెట్లు కట్టించాను. అనేక చోట్ల ప్రజలకు, బాటసారులకు త్రాగునీరు అందించటానికి చలివేంద్రాలు ఏర్పాటు చేశాను; పశువులు కూడా సమృద్ధిగా నీరు త్రాగటానికి అనేక ఏర్పాట్లు చేశాను. ఈ వివిధ సదుపాయాలను నా పితామహుడు, తండ్రి కూడా కల్పించారు. కాని నేను ప్రజలలో నైతికతను అమితంగా ప్రోత్సాహించటానికి ఈ కార్యక్రమాలను మరింత శ్రద్ధతో, నిర్వహించటం జరిగింది.”**

**“నిజాయితి, నైతికత కలిగిఉన్న మహామంత్రులు సాధువులకు, ప్రజలకు లాభం చేకూరే వివిధ వ్యవహారాలతో పాటు అన్నివర్గాల ప్రజల విషయాలలో కూడా నిమగ్నమయి ఉన్నారు. కొందరు మహామంత్రులను కేవలం బౌద్ధ సంఘ విషయాలలో మాత్రమే నిమగ్నమవమని నేను ఆదేశించాను. అలాగే కొంతమంది మంత్రులను బ్రాహ్మణులు, జైనులు, అజీవికలు, ఇతర శాఖల ప్రజలకు సేవ చేయమని ఆదేశించాను.”**

**“వీరు, ఇతర ముఖ్య అధికారులు, నేను, నా రాణులు, అంతఃపుర స్త్రీలు ఇచ్చిన బహుమతులను ఉత్తమ ప్రజలు, నైతికతను పెంపొందించుకున్న వారికి, యోగ్యులకు, ఉత్తమోత్తములకు, భిక్షు కులకు అందజేశారు. మరి కొంతమంది అధికారులు నా పుత్రులు ఇచ్చిన బహుమతులను న్యాయవర్తులు, సద్బుద్ధులు కలవారికి, గొప్ప పనులు చేసిన వారికి ఇవ్వటం జరిగింది.”**

**“నేను చేసిన కార్యాలు, ఘనకార్యాలను ప్రజలు అనుకరించి పురోగతి సాధించటం జరిగింది. ఈ పురోగతి వల్ల వారు మాతా పితామహులకు విధేయులుగా ఉంటూ, పెద్దవారికి మర్యాదను ఇస్తూ, బ్రాహ్మణులు, ‘శ్రామణులు’ (Sramanas: సంచార సన్యాసులు), పేదవారికి, కష్టాలపాలు అయిన వారికి, చివరకు సేవకులకు, బానిసలకు కూడా సౌజన్యం చూపించారు. ఈ నా ఆజ్ఞలు నా పుత్రులు, మనవళ్లు, మునిమనవళ్ల కాలంలో కూడా నిలిచి ఉంటాయని నా నమ్మకం. అలాగే సూర్య చంద్రులు ప్రకాశించేవరకు కూడా! వీటిని పాటిస్తే వారు ఈ లోకంలోనే గాక, పైలోకంలో కూడా ఎంతో సంతోషంగా ఉండగలరు.”**

పైన వివరించిన శాసనంలో అశోకుడు తన రాణులు, అంతఃపుర స్త్రీలు ఇచ్చిన బహుమతులు, దానాలు ఉత్తమ ప్రజలకు, యోగ్యులకు అందజేసినట్లు తెలుస్తుంది. ఆయన పాలన 27 వ సంవత్సరం పూర్తి అయ్యేటప్పటికి రాజ అతఃపురంలో కొన్ని మార్పులు చోటుచేసుకొనటం జరిగింది.

**'రాణి కౌరవాకి' శాసనం**

ఈ మార్పులు ఎలా చోటుచేసుకున్నాయో ఇదమిద్ధంగా తెలియదు గాని వీటికి ముఖ్య కారణం అశోకుడి ద్వితీయ రాణి 'కౌరవాకి' (కౌరవాకి: Kauravaki) అని ఒక శాసనం ద్వారా ధ్రువపడింది. 'రాణి శాసనం' (Queen's Edict) గా పేరొందిన ఈ శాసనం అలహాబాదులో నెలకొల్పబడిన స్థంభం మీద చెక్కబడి ఉంది. ఈ శాసనం ఈ క్రింది విధంగా ఉంది.

> **"దేవనామ ప్రియదర్శి ఆజ్ఞ ప్రకారం మహామాత్రలు రెండవ రాణి ఏమేమి బహుమతులు ఇచ్చిందో అనే సంగతి అన్ని చోట్ల ఉన్న ప్రజలకు తెలియ చెప్పాలి. ఈ బహుమతులు, మామిడి తోటలు, సన్యాసుల మఠాలు, భిక్ష-గృహాలు, వగైరా.....వీటినన్నిటిని ఈ రాణి పేరనే నమోదు చేయాలి. ఈ అభ్యర్ధన 'తీవల' (Tivala; Tivara) తల్లి, రెండవ రాణి 'కౌరవాకి'/ కురువాకి (Kauravaki/Kuruvaki) కి చెందినది."**
>
> **[తీవల అశోకుడికి రెండవ రాణి 'కౌరవాకి/కురువాకి' ద్వారా కలిగిన పుత్రుడు.]**

యదార్ధానికి ఈ రాణి కౌరవాకి (కురువాకి) ఒక సామాన్యమైన, తీసివేయదగిన వ్యక్తి కాదు. ఈమె తాను ప్రజలకు బహుమతులను ఇచ్చే రాణిగా రాజ్యమంతా తెలియాలి అనే కోరిక బలీయంగా ఉంది. ఆమె తన ఈ కోరికను రాజుకు (అశోకుడికి) తెలియజేస్తుంది; ఆయన తన అధికారులను ఆమె కోరికను నెరవేర్చమని ఆదేశించటం జరుగుతుంది; వారు ఆమె కోరిన విధంగా అమలుపరుస్తారు. ఆమె కోరికను తిరస్కరించగలిగే ధైర్యం ఆయనకు లేదు అనేది తేటతెల్లమవుతుంది.

**అశోకుడిలో మార్పులు**

మౌర్య చక్రవర్తిగా గద్దెనెక్కిన తరువాత సుమారు 25 ఏళ్ళు అశోకుడు అనేక అవతారాలలో దర్శన మిచ్చాడు. కళింగ యుద్ధం వరకు అమిత క్రూరుడైన రారాజు; కళింగులమీద విజయం తదుపరి పశ్చా తాపం చెందిన చక్రవర్తి; అహింసను బోధించి, ప్రోత్సహించి, వ్యాప్తి చేసిన పాలకుడు; ఆటవిక (అడవులలోనివసించే) ప్రజలను నిర్దాక్షిణ్యంగా హింసించే దురహంకారి అయిన రాజు; లుంబిని ని దర్శిం చిన పవిత్ర బౌద్ధ యాత్రికుడు; భార్య కోరికలకు మద్దతు తెలిపి వాటిని అమలు చేయించే సహచరుడు (భర్త).

అయన పరిపాలనా కాలంలో అనేక వర్గ ప్రజలను కలవటం జరిగింది. వీరిలో అధికారులు, లేఖకులు, రచయితలు, పొరుగు రాజ్యాధినేతలు, సనాతన ధర్మ (హిందుత్వ) ఋషులు, పురోహితులు, జైనులు, బౌద్ధులు, గాంధార దేశపు మాంసాహారులు; వివిధ మత సన్యాసులు, సన్యాసినులు, తపస్వి నిలు, మొదలగువారు ముఖ్యులు.

అనేక శాసనాలతో నిండిన ధర్మ స్థంభాలను, బౌద్ధ విహారాలను (ఆరామాలను) నెలకొల్పిన తరువాత అశోకుడి స్వరం ఒక్క సారిగా మూగబోయింది. అనేక ఏళ్ల పాటు ఆయన నుంచి తన అధికా రులకు, ప్రజలకు వెళ్లే సందేశాలు ఆకస్మికంగా ఆగిపోయాయి. తనకు తన ప్రజలకు మధ్య ఉన్న సంబం ధం, అనుబంధం, ఆత్మీయత, ఇతర బంధాలు


ఆయన జీవిత సంధ్యాసమయంలో (twilight years) అసంతృప్తి దశలో పూర్తిగా తెగిపోయాయి. ***ఈ ఆకస్మిక నిశ్శబ్దం ఆశ్చర్యకరమైన విషయం!***

***ఎందుకు? ఏమైంది? ఏమి జరిగింది?*** అప్పటికి అశోకుడు జీవించే ఉన్నాడు; అప్పటికి ఆయన సింహాసనం మీద ఉన్నది 27 ఏళ్లే. అప్పటినుంచి ఆయన పాలన ఇంకా 10 ఏళ్ళు సాగింది. అంటే క్రీ.పూ. 232 వరకు. ఈ పది ఏళ్లలో ఏమి జరిగింది?

***(వీటిని వచ్చే సంచికలో పరిశీలిద్దాము, తెలుసుకుందాము.)***



తనకు ఇరువైపుల భార్యలు కౌరవాకి, అసంధిమిత్ర లతో అశోకుడు (మధ్యలో); రాణులకు ప్రక్కన నిలబడి ఉన్న ఇద్దరు చెలికత్తెలు, క్రింద కూర్చున్న మరో చెలికత్తె.



మహారాణి అసంధిమిత్ర తో అశోకుడు (సాంచి)

**(ఆధారం: సాంచి లో ఉన్న Deer Park లో ఉన్న శిల్పాలు)**



ఏడవ ధర్మ స్థంభం కుడి వైపున ఉన్న అశోకుడి శాసనంలోని కొంత భాగం

---------... ***సశేషం*** ---------.

**అశోకుడి శేష జీవితంలోని కొన్ని ఆసక్తికరమైన విషయాలు వచ్చే సంచికలో తెలుసుకుందాము.**

మీ అభిప్రాయాలు, స్పందన తెలియజేసేందుకు నా ఈ మెయిల్: dr_vs_rao@yahoo. Com

(ఇక నుండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రికను "వార్షిక సంచిక" రూపంలో సంక్రాంతి కానుకగా పాఠకులకు అందించాలని నిర్ణయించడం జరిగింది. తదుపరి సంచిక జనవరి *2024* కి విడుదల అవుతుంది. అశోక మౌర్య ధారావాహిక ను ఆదరిస్తున్న పాఠకులకు మా హ్రుదయపూర్వక ధన్యవాదాలు, వారికి మా విజ్ఞప్తి: అశోక మౌర్య ధారావాహికను సిరిమల్లె పత్రిక - వారి సంచికలో అందుబాటులో ఉంచే ప్రయత్నం . కావున పాఠక మిత్రులు ఈ క్రింద పేర్కొన్న సిరిమల్లె పత్రిక లంకె లో అన్నాచెల్లెలి గట్టు - *11*వ బిట్టు మరియు తదుపరి భాగాలను చదువుకోగలరు.


*https://sirimalle.com/ashoka-mourya-01/*

ధన్యవాదాలు .. శాక్రమెంటో తెలుగు వెలుగు సంపాదక బృందం )

# యోగా సాధన – గోరక్షాసనం

సంకలనం — RVR Yogies

**సంతాన లోపం,  జీర్ణ శక్తి కి సరైన ఆసనం గోరక్షాసనం:**



యోగా అనేది ఒక వ్యాయామం కాదు, దానిలో ఇతర కోణాలు ఉన్నాయి. దీనిని చాలా సున్నితంగా చేయాలి. మీ శరీరం ఎంతవరకు సహకరిస్తే అంతవరకు మాత్రమే చెయ్యాలి. బద్ధకించకూడదు, అలాగని మీ శరీరాన్ని విపరీతమైన శారీరిక శ్రమకు పరిమితి మించి గురిచేయడం మంచిది కాదు. అందుబాటులో ఉన్న యోగా గురువును సంప్రదించి, పిదప యాగాసనాలు వెయ్యడం ఉత్తమం.

యోగా అనేది ఒక వ్యాయామ పద్ధతి కాదు, అది మనిషిని తను చేరుకోగల అత్యున్నత్త స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానం. అసలు 'యోగా' అంటే 'ఐక్యం' అని అర్థం . మీరు అన్నిటితో ఐక్యం అయితే, అదే యోగా!

యోగాలో అనేక రకాల ఆసనాలు అందుబాటులో ఉన్నాయన్న సంగతి తెలిసిందే. ఒక్కో ఆసనం వేయడం వల్ల ప్రయోజనం లేదా ప్రయోజనాలు కలుగుతాయి. అయితే ఎవరికి వీలైనట్లు వారు యోగా ఆసనాలను వేస్తుంటారు. కొన్ని క్లిష్టమైన ఆసనాలు ఉంటాయి. కొన్ని సులభతరం అయిన ఆసనాలు ఉంటాయి. ఇక ప్రత్యేకంగా స్త్రీ, పురుషుల కోసం వేర్వేరు ఆసనాలు ఉంటాయి. వాటిని వేయడం వల్ల వారికి వివిధ రకాల ప్రయోజనాలు కలుగుతాయి. స్త్రీ, పురుషులకు గోరక్షాసనం వేయడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఆ ఆసనం ఎలా వేయాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా నేలపై పద్మాసనంలో కూర్చోవాలి. తరువాత పై పురుషుడి చిత్రంలో చూపినట్లుగా రెండు చేతులను రెండు మోకాళ్లపై ఉంచాలి. పాదాలను రెండింటినీ దగ్గరకు తెచ్చి ఒకదానికి ఒకటి అతికించినట్లు పెట్టాలి. తరువాత రెండు చేతులను మోకాళ్ల మీద నుంచి తీసి కుడి చేత్తో ఎడమ మడమను, ఎడమ చేత్తో కుడి మడమను చిత్రంలో చూపినట్లుగా పట్టుకోవాలి. ఈ భంగిమలో వీలైనంత సేపు ఉండాలి. రోజూ ఈ ఆసనాన్ని కనీసం 2-3 నిమిషాల నుండి 10 నిమిషాల పాటు వేస్తే అనేక పరయోజనాలను పొందవచ్చు. రెండు కాలి వేళ్ళను పూర్తిగా నేలకు ఆనించి గోరక్షాసనం వేయడం మరో పద్ధతి. క్రింది స్త్రీ చిత్రంలో చూపిన విధంగా మోకాలు నుండి కాలి గోరు వరకు పాదాన్ని చిత్రంలో చూపిన విధంగా తిప్పాలి.



**గోరక్షాసనం వేయడం వల్ల కలిగే లాభాలివే:**

ఈ ఆసనం వేయడం వల్ల పురుషులకు ఎంతగానో మేలు జరుగుతుంది. సంతాన లోపం ఉన్నవారు ఈ ఆసనం వేస్తే తప్పక ఫలితం ఉంటుంది. ఇక ఈ ఆసనం వేయడం వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది.

ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా రోజూ వేస్తుంటే స్త్రీలలోనూ గర్భాశయ సమస్యలు పోతాయి. జీర్ణాశయంలో ఉండే గ్యాస్ బయటకు వస్తుంది. అలాగే పొట్ట దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. అక్కడి కండరాలు దృఢంగా మారుతాయి.

ఇక మోకాళ్ల నొప్పులు, మడమల నొప్పులు ఉన్నవారు, పేగుల్లో సమస్యలు ఉన్నవారు ఈ ఆసనాన్ని వేయరాదు. కావున పాఠక మిత్రులు మీకు అందుబాటులో ఉన్న యోగా గురువు సమక్షంలో ఈ ఆసనం నేర్చుకోవలసినదిగా విజ్ఞప్తి. స్వంత ప్రయోగాలు చేయడం ప్రమాదకరం సుమా!

★★★★★

# మన ఆరోగ్యం మన చేతుల్లో – మన ఆహారపు అలవాట్లు జీవన శైలి: 5వ భాగం

..మధు బుడమగుంట

మన శరీరం లో జరిగే ప్రతి ప్రక్రియ ఎంతో విచిత్రమైనది. మనిషి మనుగడకు ప్రాణవాయువు ఎంతో ముఖ్యం అని మనందరికీ తెలుసు. మెదడుకు ఒక అరగంట ఆక్సిజన్ అందడం ఆగిపోతే మనిషి కోమాలోకి వెళ్ళిపోతాడు. ఈ మధ్యనే అటువంటి బాధాకరమైన సన్నివేశాన్ని నేను చూడటం జరిగింది. గుండె కొట్టుకోవడం మానితే తిరిగి పనిచేయించవచ్చు కానీ మనిషి కోమాలోకి వెళితే తిరిగి నార్మల్ స్థితికి రావడం అనేది వైద్య ప్రక్రియలతో అంత సులువుగా అయ్యే పని కాదు. మన శరీరంలోపల దాదాపు 37-39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. మన లోపల ఉన్న రక్తం కానీ ఇతర అవయవాలు అన్నీ నిరంతరం సజీవంగానే పనిచేస్తుంటాయి. అదే రక్తాన్ని, అవయవాలను మన శరీరం నుండి బయటకు తీసుకొస్తే వాటిని శీతల వాతావరణం లో భద్రపరచడం జరుగుతుంది. లేకుంటే రక్తం పాడైపోతుంది. అలాగే మన శరీరంలోని ముఖ్య అవయవాలను వేరే వ్యక్తికి అమర్చడం జరుగుతుంది. అయితే ఆ ట్రాన్స్ ప్లాంటేషన్ అంతా కొద్ది సమయంలోనే జరిగిపోవాలి. లేకుంటే ఆ అవయవాలు పనికిరాకుండా పోతాయి. వీటిని పరిరక్షించే గుణం మన శరీరం లోనే ఉంటుంది. అందుకు ముఖ్య కారణం ప్రాణవాయువు. ఇంకా చెప్పాలంటే వైద్య పరిభాషలో ఒక ప్రత్యేక సిద్ధాంతం ఉంది. అది ఇక్కడ అప్రస్తుతం. చక్కటి ఆరోగ్యానికి అతి ముఖ్యమైన పాత్ర పోషించేది మన శరీరంలో ఉన్న అన్ని అవయవాలు. మరి అటువంటి అవయవాలను సున్నితంగా కాపాడుకోవడం అనేది మన చేతులలోనే ఉంది. ఎక్కువ మోతాదులో మద్యం, మాంసాహారంతో తీసుకుంటే అది అన్ని అవయవాలకు హాని చేస్తుంది. మరి ఆ విషయంలో నియంత్రణ అనేది మన చేతిలోనే ఉన్నది కదా. అంటే మన ఆరోగ్యం మన చేతిలోనే కదా ఉన్నది. వంశపారంపర్యంగా వచ్చే కొన్ని వ్యాధులను ముందుగానే గుర్తిస్తే వాటిని నియంత్రించేందుకు నేటి వైద్య విధానంలో ఎన్నో విధాలుగా అవకాశాలు ఉన్నాయి. దేనికైనా మన శరీరంలోని రోగనిరోధక శక్తి సదా చైతన్యంగా ఉండాలి.

ఇప్పుడు మరొక్క అంశం. 'డబ్బులు సంపాదించడానికే సమయం అంతా సరిపోతుంది. ఇక పనులు ఎక్కడ చేస్తాము. అయినా పనులు చేయడానికి పనిమనుషులు ఉన్నారు కదా!' నిజమే. అందరం ఆ విషయాన్ని అంగీకరిస్తాం. కానీ పనిమనిషి అనే కాన్సెప్ట్ అన్నీ దేశాలలో లేదు. అలాగే పని మనిషి ఒక్కరోజు రాకపోతే ఇంట్లో అన్నీ కార్యక్రమాలు అస్తవ్యస్తం కాకూడదు. తద్వారా ఇంటి సభ్యుల మధ్యన వచ్చే, విసుకుదల వలన ఎంతో కొంత అశాంతి ఏర్పడుతుంది. దానికి విరుగుడు మన పని మనం చేసుకోవడమే. అప్పుడు భౌతిక వ్యాయామం మరియు ఇల్లు కూడా శుభ్రమై అనారోగ్యానికి అడుగు దూరంగా వెళ్లిపోతాము. గాంధీ మహాత్ముని సూత్రాలను ఆదర్శంగా తీసుకుంటే సరి.

డబ్బుతో ఆరోగ్యాన్ని కొనలేం. మందు బిళ్ళలను మరియు డైటరీ సప్ప్లిమెంట్స్ కొనవచ్చు. ప్రశాంతతను కొనలేము. ఇంకా చెప్పాలంటే నా స్నేహితుడు అన్నట్లు పెద్ద లైబ్రరీ, దాని నిండా ఉన్న పుస్తకాలను కొనవచ్చు కానీ పరిజ్ఞానాన్ని కొనలేము. మంచి పడకను సిద్ధం చేసుకోగలం కానీ నిద్రను కొనలేము. ఆరోగ్యం, పరిజ్ఞానం, నిద్ర అనే ప్రక్రియలు మనం

సాధించుకోవాలి అందుకు మన శరీరం సహకరించి ముఖ్యంగా మన మెదడు చురుకుగా పనిచేయాలి. అందుకు సరైన ప్రశాంతత అవసరం. అది మనసుకు సంబంధించిన విషయం. మన మనసును వీలైనంత తక్కువ వత్తిడిలో ఉంచితే మనకు మంచి జరుగుతుంది. చివరకు ఏంటంటే మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంది.

నిద్ర ప్రక్రియను నియంత్రించేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే మెలటోనిన్ (Melatonin) అనే ఒక హార్మోన్. చీకటి పడిన తరువాత మన మెదడుకు సంకేతాలు అంది మెలటోనిన్ ఉత్పత్తి అవుతుంది. తద్వారా మనకు నిద్ర పోవాలనే భావన కలుగుతుంది. అయితే వయసు పై బడే కొద్దీ, జీవితంలో ఏర్పడుతున్న బరువు బాధ్యతలు, మానసిక ఆందోళనలు, ఆలోచనలు మనకు సరిగా నిద్రలేకుండా చేస్తాయి. అయితే నేటి కాలంలో సరైన నిద్రకు మనం నోచుకోవడం లేదు. అందుకు బలమైన ముఖ్య కారణం నేటి సెల్ ఫోన్ లు. వాటిని చూస్తున్నప్పుడు వెలువడుతున్న ఉద్గారిత వికిరణాల వలన మన శరీరంలో ఈ హర్మోన్ విడుదల అయ్యే విధానం మారుతుంది. అందుకే రాత్రి సమయంలో వీలైనంత తక్కువగా ఫోన్ వాడటం మంచిది. బహుశా అందుకేనేమో మన పెద్దవాళ్ళు చీకటి పడగానే నిద్రపోయి తెల్లవారుజామున నిద్రలేచే విధానాన్ని అనుసరించే వారు, అదే ఆరోగ్యం అని నమ్మేవారు.

మానవ శరీరం ఒక యంత్రం వంటిది. దానికి అందించే ముడిసరుకు, ఇంధనం యొక్క నాణ్యతను బట్టి ఆ యంత్రం యొక్క సామర్ధ్యం, అది అందించే ఔట్పుట్ ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యం చక్కగా ఉంటే, మనసు ఉల్లాసంగా ఉంటే, తద్వారా లభించే జీవన ప్రమాణం మెరుగుగా ఉంటుంది.

**పాఠకులకు ముఖ్య గమనిక:**

ఈ 'మన ఆరోగ్యం మన చేతిలో..' శీర్షిక గత నాలుగు సంవత్సరాలుగా సిరిమల్లె ( http://sirimalle.com ) అంతర్జాల మాస పత్రికలో ప్రచురించడం జరుగుతున్నది. నేటికి దాదాపు నలభై పైచిలుకు భాగాలు అందులో ఉన్నాయి. ఆసక్తి ఉన్నవారు ఇకపై సిరిమల్లె పత్రికలో చదువుకోవచ్చు. నమస్కారములతో — మధు బుడమగుంట.

## సమాప్తం

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# కథాకదంబం



# నందోరాజా భవిష్యతి

..శ్రీ పెయ్యేటి రంగారావు

నందిరాజుకి 70 ఏళ్ళు. ఆయనకి జాతకాలంటే వెర్రి పిచ్చి. రోజూ అన్ని టి.వి. ఛానెల్స్ లోను, పత్రికలలోను దినఫలం చూసుకుంటూ ఉంటాడు. అన్నీ వాటిలో ఉన్నట్లే జరుగుతున్నాయని సంబరపడి పోతూ ఉంటాడు. ఆయనకు నిజమైన ఫలితాలు ఇలా ఉంటాయి.

1. ఈ రోజు మీకు ప్రేమవ్యవహారాలలో జయం కలుగుతుంది.
ఆ రోజు ఆయన శ్రీమతి ఆయనకు తిట్లతో తల అంటకుండా, కుంకుడు పులుసుతో తల అంటి స్నానం చేయించింది.
2. ఈ రోజు మీకు కోర్టు వ్యవహారాలలో జయం కలుగుతుంది.
ఆ రోజు ఆయన షటిల్ కోర్టులో మనవడితో షటిల్ ఆడితే, జాలి పడి ఆయన మనుమడు కావాలని ఓడిపోయాడు.
3. ఈ రోజు మీకు విందులు, వినోదాలతో రోజు గడుస్తుంది.
ఆ రోజు ఆయన శ్రీమతి గారు మిల్లెట్లతో కాకుండా పుల్లట్లతో టిఫిన్ తినిపించారు.
4. ఈ రోజు మీకు ఆకస్మిక ధనలాభం కలుగుతుంది.
ఆ రోజు ఆయన భగవద్గీత చదువుదామని తెరిచేసరికి పేజీల మధ్య రద్దయిన 1000 రూపాయల నోటు దొరికింది.
5. ఈ రోజు మీరు ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది.
ఆ రోజు ఆయన బాగుందని కాస్త ఎక్కువగా తిన్న గారెముక్క బొజ్జని బిగదీసింది.
6. ఈ రోజు మీరు నీలం రంగు ధరిస్తే మంచిది.
ఆ రోజు ఆయన బీరువాలో వెతికితే లుంగీలన్నీ ఉతుకుకి వెళిపోవడంతో తప్పనిసరై నీలం రంగు తువ్వాలు చుట్టుకుని రోజంతా గడిపాడు.
7. ఈ రోజు మీరు అపనిందల పాలయ్యే ప్రమాదం ఉంది.
ఆ రోజు ఆయన పక్కింటి పాపాయమ్మ గారి తలమీద కాకి రెట్ట వేస్తే ఆవిడకు చెప్పాలా వద్దా అని తటపటాయిస్తూంటే, ఆవిడ మొహం చిట్లించుకుని,"ఈ ముసలాయనకి ఇదేం బుద్ధి? రెప్ప వాల్చకుండా నన్నే చూస్తున్నాడు?" అని ఆయనకి విన బడే లాగు ఈసడించుకుంది.
8. ఈ రోజు మీరు తలచినది జరుగుతుంది.
ఆ రోజు ఆయన మిత్రుడి ఇంట్లో బాత్ రూములో కెళ్ళినప్పుడు, దేవుడా! ఇంత పాకుడు ఉందేమిటి, జారి పడను కదా? అనుకుంటూ అడుగు వేసేసరికి జర్రున జారిపడి బాధతో విలవిల లాడిపోయాడు.
9. ఈ రోజు మీరు శుభవార్త వింటారు.
ఆ రోజు ఆయన బాత్ రూమ్ లో పడి కాలు విరిగింది దేవుడా అని డాక్టరు దగ్గిరకి వెళితే, ఆయన ఎక్స్ రే తీసి, "జస్ట్ కాలు మెలితి పడింది. ఫ్రాక్చర్ లేదు." అని చెప్పి ఆయింట్ మెంటు, టాబ్లెట్లు రాసి ఇచ్చాడు.

అందుకే నందిరాజుకి జాతకాల మీద నమ్మకం మరింత పెరుగుతూ ఉంటుంది.

# పేరులో తికమకలు

..విజయ గొల్లపూడి, సిడ్నీ, ఆస్ట్రేలియా

జీవితంలో మనిషికి పేరు ఎంతో ముఖ్యమైనది. పుట్టిననాటినుంచి, గిట్టేవరకు మనిషి పేరుతోనే ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. చరిత్రపుటలలో తన పేరును పదిలపరుచుకోవచ్చు.

పుట్టిన బిడ్డకు పేరు పెట్టే క్షణం ఒక అమృతపు ఘడియ అనుకోవచ్చు కొంతమంది విషయంలో,. మరికొంతమంది విషయంలో అదే శాపం కావచ్చు.

మామూలుగా ఎవరు చేసిన తప్పుకు వారే బాధ్యులు. ఫలితం తప్పు చేసినవారే అనుభవిస్తే, పేరు విషయంలో మాత్రం తల్లిదండ్రులు పుట్టిన బిడ్డకు ఏ పేరైతే పెడతారో, అది బాగున్నా లేకపోయినా, పిల్లలకు మున్ముందు ఆ పేరు నచ్చినా నచ్చకపోయినా, ఆ పెట్టిన పేరుతోనే పిలిపించుకోక తప్పదు మరి.

పెట్టిన పేరు ఒకటైతే, ఇక ఇంట్లో ముద్దు పేర్లతో కూడా పిలుస్తారనుకోండి. బుడుగు, నాని, చిట్టి, చిన్నారి, పొన్నారి, బబ్లూ అని ఇలా ఎన్నెన్నో. ఐతే వచ్చిన చిక్కల్లా పిల్లలు పెద్దయిన తరువాత కూడా పెద్దవాళ్ళు 'పాపా' అని పిలుస్తుండవచ్చు. అపుడే ఇంటికి వచ్చిన అపరిచిత వ్యక్తి, ముద్దులు మూటగట్టే పాప వస్తుందేమో అని భావిస్తే, ఏపుగా ఎదిగిన అమ్మాయి "ఏంటి"? అని చికాకుతో ప్రశ్నిస్తే, చూసే ఆ అపరిచితుడు ముక్కున వేలేసుకోవాల్సిందే మరి!

"మానసా! మానస...... ఏమండీ! ఒకసారి మానసని పిలుస్తారా?"

"అబ్బే! మీనస ఇక్కడ లేదండీ"

'మానస' అనే చక్కటి పేరుకు కొంటె ఆకతాయి ఇచ్చే జవాబు మరి.\!

సరే, ఇళ్ళు ప్రక్క ప్రక్కనే ఉండి, మనకు అర్ధమయ్యే తెలుగుభాషలో మాటలు వినిపిస్తుంటే ఆత్రంగా వినాలనే కుతూహలం కొందరికి.

ప్రక్కవాటాలోంచి, "భర్తా! భర్తా! ఒరేయ్ భర్తా! నాయనా భర్తా! ఎక్కడ ఉన్నావ్ రా! భర్తా....." అని బిగ్గరగా పిలుస్తుంటే అపుడే ఇంట్లోకి దిగిన చుట్టాలమ్మాయి అడిగింది, "పిన్నీ! ఏంటీ అలా భర్తా, ఒరేయ్ భర్తా అని పిలుస్తోంది ఆవిడ?"

"అదా! అసలైన భర్తను ఎవరూ భర్త అని పిలువరు గానీ, భరత్ అనే పేరును పిలువడానికి వచ్చిన గొడవలే అది."

ఇక రెండో ప్రక్కిట్లోంచి " బాబు కారుతీకు, కారుతీకు... కారుతీకు బాబు...!"

"ఆవిడ చిన్న పిల్లాడిని పట్టుకుని కారు తీయకు, కారుతీయకు అంటుందేమిటీ?"

"అబ్బే! కారు తీయడం కాదు. కార్తీక్ అని పిలవడానికి వచ్చిన తికమక".

తికమక అంటే గుర్తొచ్చింది. చిన్నప్పుడు మా స్కూల్లో అల్లరిభడవ, మాస్టారు పద్యం చెప్పి, తాత్పర్యం రాయమంటే, "రామునితోక పివరుండిట్లనియె", అని రాసాడు మరి. మాస్టారుకి మొదట అర్థం కాక బుర్ర గోక్కుంటే, అది " రామునితో కపివరుండిట్లనియె" అని రాయడానికి వచ్చిన తంటా! అని సవరించారు.

స్నేహితులింటికి వెళ్ళినపుడు, నా స్నేహితుడు "రుచి లేదా! అయ్యో రుచి కోసం నేను రసగుల్లా తెచ్చాను" అంటే అర్థంకాలేదు.

"ఏమిటి, మీరు రుచి కోసం రసగుల్లాలు తింటారా ?" అని అడిగితే తెలిసిన విషయం వాళ్ళ అమ్మాయి పేరు రుచిత అని.

సరే, ఇక విదేశాలలో మొదటి పేరు, అనగా ఫస్ట్ నేమ్ కాకుండా చివరి పేరు/ఇంటి పేరు అదే లాస్ట్ నేమ్ /సర్ నేమ్ లకుండే ప్రాధాన్యత మన భారతదేశంలో అంతగా లేదేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఇంటిపేరు అనగానే 'అవసరాల' ఇంటిపేరైతే A అని, నడిపల్లి అయితే N ఇలా ఇనీషియల్ మాత్రమే పేరు ముందు రాస్తారు. అదే అలవాటున్న నడిపల్లి అరుణ ఆస్ట్రేలియా లో కూడా తన పూర్తి పేరు (BLOCK letters) లో NARUNA అని రాసింది. ఉద్యోగానికి అప్లికేషన్ పంపిన అరుణకు ఫోన్ కాల్ రానే వచ్చింది.

“కెన్ ఐ స్పీక్ టు నరూన?

దానికి సమాధానంగా అరుణ "సారీ నోబడి విత్ దట్ నేమ్. రాంగ్ నంబర్.". అని పెట్టేసింది.

ఆ సమాధానంతో అరుణకు వచ్చే ఉద్యోగఅవకాశం కాస్తా చేజారిపోయింది.

మరి ఇలా చూస్తే, అప్పారావు ఇంటిపేరు కప్పగంతుల ఐతే, KAPPARAO అని రాస్తే, కప్పారావు అని పిలిస్తే పెద్ద గొడవే.

గొడవంటే ఇంకో విషయం. మొన్నీమధ్య శైలజ చెప్పిన వాళ్ళ ఆయనకు, ఆమెకు మధ్య పేరుతో వచ్చిన గొడవ గుర్తొస్తోంది.

వెంకట్ ప్రక్కనే భార్య శైలజ ఉండగా, ఫోనులో "అరె సుధా! ఎప్పుడు వచ్చావ్? నన్ను చూడకుండానే వెళ్ళిపోతావా? మనం కాలేజీలో గడిపిన రోజుల్ని ఎలా మర్చిపోగలను. అన్ని చోట్లకు కలిసి తిరిగాం ఇప్పటికీ నువ్వు నాకు గుర్తొస్తూ ఉంటావు సుధా! నిన్ను కలవడానికి ఇప్పుడే వస్తున్నాను. నువ్వు అక్కడే ఉండు." అని బయలుదేరాడు. విషయం అర్థం కాక ప్రక్కనే ఉన్న భార్యకు మనసులో అనుమానబీజం పడనే పడింది.

అసలు విషయం ఏమంటే, చిన్ననాటి స్నేహితుడు సుధాకర్ ని నిక్ నేమ్ తో ఇప్పటికీ సుధా అని పిలవడం పొరపాటే మరి.

ఏది ఏమైనా, సాంకేతికంగా అభివృద్ధి చెందితున్న ఈ యుగంలో ఇపుడు పుట్టే హైటెక్ బేబీలకు పేర్లు పెట్టడానికి ఎన్నో వెరైటీ పేర్లతో బేబీ నేమ్ బుక్స్, మరెన్నో వెబ్ సైట్స్ క్రొత్త పేర్లతో వెలువడుతుంటే, పేరు పెట్టడానికి తల్లిదండ్రులకు చిక్కే లేదు కదా!

—-----------------------------

# ఆఖరి పోరాటం

..శ్రీరేఖ బకరాజు

"ఏమి  సేస్తున్నావే గంగా.. ఈడ రా ..కాసింత ఈ గిన్నెనెత్తు.".అంటూ పిలిచింది మైసమ్మ పెద్ద బిందె  నెత్తుతూ...

గంగకు తొమ్మిది పదేళ్లు ఉంటాయి..తల్లి ఇళ్లల్లో గిన్నెలు తోముతూ పొట్ట పోసుకుంటుంది. తండ్రి కాశయ్య ఇళ్ళు కట్టే కూలి.. శరీర శ్రమతో సంసారం సాగిస్తున్నాడు.

గంగకు అందరి పిల్లల లాగా స్కూల్ కు వెళ్లి చేదువుకోవాలని ఉండేది. చదువుకోవాలంటే అమ్మ నాన్నలకు సహాయపడే వాళ్ళు లేరు. వాళ్ళవి చిన్న జీవితాలు. ఇలా చిన్న పనులతో కాలం గడిపెయ్యాలనే గాని పిల్లలను చదివించాలని లేదు. తాహతూ లేదు. గంగకు బుల్లి తమ్ముడు ఉండే వాడు.. గంగ తాను పనిలో ఉన్నప్పుడు మట్టితో, ఇసుకతో బొమ్మలు చేసి ఆడుకునేవాడు.. వాణ్ణి గంగ తమ్మి తమ్మి అని పిలిచేది. వాడి పేరు భద్రయ్య.

గంగ చిన్నప్పటినుండి చూస్తున్నది తన తల్లి తండ్రి కష్టపడటం. తను వాళ్ళిద్దరికీ సహాయపడటమే ధర్మంగా భావించేది. తన తోటి పిల్లలంతా స్కూల్  కి వెళ్లడం, మంచి కొత్త యూనిఫార్మ్స్ వేసుకొని కొత్త అట్టాల పుస్తకాలు మంచి బాగ్ లలో వేసుకొని వెళ్తుంటే చూసి తాను కూడా వెళ్తే ఎంత బాగుంటుందో కదా అని మనసులోనే బాధ పడేది.

అమ్మకు సాయంగా వంట పాత్రలు కడగడానికి, బట్టలు ఉతికేందుకు సాయం చేయడానికి అమ్మతో వేరే వాళ్ళ ఇళ్లకు వెళ్లేదాన్ని. కొందరి ఇంట్లో గంగ కంటే చిన్న పాపలు, కొందరింట్లో పెద్ద పాపలు బాబులు ఉండే వారు. వాళ్ళు అప్పుడప్పుడూ తినడానికి తెచ్చుకున్న చాకోలెట్స్ బిస్కెట్స్ రుచికి ఇచ్చేవారు. వాటిని తినగా నాకు ఇంకా ఇంకా వాటిని తినాలనిపించేది. అమ్మను అడిగితే “నా దగ్గర పైసలు లేవు కొనడానికి” అనేది.

తాను పుట్టినప్పటి నుండీ తమ ఇంటి దగ్గర పెద్ద పెద్ద బిల్డింగులు పెద్ద పెద్ద కార్లతో ఉన్న ఇళ్లను చూసింది. తనకు ఊహ తెలిసినప్పటి నుండి తన తండ్రి పెద్ద ఇళ్ల ఆసామీలను వారి ఇంటి దగ్గరగా ఉన్న చిన్న ఖాళీ స్థలంలో పాక వేసుకుంటామని అడగడం, వాళ్ళు తన తండ్రిని దబాయించినట్టుగా మాట్లాడడం చూసింది.  తన తల్లి తండ్రి తమ్ముడు చిన్న పాక లో ఉండడం, ఎండకి వానకి ఆ పాకలో ఎంత కష్టపడ్డారో గంగకే తెలుసు.

ఇక బట్టల సంగతి చెప్పనక్కరనే లేదు. వాళ్ళ బట్టలన్నీ ఆ పెద్ద ఇళ్ల వాళ్ళు ఇచ్చినవే. వాటిల్లో ఏవైనా చిరుగులు ఉంటే అమ్మకు చూపించేది.. తన తల్లి వాటిని కుట్టేసేది.. భద్రయ్య కు ఆటలు గిల్లి దండా.. అది కూడా ఎవరో ఇచ్చినదే. తన తోటి పిల్లలంతా ఆటలకు కూడా కొత్త డ్రెస్ లు, ఖరీదైన బట్టలు వేసుకొని ఆడడం చూసేది..వాళ్లు గంగను భద్రయ్య ను అసలు

మనుషుల్లా చూసే వారు కారు. వాళ్ళు అందరూ ఆడుతూ ఉంటే.. గంగ భద్రయ్య నిలబడి చూసేవాళ్ళం..అది కూడా ఆ పెద్దోళ్ల పిల్లలకు ఇష్టం లేదు.."ఇక్కడి నుండి వెళ్లి పోండి.." అంటూ కసురుకునే వారు.

పెద్దయ్యాక తమ స్థితి బాగుపడాలి బాగుపడుతుందని ఆశతో బతక సాగింది. తనకు దొరికిన తిండిలో వాడికి కాస్త పెట్టేది. తల్లి తండ్రి పని మీద వెళ్తే తమ్ముడిని చూసుకునేది..కానీ ఎప్పుడు తాను చదవకోవాలన్నా తల్లి తండ్రి ఒప్పుకునే వారు కారు.."ఆ సదువులన్నీ మనకెందుకే..అవి మనలాంటోళ్లకు కాదు .." అనేవారు. అయినా సరే ఆ పెద్దింటోళ్ల పిల్లలు చదివిన పుస్తకాలు చెత్తలో పారేస్తుంటే అడిగి తీసుకుంది గంగ తనకేమైనా పనికొస్తుందేమోనని. రాత్రిళ్ళు కూర్చుని పుస్తకాలని తిరగేస్తుండేది. గంగకు రోజురోజుకూ చదుకోవాలనే కోరిక పెరగసాగింది.



కొన్ని రోజులకు తన అదృష్టం కొద్దీ గవర్నమెంట్ వాళ్ళు రాత్రి స్కూలును వాళ్ళ ఇంటి దగ్గర పెట్టారు. దానిలో మన గంగ చదువుకోసాగింది.. కానీ దానితో తాను చాలా అలిసిపోయేది.పొద్దునంతా పని ..రాత్రి చదువు.. చూస్తుండగా గంగ

కష్టపడి చదివి 10 వ తరగతి పాస్ అయి టెక్నికల్ కోర్స్ జాయిన్ అయింది.. అక్కడక్కడా పని చేసి సంపాదించిన డబ్బులతో కష్టపడి చదివి ఒక చిన్న ఉద్యోగం సంపాదించింది..తనకంటూ సంఘంలో ఒక స్థానాన్ని సంపాదించుకొంది..గంగ సంతోషానికి అవధులు లేవు.. భద్రయ్య  కూడా పెరిగి పెద్దవాడై ఉద్యోగం చేస్తున్నాడు.

పోస్టింగ్ స్కూల్ టీచర్ గా వచ్చింది..లెటర్ విప్పింది. ..తాను చదివిన స్కూల్ లోనే టీచర్ గా జాబ్ వచ్చింది.. అదే స్కూల్.. అది మొదటి రోజు.. అక్కడ పిల్లలను చూస్తుంటే తాను కష్టపడ్డ రోజులన్నీ గుర్తుకు వచ్చాయి..ఇదేనా భగవంతుని నిర్ణయం.. అక్కడ పిల్లలంతా తన లాగే ప్రొద్దున వేరే పని చేస్తూ చదువు గురించి స్కూల్ కి వస్తున్నారు.. ఇలా ఎంతమంది ఈ దేశంలో ఉన్నారు కదా అని నిట్టూర్చింది..తను తన కాళ్ళమీద నిలబడిన తరువాత వీరి గురించి వీరి అభివృద్ధికి తప్పక తన వంతు కృషి చెయ్యాలి అనుకుంది.

ఇలా ప్రతీ మనిషి ప్రతిన పూనుకుంటే సంఘం ముందంజ వేయడానికి, పురోగతి పొందడాన్ని ఆట్టే సమయం పట్టదు..ఇదే నా ఆఖరి పోరాటం..సమాజంలోని తారతమ్యాలను తొలగించడం, బీద బిక్కి అనే వర్గ విబేధం లేకుండా ప్రతీవాడు తన కనీస అవసరాలని పొంది హాయిగా జీవించిననాడు సమసమాజం ఏర్పడుతుంది..ఇదే ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు విప్లవ కారులు, సంఘ సంస్కర్తలు కన్న కలలు..ఇదే నా పోరాటం..ఇదే నా ఆఖరి పోరాటం.

గంగ పోరాటం ఇక్కడితో ఆగలేదు..ఇది ఒకరితో అయ్యేది కాదు..ప్రతీ మనిషిలో చైతన్యం రావాలి..ఈ దిశగా పనిచేయాలి..సమసమాజం దృష్ట్యా పాటు పడాలి..అప్పుడే నిజమైనా స్వాతంత్ర్యం వస్తుంది దేశానికి. ఇదే గొప్ప మార్పు..ఇలా గంగలాంటి చిన్నారి బ్రతుకులు ఎన్నో ఎన్నెన్నో.. ఇలాంటి వారికి ప్రభుత్వం మంచి సదుపాయాలను కలిగించి దేశప్రగతి తోడ్పడుతుందని,  బడుగు వర్గాలను వారికి అనుగుణంగా వారిని ఆడుకొనేవిధంగా ఇంకా మరెన్నో పధకాలను రూపొందిస్తుందని ఆశిద్దాం.

OOO

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# కవితా కదంబం



# పంచపదులు : ముివ్వన్నెల జెండా

.. దినవహి సత్యవతి



1.

జాతి సమైక్యతను దశ దిశలా చాటుతుంది,
దేశ ప్రతిష్ఠను జగతిలోన పెంచుతుంది,
దేశ గౌరవానికి ఎనలేని వన్నె తెస్తుంది,
ముివ్వన్నెలతో అందముగా అలరారుతుంది,
దేశ జెండాను గౌరవించడం మన ధర్మము సత్యా!

2.

పింగళి వెంకయ్య ప్రతిభకు రూపకల్పనైనది,
భారత జాతీయ పతాకముగ ఖ్యాతినొందినది,
జాతి, వర్ణ, వర్గ భేదములకు అతీతమైనది,
ఎల్లరూ గౌరవించి వందనాలర్పించునది,
ముచ్చటైన భారత దేశ ముివ్వన్నెల జెండా సత్యా!

3.

స్వచ్ఛతకు, త్యాగనిరతికి కాషాయ వర్ణము,
శాంతి కాముకతను తెలిపే శ్వేత వర్ణము,
సస్యశ్యామల దేశమని చాటు హరిత వర్ణము,
త్రివర్ణ శోభను ఇనుమడించేటి నీలి వర్ణము,
సమతుల్యతతో భాసించే జాతీయ జెండా సత్యా!

4.

ముచ్చన్నెల నడుమ నిలచిన నీలి చక్రం,
ఇరువది నాలుగు ఆకుల సమయ చక్రం,
చలనానికీ చైతన్యానికి ప్రతీక ధర్మచక్రం,
జెండాకు మరింత శోభకూర్చిన అశోక చక్రం,
భారతీయులకు గర్వకారణము జెండా సత్యా!

5.

హక్కుతో జెండాని ఎగురవేయాలి,
బాధ్యతగా జెండాని గౌరవించాలి,
బాధ్యతలను హక్కులను గుర్తించాలి,
జెండాకు గౌరవ వందనము అర్పించాలి,
భారత జాతీయ పతాక వన్నెలో మిన్న సత్యా!

**********

# పదే పదే పుట్టేస్తుంటావే

.. మల్లిఖార్జున రావు కొమర్నేని

అందంతో అదిరిస్తూ, పరువంతో పరుగేస్తూ, మదినెట్టో ముట్టేస్తుంటావే
సొగసులతో సడిచేస్తూ, వలపులతో వత్తేస్తూ, కవ్వింతతో కవితవుతుంటావే
నవ్వులతో నలిపేస్తూ, తలపులతో తొలిచేస్తూ, గుబులుగా గుర్తొస్తుంటావే
ప్రేమతో పట్టేస్తూ, గుండెకే గాటేస్తూ, కలలతో  కాల్చేస్తుంటావే

ఊహల్లో ఉంచేస్తూ, విరహంతో వెతికిస్తూ, అలుపొచ్చే ఆటాడిస్తుంటావే
చూపులతో చలిచేస్తూ, తనువంతా తడిమేస్తూ, నచ్చేట్టుగా నవ్వేస్తుంటావే
ఊసులతో ఉడికిస్తూ, మోహంలో ముంచేస్తూ, మనసుకే మత్తవుతుంటావే
చనువుగా చుట్టేస్తూ, హృదయానికి హత్తేస్తూ, ఊపిరినే ఉరికిస్తుంటావే

వయ్యారంగా వచ్చేస్తూ, పలుమార్లు పరికిస్తూ, సరదాలతో సరిపెడుతుంటావే
మనసుతో మాటిస్తూ, ప్రేమనే పెంచేస్తూ, గడుసుగా గడిపేస్తుంటావే
మురిపెంతో ముద్దొస్తూ, నిట్టూర్పును నటిస్తూ, సరసంగా సాధిస్తుంటావే
అదికాదని అలిగేస్తూ, బింకంతో బెదిరిస్తూ, పలుకక పోట్లాడుతుంటావే

అల్లరిగా అడిగేస్తూ, వినమంటూ వివరిస్తూ, ప్రపంచమై పలికేస్తుంటావే
కోరింది కొసరేస్తూ, గోముగా గుచ్చేస్తూ, పరివిధముల పరితపిస్తుంటావే
జీవితాన్ని జతజేస్తూ, నడతను నేర్పిస్తూ, గొప్పగ గురువవుతుంటావే
ఆశలేక అర్పిస్తూ, దాపునే  దాగేస్తూ,  నన్నే నువ్వనుకుంటావే

పాశమై పెనవేస్తూ, ప్రాణమై పాకేస్తూ, బలమైన బంధమౌతుంటావే
కాలంతో కదిలొస్తూ, విశ్వాన్ని వెలివేస్తూ, గుండెలో గడియెట్టుకుంటావే
నీడలా నడిచొస్తూ, తదేకంగా తలుస్తూ, తుదిదాకా తోడొస్తుంటావే
వదలలేక వదిలేస్తూ, మరుజన్మకు మాటిస్తూ, పదే పదే పుట్టేస్తుంటావే

OOO

# సంక్రాంతి సంబరాలు – గేయం

.. దామరాజువిశాలాక్షి

సంకురాతిరనడంతో సంబరాలు ప్రారంభం

ముద్దులొలుకు ముగ్గులుదిద్దే రంగవల్లులతో ఆరంభం

అంతా సందడి సంరంభం హడావిడులకు ప్రారంభం

ధనుర్మాసమని శ్రీ రంగనాథునికి గోదాపూజలు ప్రారంభం.

తిరుప్పావై తీరుగ చదువుతు స్వామిని గొలిచెడి ఆచారం..

పెద్దపండుగని జరిపే పండుగ పద్ధతులెంతో ప్రత్యేకం .

గొబ్బిళ్లంటూ గెంతులేయడం కన్నె పిల్లలకు సంతోషం

వారిచుట్టూతిరిగి గెంతుట కుర్రకారుకి ఆనందం

సున్నాలేస్తూ చుక్కలుపెడుతూ స్త్రీలకు ఎంతో సంతోషం

నైపుణ్యాలను ప్రదర్శించే. నారీమణులలో సంతోషం.

చేనునుకోస్తూ కుప్పలువేస్తూ రైతులు పొందే ఆనందం .

గాదెలు నిండగ ధాన్యలక్ష్మిని స్వాగతించుట సంతోషం...

ధాన్యం పంచి ధర్మంచేసెడి కర్షకులందరి దానగుణం .

వండుతువార్చుతు పంచుతుతిరిగే వనితలమదిలోసంతోషం.

చుట్టాలంటూ బంధువులంటూ పల్లెటూళ్ళలో సందోహం .

అల్లుళ్లతో  కూతుళ్ళతో అందరి ఇళ్ళలో సంతోషం .

పిల్లల ఆటల పెద్దలమాటల పాటల కేకల సంరంభం

పంటలు ఇంటికిరాగా పొంగెడి పల్లె ప్రజలలో సంతోషం ..

హరిదాసులు బుడబుక్కల వారు పల్లెవీధులలోప్రత్యక్షం..

కొమ్మదాసరులు గంగిరెద్దులు కోలాటాలతో సంతోషం.

ఆనందంతో పండుగ జరుపగ అందరు జరిపే సంరంభం

బొమ్మల కొలువులు .. తోలుబమ్మలాటలు ?తీర్థాలతో సందోహం.

భోగభాగ్యముల భోగిని జరిపే పద్ధతిఎంతో ఆశ్చర్యం ..

గోదాదేవి శ్రీ. రంగనాధుల కళ్యాణం యెంత కమనీయం..

సూర్యగమనముతో  శోభిల్లెడి ప్రకృతి .జీవులు పొందే సంతోషం .

బొమ్మల కొలువులు. తోలుబొమ్మలు సంక్రాంతి పండుగప్రత్యేకం

కోడిపందెములు . సాముగరిడీలు  పండగలోని ఒకభాగం...

పేరు పేరునా పెద్దల గొలుచుట  సంక్రాంతికి పెద్దల ఆచారం.

సంక్రాంతి పురుషుని స్వాగతించగా గృహములలోన సంరంభం

పసుపు కుంకుమలు పంచుతు తిరిగే గృహిణులపద్ధతి సంతోషం .

కోడిపందెములు గాలిపటములతో పల్లెప్రజలకు సంతోషం

కోరిన కోర్కెలు తీర్చుకు వెళ్ళే పిల్లల. రాకతో. సందోహం

ప్రకృతిని గొల్చి ఋణము తీర్చుకొనుట పండగలసలి ఆంతర్యం

పంచుకొనుటలో ఆనందంపొందే పల్లె జీవనపు మాధుర్యం

పశువులసేవలో తరించు రైతులుకనుమ పండుగలొసౌందర్యం

పండుగపేరుతో ప్రకృతి సేవలు పల్లె ప్రజలలో సంస్కారం

జాతి జీవితపు జీవగర్రలగు రైతుల పండుగ సందోహం

సంక్రాంతి పండుగ వస్తుందంటే తెలుగువారికి సంతోషం ...

వల్లెకు వచ్చును సౌందర్యం మనఅందరికీ ఆనందం

OOO

# ఎన్నాళ్ళు? ఎన్నేళ్ళు?

## (అంశం : స్త్రీ హింసా వ్యతిరేక దినం)

-- యామిని కోళ్ళూరు

సమాజమా కాదా అవును సమాజమే

నీవు నిర్మించిన అందమైన సమాజము

కోల్పోతున్నారు మానవీయవిలువలు

పసిపిల్లల పై ఆగని ఆఘాయిత్యాలు

అత్తింటి ఆరళ్ళు లైంగిక వేధింపులు

చుట్టుజరిగే లెక్కలేనన్ని అన్యాయాలు,అవమానాలు ...

గర్భంలోనే మొదలయ్యే వివక్షతలు

పుట్టిననాటి నుంచి కాటివరకు హింసలు

ఆచారాల పేరిట చేసే బాల్యవివాహాలు

చీకటిమాటున నిర్భంధ గృహహింసలు ...

మగువలపై ఆగలేదు దుశ్చర్యలు

వెంటాడి,వేధించి చేసేరు ఆమ్లదాడులు

ఎన్నెన్ని దారుణాలు జరుగుతున్నా-

వినపడలేదు ఎవ్వరికీ-

జీరగా మారిన నీ గొంతుక ఘోషలు

హృదయ ఆక్రందనలు .....

ఎటుపోతున్నాయి చుట్టపు చట్టాలు??

నేర్చుకోమనేరు ఆత్మరక్షణ విద్యలు

గొంతెత్తి చేసేరు హక్కులకై నినాదాలు

అయినా-

ఆత్మస్థైర్యం కోల్పోతున్న ఉన్నారు మహిళలు

భయంగుప్పిట బతికీడుస్తున్నారు చిన్నారులు..

ఎన్నాళ్ళు?? ఎన్నేళ్ళు??

ఇంకిపోయాయి కన్నీళ్ళు

ఆపలేమా ఈ హింసని?? వేయలేమా అడ్డుకట్ట??

ముక్కుపచ్చలారని కుసుమాలని

కబంధహస్తాల నుంచి కాపాడుకుందాం!!

ప్రేమతో పలకరించి, ఆదరిద్దాం!!

హింసలేని

సమాజం కోసం పాటుపడదాం......

ఆడపిల్లలని బతకనిద్దాం!!

# బ్రహ్మయ్యా!! అద్భుతమే చేశావయ్యా!!

.. సవ్యసాచి

శూన్యం నుంచి భూమిని సృజియించి,

ఎదురుగా ఓ నిప్పుకొయ్యను రగిలించి,

మరోవైపు ఓ అద్దాన్ని వేలాడేసి,

నిరంతరం ఈ భూమికి వెలుగులు ప్రసరించేలా

సృష్టి నిరాటంకంగా సాగిపోయేలా,

బ్రహ్మయ్యా, ఏం అద్భుతం చేశావయ్యా..

ప్రాణధార ప్రయాణం కోసం –

ఉప్పునీటి జలధిని సృష్టించి,

సూర్యుని వేడికి ఉప్పు మిగిలిపోయి

నీరు మాత్రమే ఆవిరయ్యేలా చేసి,

నల్లమబ్బులుగా మార్చి,

అవి భూమి మీదకు వచ్చి,

అమృత సమానమైన వర్షంగా కురిసి,

సర్వ జీవాళికి ప్రాణాధారమైన నీరందేలా

బ్రహ్మయ్యా అద్భుతమే చేశావయ్యా..

భువిపై కురిసిన నీరు

వివిధమార్గాలలో పయనించి,

నదులగా మారి,

ఆ నదులు భూమండలమంతా విస్తరించి,

జలసిరిని జీవకోటికందించి,

తిరిగి ఉప్పునీటి అఖాతాన్ని చేరేలా

అంతులేని క్రమంతప్పని జలచక్రాన్ని

బ్రహ్మయ్యా ఎంత అద్భుతంగా వ్రాశావయ్యా..!

జీవులను పుట్టించావు,

వాటి శ్వాసకై ప్రాణవాయువును

భూమిపై పట్టి ఉంచేలా చేసి,

ప్రాణవాయువును తరిగనివ్వకుండా

నిత్యం వెదజల్లే పత్రహరిత రాజాలు

వృక్షాలను సృష్టించి,

జీవుల ప్రాణవాయువు వెలితితీర్చావు,

బ్రహ్మయ్యా, ఏం అద్భుతం చేశావయ్యా..

జీవులనెన్నో సృజియించి,

ఒకదానకింకొకటి ఆహారంగా చేసి,

ఏ జీవికీ తిండిదొరక్క చావకుండా,

జాతులంతరించి పోకుండా,

ఆహారపు గొలుసుకట్టు క్రమాన్ని ఏర్పరచి,

బ్రహ్మయ్యా ఏం అద్భుతం చేశావయ్యా...!

సృష్టి రచన చేసావు,

అది అజరామమై విరాజిల్లేలా

జల, వాయు, ఆహారచక్రాల ఏర్పాట్లు చేశావు,

నిను మించిన శిల్పి, శాస్త్రవేత్త ఎవరయ్యా..!

ఎన్నో ఉపద్రవాలను అద్భుతాలుగా మార్చి,

జీవకోటిని అనునిత్యం కాపాడుకుంటున్నావు.

బ్రహ్మయ్యా.. నీ ఋణమెలా తీర్చుకోగలమయ్యా....!

**( రచయిత: జితేంద్ర నాథ్ : కలం పేరు: సవ్యసాచి )**

OOO

# తేనె పలుకు – తేట తెలుగు

**..శ్రీతేజ కలం**

తెలుగు వెలుగుల కిరణం

తెలుగు పలుకుల చిత్రం !!

తెలుగు కళల ఆలయం

తెలుగు సంస్కృతి శోభితం !!

తెలుగు సాహిత్య సాగరం

తెలుగు మాటల మందారం !!

తెలుగు కవితల కోలాహలం

తెలుగు పాటల పూలవనం !!

తెలుగు సంస్కారముల సోపానం

తెలుగు సంప్రదాయముల నందనం !!

తెలుగు వినయవిధేయతల వైభోగం

తెలుగు వ్యాకరణవివరణల సౌభాగ్యం !!

తెలుగు భోజనం అమృతం

తెలుగు భోదన ఆజన్మ సుకృతం ‼

తెలుగు ఆతిథ్యం మధురం

తెలుగు సాహిత్యం సుమధురం ‼

తెలుగు తేటగీతి సాగర తీరం

తెలుగు చతురోక్తి నదీ ప్రవాహం ‼

తెలుగు అలంకారం ఆహార్యం

తెలుగు చంధస్సు విజ్ఞాన విహారం ‼

తెలుగు మాట అమ్మ గోరుముద్ద

తెలుగు పాట గోపాలుడి వెన్నముద్ద ‼

తెలుగు నేర్పగలదు వచనం

తెలుగు బోధించగలదు ప్రవచనం

తెలుగు చూపగలదు చేరుకోవలసిన గమ్యం ! ! !

**(రచయిత: శశికాంత్ మెంచు)**

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO


A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# బాలకదంబం



# శాక్రమెంటోలో మనబడి తరగతులు

--నాగ్ దొండపాటి



శాక్రమెంటో పరిసరప్రాంతాలలో ఉన్న మనబడి సెంటర్లకు తోడు ఎల్క్ గ్రోవ్ నగరంలో మరో మనబడి సెంటర్ నెలకొల్పాలని మనబడి కార్యవర్గం వారు కృషి చేస్తున్నారు. మనందరం తలో చెయ్యి వేసి వారికి సాయపడదామా?



2021-2022 వ విద్య సంవత్సరానికి శాక్రమెంటో పరిసర నగరాల లో మనబడి బాలబడి, ప్రవేశం, ప్రసూనాం, ప్రకాశం, ప్రమోదం, ప్రభాసం తరగతుల్లో పిల్లలను చేర్పించదలచుకున్నవారు మరింత సమాచారం కోసం ఇక్కడ తమ పేరు నమోదు చేసుకోగలరు: http://tinyurl. com/manabadi123. టాగ్స్ సమన్వయకర్త నాగ్ దొండపాటిని ఇ-మెయిలు telugusac. manabadi@gmail. com లో సంప్రదించగలరు.

# సిలికానాంధ్ర మనబడి

### భాషాసేవయే భావితరాల సేవ




సిలికానాంధ్ర మనబడి తెలుగును తరగతులలోనే కాకుండా పిల్లలకు తెలుగు మరింత దగ్గరయ్యేందుకు, బాలానందం రేడియో, "తెలుగు మాట్లాట" ఆటల పోటీలు, పిల్లల పండుగ, నాటకోత్సవాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేబడుతోంది. శాక్రమెంటో లో సెప్టెంబర్ 8, 2021 నుంచి ప్రారంభమయ్యే 2021-2022 విద్యాసంవత్సరంలో పిల్లలను http://manabadi. siliconandhra. org/ ద్వారా నమోదు చేసుకోవచ్చు. సిలికానాంధ్ర మనబడి ఒక దశాబ్ది ప్రయాణంలో తెలుగును ప్రాచీన భాష నుంచి ప్రపంచ భాష చెయ్యడంలో తనవంతు కృషి చేస్తోంది. ఈ సందర్భంగా భాషాసేవయే భావితరాల సేవ అన్న నినాదంతో శాక్రమెంటో లో ఉన్న తెలుగు వారినందరినీ చెయ్యి కలపమని టాగ్స్ అహ్వానిస్తోంది.

ooo

# ప్రతిభావంతులైన స్థానిక పిల్లలు 2023

కరోనా నేపధ్యంలో 2021-22 సంవత్సరానికి ప్రతిభావంతులైన పిల్లలను పురస్కారాలతో ప్రోత్సహించే సంప్రదాయాన్ని టాగ్స్ వాయిదావేయక తప్పలేదు. సంక్రాంతి 2023 సంబరాల సందర్భంగా ప్రతిభావంతులైన స్థానిక పిల్లలు - 2023 గూర్చి ఒక ప్రకటన టాగ్స్ నుండి డిసెంబర్ నెలలో వచ్చే అవకాశం ఉంది. కాబట్టి పిల్లలూ, పెద్దలు టాగ్స్ ప్రకటన కోసం వేచి ఉండండి!

--మనోహర్ మందడి.

★★★★★

# జ్ఞానానందమయం – 11, 12వ భాగం

శ్రీ శేష కళ్యాణి గుండమరాజు

## *తరగని పెన్నిధి – 11*

కృష్ణానందకు తన పాఠ్యపుస్తకాలన్నా, తనెంతో ఇష్టపడి కొనుక్కున్న చిన్నపిల్లల పుస్తకాలన్నా ఎంతో ప్రాణం. ఆ పుస్తకాలను పోగొట్టుకోకుండా చాలా జాగ్రత్తపడుతూ ఉండేవాడు కృష్ణానంద. పాఠ్యపుస్తకాలతో అవసరం తీరాక వాటిని పేద విద్యార్థులకు ఇస్తే అవి వారికి ఉపయోగపడతాయని కృష్ణానందకు చెప్తూ ఉండేవాడు సదాశివ. కానీ కృష్ణానంద అందుకు అస్సలు ఒప్పుకునేవాడు కాదు. కృష్ణానంద ఇంట్లో లేనప్పుడు సదాశివ అప్పుడొకటి అప్పుడొకటి చొప్పున పాత పుస్తకాలను తీసుకెళ్లి దానం చేస్తూ ఉండేవాడు.

ఒకరోజు ప్రసూనాంబ కృష్ణానందను పిలిచి, "ఒరేయ్ కృష్ణా! ఇది మీ తాత చిన్నప్పటి పెన్ను. దీనిని కొని చాలా ఏళ్ళే అయ్యింది. కానీ ఇంకా ఎంత బాగా రాస్తోందో చూడు!", అంటూ ఒక పెన్నును కృష్ణానందకు చూపించింది. కృష్ణానంద పెన్నును తీసుకుని దాన్ని ఆసక్తిగా పరిశీలించాడు.

"బామ్మా! నాక్కూడా ఒకసారి ఈ పెన్నుతో ఏదైనా రాసి చూడాలని ఉంది!", అన్నాడు కృష్ణానంద.

వెంటనే ప్రసూనాంబ కృష్ణానందకు ఒక కొత్త పుస్తకం ఇచ్చి, "నీకు ఎక్కాలు వచ్చు కదా! ఒకటో ఎక్కం నుండీ పదిహేనో ఎక్కం వరకూ ఈ పుస్తకంలో అందంగా రాయి", అంది.

ఎక్కాలు రాయడం కృష్ణానందకు భలే ఇష్టం. ప్రసూనాంబ ఇచ్చిన పెన్నుతో పదిహేను ఎక్కాలూ ఒక్క తప్పు కూడా లేకుండా రాసేశాడు కృష్ణానంద.

"శభాష్ రా ఆనందూ! నీకెప్పుడైనా ఎక్కాలూ చదువుకోవాలని అనిపిస్తే ఈ పుస్తకం చూడచ్చు!", అని ఆ పుస్తకాన్ని జాగ్రత్తగా అలమరాలో దాచింది ప్రసూనాంబ.

"ఈ పుస్తకమెందుకు బామ్మా? నా దగ్గర మా బడికోసం కొన్న ఎక్కాల పుస్తకం ఉంది కదా!", అన్నాడు కృష్ణానంద.

"మన పనిమనిషి రంగమ్మ కొడుకు రాజు నీకన్నా చిన్నవాడు కదా! వాడు మొన్న ఎక్కాల పుస్తకం కొనుక్కోవడానికి రంగమ్మను డబ్బులు అడుగుతున్నప్పుడు మీ నాన్న విని ఆ పుస్తకం రాజుకి ఇచ్చాడు!", మెల్లిగా అసలు విషయం చెప్పింది ప్రసూనాంబ. కృష్ణానందకు ఎక్కడలేని కోపం వచ్చింది!

"నా పుస్తకం నాకు కావాలి!", అంటూ ఏడవటం మొదలుపెట్టాడు కృష్ణానంద.

"ఒరేయ్ కృష్ణా! నీకు ఆ పుస్తకంలోని ఎక్కాలన్నీ వచ్చేశాయి కదా! అంటే ఆ పుస్తకంనుంచీ నీకు రావాల్సిన జ్ఞానం వచ్చేసిందన్నమాట! ఇక ఆ పుస్తకం నీతో ఉన్నా లేకపోయినా నీకున్న జ్ఞానం ఎటూ పోదు! ఒక విషయం పట్ల జ్ఞానం సంపాదించడం ఒకెత్తయితే, దానిని అందరితో పంచుకోవడం మరొక ఎత్తు! మనకు తెలిసిన విషయం నలుగురితో పంచుకోవడంవల్ల అది ఆ విన్నవారికి ఏదో ఒకవిధంగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా అలా చెయ్యడం వలన నీకు తెలిసిన విషయాల గురించి నువ్వు మరింత లోతుగా ఆలోచించే అవకాశం కూడా నీకు ఉంటుంది. దానివల్ల నీ జ్ఞానం మరింత పెరగొచ్చు! జ్ఞానమనేది ఇతరులకి ఎంత పంచినా తరగని పెన్నిధిరా కృష్ణా!", అంది ప్రసూనాంబ.

అంతలో అక్కడికి రాజు వచ్చి, "అమ్మగారూ! మొన్న అయ్యగారు నాకు ఎక్కాల పుస్తకం ఇచ్చారు కదా! నాకు మా బడిలో పెట్టిన లెక్కల పరీక్షలో నూరు శాతం మార్కులు వచ్చాయి!", అని చెప్పాడు.

రాజు మోహంలో కృతజ్ఞతతోపాటూ అమితానందం కనపడింది కృష్ణానందకు. కృష్ణానంద, ప్రసూనాంబలు రాజుకి అభినందనలు చెప్పారు.

రాజు వెళ్ళిపోయాక, "నాన్న చేసిన పని సరైనదే బామ్మా! నాకు ఆ ఎక్కాల పుస్తకం ఇక ఎలాగో అక్కర్లేదు. నా పుస్తకం వల్ల రాజు అంత సంతోషిస్తాడని నేను అనుకోలేదు!", అన్నాడు కృష్ణానంద ప్రసూనాంబతో.

అప్పుడు ప్రసూనాంబ కృష్ణానందను దగ్గరకు తీసుకుని, "జ్ఞానవంతుడిని ఈ ప్రపంచం గౌరవిస్తుంది! జ్ఞానంవల్ల మనకు దుఃఖం తొలగి ఆనందం కలుగుతుంది. ఇహలోకానికి సంబంధించిన జ్ఞానం మనతో కడదాకా ఉంటే పరలోకానికి సంబంధించిన జ్ఞానం జన్మజన్మలకూ మన వెంటే ఉండి మనకు సద్గతులు కలిగేలా చేస్తుంది! నువ్వు ఎప్పుడూ ఇలాగే మంచి పనులు చేస్తూ, సత్ జ్ఞానాన్ని సంపాదిస్తూ, ప్రయోజకుడిగా ఎదగాలిరా!", అంది.

"అలాగే బామ్మా!", అంటూ ప్రసూనాంబను ప్రేమతో కౌగలించుకున్నాడు కృష్ణానంద!

★★★★★

## జ్ఞానానందమయం-12

## ముగింపు

అదీ సంగతి పిల్లలూ! 'జ్ఞానానందమయం' కథలన్నీ మీకు నచ్చాయని అనుకుంటున్నాను. జీవితంలో తమకు ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మంచి మార్గాన్ని మాత్రమే ఎంచుకుంటూ వెళ్లినవారు తప్పకుండా విజయాన్ని సాధిస్తారు. వారికి మంచి మనసున్నవారందరి దీవెనలతోపాటూ ఆ భగవంతుడి అనుగ్రహం కూడా ఎల్లవేళలా తోడుంటుంది. మరి మీరు కూడా 'జ్ఞానానందమయం'లో కృష్ణానందలాగా ఎప్పటికప్పుడు తప్పులను సరిదిద్దుకుంటూ, మంచి విషయాలను నేర్చుకుంటూ, మీకున్న శక్తియుక్తులను మంచి పనులకు మాత్రమే వినియోగిస్తూ, ప్రపంచం మెచ్చుకోదగ్గ ఉత్తమ పౌరులై మీ తల్లిదండ్రులకు ఆనందాన్ని కలిగిస్తారు కదూ? ఈ శీర్షిక పై మీ అభిప్రాయాలను టాగ్స్ వారికి తప్పకుండా తెలియజేయండి. ఎందుకంటే టాగ్స్ వారి సహకారంతోనే ఈ కథలన్నీ మిమ్మల్ని చేరాయి. ఇక ఉంటాను పిల్లలూ!

**శుభాకాంక్షలతో...**

**శ్రీ శేష కళ్యాణి గుండమరాజు.**

**(గమనిక: ఈ శీర్షికలోని కథలను చదివి పిల్లలకు వినిపించిన పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు!)**

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# చిత్ర కదంబం




1. వల లోపల చిక్కుకున్న చిన్ని పిట్ట (తరువాత క్షేమంగా విడిపించబడింది) — ఉమా



1. **అమెరికాలో రెండంచెల ఇంద్రధనస్సు చిత్రం — RVR జట్టు**




3. కాంక్రీటు నగరం సాక్షిగా అస్తమిస్తున్న రవి — BHNV రామకృష్ణ, Mumbai



4. సూర్యాస్తమయ వేళ బాతుల ఆనందహేల – GSS కల్యాణి



5. కాలిఫోర్నియా లో కారుమబ్బులు - సెలవంటూ టాటా చెబుతున్న ఆదిత్యుడు .. శైలు



గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# ప్రత్యేక శీర్షికలు



# స్వర రేడియో – ప్రసంగీకులకు ఆహ్వానం




**స్వరోదయం – స్వర రేడియో లో పాల్గొనే అవకాశం**

ఉత్సాహం వున్నవారు వారికి నచ్చిన సాహితి , సాంస్కృతిక , చారిత్రాత్మిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య , విజ్ఞాన, జీవన విధానాలు, వంట గది చిట్కాలు, నీతి కథలు, కవిత్వాలు , రచనలు – వారి ఆడియో రికార్డు ద్వారా మెయిల్ చేయగలిగితే వాటిని స్వర మీడియా కార్యనిర్వాహక రంగం పరిశీలించి స్వర రేడియో లో ప్రసారం చేయబడుతుంది. మీ ఆడియో రికార్డు మాకు పంపవలసిన ఇమెయిల్ swaramedia9@gmail.com WhatsApp no +15304449125

**★గమనిక :–★**

ఆడియో ఫైల్ నిడివి 30 నిముషాలు ఉంటే బాగుంటుంది. ప్రతి ఆడియో ముందు వారి పేరు వివరాలు తెలుపగలరు. దయచేసి copy righted content రికార్డు చేయొద్దని మనవి. కార్యక్రమ ప్రసరణ మరియు ప్రోగ్రామ్ షెడ్యూల్ పూర్తిగా స్వర మీడియా నిర్ణయించబడును.

స్వర రేడియో డౌన్లోడ్ లింక్

App links :

Android link: https://bit.ly/3182eBq

iOS link https://apple.co/336kzjV

ఇట్లు

**రాజేష్ యక్కలి**


**స్వర మీడియా**

# తెలుగు తేజాలు – అంతర్జాతీయముగా ఖ్యాతి గడించిన ముగ్గురు తెలుగు శాస్త్రవేత్తలు

**శ్యామసుందర్ అంబడిపూడి**

తెలుగు నేలపై సాధారణ కుటుంబాలలో జన్మించి స్వశక్తితో తో ఎదిగి అంతర్జాతీయముగా పేరు ప్రఖ్యాతులు గడించి మానవాళికి సేవ చేసిన మన తెలుగు శాస్త్రవేత్తల గురించి తెలుసుకుందాము. అటువంటి వారి జీవితాలు వారు చేసిన కృషి వారు సాధించిన విషయాలు నేటి యువతకు ఏంతో స్ఫూర్తినిస్తాయి. వైద్య వైజ్ఞానిక రంగాలలో వారు చేసిన కృషి నేటి తరము యువ శాస్త్రవేత్తలకు ఎంతో మార్గదర్శకంగా ఉంటుంది అన్న ఉద్దేశ్యముతో అటువంటి ప్రముఖ తెలుగు శాస్త్రవేత్తల జీవితాలను వారు సాధించిన విజయాలను వారి ఘనతను మీ ముందు ఉంచుతున్నాను.

**1.డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు గారు** (1895 జనవరి 12 – 1948 ఆగష్టు 9):-ఔషదాల మాంత్రికుడిగా పేరు గాంచి, టెట్రాసైక్లిన్, హెట్రజాన్, ఫోలిక్ యాసిడ్, తదిర ఔషధాలను కనుగొన్నయల్లాప్రగడ సుబ్బారావు గారు వైద్య శాస్త్రములో అంతార్జాతీయ ఖ్యాతి గడించిన శాస్త్రవేత్త, తెలుగు వాడు అవటం తెలుగు వారికి గర్వకారణము. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణంలో 1895, జనవరి 12న జన్మించాడు. తండ్రి పేరు జగన్నాథం. ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాల చదువులు పూర్తి చేసేటప్పటికి తండ్రి చిరు ఉద్యోగిగానే రిటైర్ అయ్యాడు.




ఇక పై చదువులు చదివించటానికి స్తొమత లేకపోవటము వల్ల ఇతనిని చదివించడానికి తండ్రి వెనుకంజ వేయగా తల్లి పట్టుబట్టి రాజమండ్రికి పంపించి మెట్రిక్యులేషన్ పరీక్ష చదివించింది కానీ దురదృష్టవశాత్తు ఆయన ఆ పరీక్ష ఫెయిలయ్యాడు. ఇంతలో తండ్రి మరణించాడు. తల్లి పట్టుదలతో మద్రాసుకు పంపదల్చగా చేతిలో చిల్లిగవ్వ లేదు. ఆమె పుస్తెలు అమ్మి కొడుకు కు చదువు చెప్పించింది. చిన్నతనము నుండి తానూ అనుకొన్నది సాధించేవరకు నిద్రపోని స్వభావము కలవాడు అవటంతో యల్లాప్రగడ సుబ్బారావు మద్రాసు హిందూ ఉన్నత పాఠశాలలో చేరి, చదువులో

ముందడుగు వేశాడు. పేదరికంలో విద్యాపరమైన నైరాస్యంతో భవిష్యత్తు పట్ల ఆత్మవిశ్వాసంతో వర్తమాన ఇబ్బందులను అధిగమించే సాహసం ఇతనికి బాల్యంలోనే అబ్బింది. సంఘ సంస్కర్త చిలకమర్తి లక్ష్మీనరసింహం ప్రభావం ఇతని మీద బాగా పొడసూపింది. మద్రాస్, మైలాపూర్ లోని రామకృష్ణ మిషన్ వైపు ఆయన ఆకర్షితుడయ్యారు. వైద్యం నేర్చుకొని మిషన్ లో చేరి సన్యాసిగా అందరికీ వైద్య సేవలు అందించాలన్న ఆయన ఆలోచన చేశాడు. తన ఆలోచనను వివరింపగా తల్లి ససేమిరా అంగీకరించలేదు. బంధువుల సహకారంతో ఆయన మద్రాస్ వైద్య కళాశాల ఇంటర్మీడియట్ డిస్టింక్షన్ లో పాసయ్యారు. అయితే ఒక ఘటన చరిత్ర గతిని మార్చివేసింది. దేశ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో విదేశీ దుస్తులను బహిష్కరించి, ఖద్దరు దుస్తులతో కాలేజికి వెళ్లిన ఆయన కాలేజీ అధికారుల ఆగ్రహానికి గురయ్యాడు. ఇంతలో మరో దుర్ఘటన జరిగింది. అత్యంత సన్నిహితుడైన పెద్దన్నయ్య పురుషోత్తం భయంకరమైన "స్ప్రూ" వ్యాధితో మరణించాడు. ఈ బాధ నుండి కోలుకోకముందే, వారం రోజుల వ్యవధిలో మరో సోదరుడు కృష్ణమూర్తి ఇదే వ్యాధికి బలయ్యాడు. ఈ రెండు మరణాలు ఇతనిని తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. ఎంత శ్రమపడి అయినా ఈ వ్యాధికి మందు కనుగొనాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు. ఆ రోజుల్లో ఉష్ణ ప్రాంతాలలో వచ్చే వ్యాధులు నయము చేయటానికి తగిన మందులు లేక చాలా మంది మరణించడము చూసిన సుబ్బారావు గారికి వైద్య శాస్త్రములో పరిశోధనలు చేయాలి అని గట్టి నిర్ణయానికి వచ్చారు. మద్రాసు మెడికల్ కాలేజీ నుండి వైద్యములో డిప్లొమా పొంది కార్పొరేషన్ ఆయుర్వేద హాస్పటల్ లో నెలకు అరవై రూపాయల జీతం మీద పనిచేశాడు. ఆయుర్వేద వైద్యము పట్ల ఉన్న ఆసక్తితో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్య నిపుణులు ఆచంట లక్ష్మీపతి గారి వద్ద ఆయుర్వేదము నేర్చుకున్నాడు. వైద్య పరిశోధనలకు విదేశాలకు వెళ్ళటానికి మల్లాది సత్యలింగము నాయకర్ గారి చారిటీస్ ఇతర మిత్రుల ఆర్థిక సహాయముతో ఇంగ్లాండ్ లోని లండన్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసన్ చేరి మెడిసన్ డిగ్రీ పొందారు. ఆ సమయములోనే డాక్టర్ రిచర్డ్ స్ట్రాంగ్ పరిచయము అవటం వల్ల ఆయన సుబ్బారావు గారి ప్రతిభ గుర్తించి అమెరికాలో పరిశోధనలు నిర్వహించటానికి ఆహ్వానించాడు. అమెరికాలో చిన్న చితక ఉద్యోగాలు చేస్తూ తన పరిశోధనలను కొనసాగించాడు ఆయన . తానెప్పుడూ డబ్బు సంపాదనాకు పరిశోధనలు చేయలేదని ఆయన అనేవారు. ఎప్పుడు ఏదో సాధించాలి అన్న తపనతో వైద్య పరిశోధనలు చేస్తుండేవాడు. ఆయన పరిశోధనల ఫలితమ - లెడర్లీ ప్రయోగశాలలో వైద్యబృందం నాయకులుగా ఫోలిక్ ఆమ్లం నిజస్వరూపాన్ని కనుగొనటము. అందులోని బంగారు వన్నె భస్మం స్ప్రూ వ్యాధి, మక్రోసైటిక్ అనీమియా అను రక్తహీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు అసమానమైన, అద్భుతమైన మందుగా నిర్ణయింపబడింది. క్షయరోగ నివారణియగు ఐసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొన్నాడు. బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మున్నగు వ్యాధులకు పూర్తిగా నిర్మూలింపగల మందులను కనుగొన్నాడు. మాతృ దేశము వచ్చి తన పరిశోధనలను కొనసాగిద్దామనుకుంటే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వము కలకత్తాలోని అఖిల భారత వైద్య సంస్థలో పరిశోధనలకు అవకాశము లేని ఉద్యోగాన్ని ఇస్తామనటంతో ఆయన ఆ ఉద్దేశ్యము మానుకొని తన పరిశోధనలను విదేశాలలోని కొనసాగించారు. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ నుండి డిప్లొమా పొందిన తర్వాత, హార్వర్డ్ లో తనకు ఆచార్య పదవి తిరస్కరించడం వలన ఇతను లెడర్లీ ప్రయోగశాలలో చేరాడు. సుబ్బారావు పర్యవేక్షణలో బెంజమిన్ డుగ్గర్ 1945లో ప్రపంచంలోనే మొట్టమొదటి టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్ ఆరియోమైసిన్‌ను కనుగొన్నాడు. సుబ్బారావు సహచరుడు 1988లో గెట్రూడ్ ఎలియాన్‌తో కలిసి వైద్య శాస్త్ర నోబెల్ బహుమతి పంచుకొన్న జార్జ్ హిచ్చింగ్స్ మాట్లాడుతు "ఫిస్క్, అసూయతో సుబ్బారావు పరిశోధనలను వెలుగు చూడనీయక

పోవడం వలన సుబ్బారావు కనుగొనిన కొన్ని న్యూక్లియోటైడ్లను అనేక సంవత్సరాల తర్వాత ఇతర పరిశోధకులచే తిరిగి కనుగొనవలసి వచ్చింది అని చెప్పాడు. ఆ విధముగా సుబ్బారావు నోబెల్ బహుమతి వచ్చే అవకాశము చేజారిపోయింది. కొత్తగా కనుగొనిన ఒక శిలీంద్రం (ఫంగస్) నకు ఇతని గౌరవార్ధం సుబ్బరోమైసిస్ స్ప్లెండెన్స్ అని నామకరణం చేశారు. 1947లో అమెరికా పౌరసత్వానికి అర్హత పొందినా సుబ్బారావు తన జీవితాంతం భారతీయ పౌరునిగానే మిగిలిపోయాడు. తన జీవితకాలం మొత్తం వైద్య శాస్త్ర పరిశోధనకు అంకితం చేశాడు. సుబ్బారావు గారు 1948, ఆగస్టు 8న కరోనరి త్రాంబసిస్ అనే వ్యాధితో న్యూయార్క్ లో తుది శ్వాస విడిచారు. మన దేశములో ముఖ్యముగా తెలుగునాట ఆయన పేరుతో ఏమి స్మారక చిహ్నాలు లేకపోయినప్పటికీ సుబ్బారావు గారి జ్ఞాపకార్థము న్యూయార్క్ లోని ప్రముఖ ఔషదాల తయారీ సంస్థ తమ పరిశోధన శాలకు డాక్టర్ వై సుబ్బారావు మెమోరియల్ లేబొరేటరీస్ అని పేరు పెట్టి గౌరవించారు. అంతే కాకుండా ఆ పరిశోధన కేంద్రము ముఖద్వారం వద్ద గల కాంస్య ఫలకంపై ఆయన చిత్రము క్రింద "యల్లాప్రగడ సుబ్బారావు – 1886–1948 పరిశోధకులు, విద్యావేత్త, తత్వవేత్త, దయామయుడు.  లెడర్లీ పరిశోధనా సంస్థ డైరెక్టర్. " అన్న వాక్యాలు అతని జ్ఞాపకార్థం ఉంచింది. అంతే కాకుండా బొంబాయిలో బల్సార్ లోని తమ ప్రయోగ శాలకు ఆయన పేరు పెట్టి ఆయన పట్ల వారికున్న గౌరవాన్ని తెలియజేసారు. ఆ విధముగా తన జీవితకాలాన్ని మొత్తము యావత్ మానవాళి ఉద్ధరణకు పాటుపడుతూ నిస్వార్థముగా నిరాడంబరంగా కాలము గడిపిన ప్రముఖ వైద్య శాస్త్రవేత్త యల్లాప్రగడ సుబ్బారావు గారు మన తెలుగు వారు కావడం మనకు  గర్వకారణం.

**2.డాక్టర్ యలవర్తి నాయుడమ్మ గారు** (10 సెప్టెంబర్ 1922– 23 జూన్, 1985):–:– చర్మ పరిశోధనలలో విశేష కృషి చేసిన మేధావి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రసాయన శాస్త్రవేత్త, ప్రముఖ విద్యావేత్త యలవర్తి నాయుడమ్మ.  అమెరికా లోని చర్మ పరిశుభ్రం చేసే పరిశ్రమలో అఖండ పరిశోధనలు చేసి, అద్భుత విజయాలను సాధించారు 1943–45 నడుమ కాలంలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ' (మద్రాసు)లో శాస్త్రవేత్తగా చేసిన పరిశోధనలు మేళవించగా, అమెరికా లో చేసిన పరిశోధనా కృషి ఫలవంతమైనది.  తిరిగి మాతృదేశానికి వచ్చి, 1951 లో సెంట్రల్ లెదర్ రీసెర్చ్ యూనివర్సిటీలో శాస్త్రవేత్తగా చేరారు.  ఎన్నో నూతన లాభదాయక ప్రణాళికలను రూపొందించి చర్మకార పరిశ్రమను అభివృద్ధి చేశారు.  కేంద్ర చర్మ పరిశోధనా సంస్థనూ సాటిలేని పరిశోధనా సంస్థగా రూపొందించారు.  ఈ సంస్థ జాతీయ స్థాయికి ఎదిగి పారిశ్రామిక అభివృద్ధి లోనూ, గ్రామీణ అభివృద్ధిలోనూ గణనీయ మైన పాత్ర పోషించింది.  1956లో అదే సంస్థకు డైరక్టర్ గా పదోన్నతి పొందారు.  గుంటూరు జిల్లా యలవర్రు గ్రామములో ఒక సామాన్య రైతు కుటుంబంలో సెప్టెంబరు 10, 1922 న పుట్టి పెరిగి శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకొని మన దేశానికి ఖ్యాతిని ఆర్జించి పెట్టిన ప్రొఫెసర్ నాయుడమ్మ పలు ప్రతిష్ఠాత్మక హోదాలను అందుకున్నారు. గ్రామ పాఠశాలలో ప్రాథమిక విద్య అభ్యసించిన పిమ్మట గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు.  1943 లో కాశీ హిందూ విశ్వవిద్యాలయము లో రసాయన టెక్నాలజీలో ఉన్నత విద్యనభ్యసించి, మద్రాసు చర్మ టెక్నాలజీ సంస్థలో ప్రత్యేక విద్య అభ్యసించి, అదే సంస్థలో అంచెలంచెలుగా ఎదిగి డైరెక్టరు అయ్యాడు. 1958 నుండి 1971 వరకు సుదీర్ఘకాలము ఆయన డైరెక్టరుగా ఉన్నాడు.  తన ఆధ్వర్యములో చర్మపరిశోధనా సంస్థను అంతర్జాతీయ స్థాయికి ఆయన తీసుకువెళ్ళాడు. అమెరికా లోని లీ హై యూనివర్సిటీలో అంతర్జాతీయ చర్మ శుద్ధి అంశం మీద ఆయన డాక్టరేట్ (పి. హెచ్ . డి) డిగ్రీ పొందారు. "జన్మచేత రైతును, వృత్తిచేత అస్పృశ్యుడిని" అని తమ చర్మ శాస్త్ర సాంకేతిక పరిశోధనా వృత్తిని గురించి

అప్పుడప్పుడు చమత్కరించేవారు. ఈయన పరిశోధనా కృషి ఫలితంగా మన దేశపు చర్మ తయారీ వస్తువులు అనేక వాటికి విదేశాలలో విశేషమైన ఆదరణ, గిరాకీ ఏర్పడ్డాయి. అంతేకాదు విజ్ఞాన వినిమయ కృషిలో అలీన దేశాలకు, ఇతర దేశాలకూ మధ్య రమణీయ సేతువుగా రూపొందారు. ప్రారంభం నుంచి మద్రాసు సి. ఆర్ ఆర్. ఐలో సన్నిహిత సంబంధాలు పెంచుకున్నారు. దాని అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారు. సంస్థ లోని వివిధ ప్రయోగ శాలలకు నూతన రూపు రేఖలు దిద్దారు. నూతన లాబరేటరీలను ప్రణాళికలను వేసి, డిజైన్ రూపకల్పన చేసి, నాయుడమ్మ స్థాపించజేశారు. అత్యాధునిక శైలిలో తోళ్ళ పదునుకు, శుద్ధికి పైలట్ ప్లాంట్ లను దేశ స్థాయిలో తొలిసాగిగా నెలకొల్పడానికి నాయుడమ్మ దోహదపడ్డారు. లెదర్ సైన్స్ మాసపత్రికకు చాలాకాలం సంపాదకులుగా ఉన్నారు.





నాయుడమ్మ ఖనిజాలు, మొక్కలు, ఆల్డిహైడ్స్ మొదలైన వాటి కలయిక నిర్మాణ శైలి రంగాలలో కూడా విశేష పరిశోధనలు చేశారు. ఇవన్నీ తోళ్ళు పదును చేసే వినూత్న ఏజంట్స్ గా వివరించి, అంతర్జాతీయ గుర్తింపును పొందారు. ఈయన 1975 లో ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియన్ స్టాండర్డ్ ఇన్స్టిట్యూట్ సంస్థల ఫెలోషిప్ లను అందుకుని పరిశోధనలలో అగ్రగామిగా భాసిల్లారు. దేశ, విదేశ ప్రఖ్యాత సంస్థలలో గౌరవ సభ్యత్వాన్ని అందుకున్నారు. అమెరికన్ లెదర్ కెమిస్ట్స్ అసోషియేషన్, ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ లెదర్ ట్రేడ్ కెమిస్ట్స్, సొసైటీ ఆఫ్ లెదర్ ట్రేడ్ కెమిస్ట్స్ (బ్రిటన్) సంస్థలలో ఆయన గౌరవ సభ్యులుగా ఉన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమిస్ట్స్, అసోషియేషన్ ఆఫ్ లెదర్ కెమిస్ట్స్ మొదలగు ప్రసిద్ధి చెందిన సంస్థలకు ఆయన అధ్యక్షులుగా వ్యవహరించారు. ఇంతటి ఘనతరమైన హోదాలను నిర్వహించినప్పటికీ, సమావేశాలలో ఇతర సభలలో అపరిచితులతో సందర్భవశాత్తు "నా పేరు నాయుడమ్మ అంటారండీ" అని అతి సాధారణంగా తనను తాను పరిచయం చేసుకునేవారు. ఎంతటి వారినైనా

ఈయనలోని నిరాడంబరత్వం, నిశిత మేధస్సు, విషయ వివేచనానుభవం ఇట్టే ఆకట్టుకునేవి. "సామాన్య మానవుని కోసం విజ్ఞాన శాస్త్రం" అనే ఉత్తమ సదాశయాన్ని ఆచరణలోకి తెచ్చిన ఉదాత్తుడైన నాయుడమ్మ. గొప్ప వైజ్ఞానికుడు, విద్యావేత్త, చదువులు ముగించుకొని ఉద్యోగాలలో ప్రవేశించిన తర్వాత కాస్త మంచి జీతమే వస్తుందనుకోగానే, సంవత్సరములో ఒక నెలజీతం అందుబాటులో ఉన్న పేద విద్యార్థులకు కేటాయించారు. ఈ సహాయమును దానంగా పరిగణించనూ లేదు. తాను సహకరిస్తున్నట్లుగా అన్యులెవరికీ తెలియకుండా గుప్తంగా ఆయన అందిస్తూ వచ్చారు. ఇంతటి ఉదార మనస్తత్వం వ్యక్తిగత జీవితంలో దెబ్బతిన్నట్లుగా ఆరోపణలు లేకపోలేదు. ఇంగ్లీషు భాషను రమణీయంగా, తెలుగును మరింత తియ్యదనంతో మాట్లాడేవారు. పరిశోధనలు, ఉద్యోగాలకు సంబంధించిన తమ అనుభవాలను సన్నిహితులకు వివరించడంలో కూడా వైజ్ఞానిక సరళిని అనుసరించేవారు. ఈయనతో ఒకసారి సంభాషనలు జరిపినవారు కూడా తమ జీవితంలో ఒక మధుర స్మృతిగా, చిరకాల స్మరణీయ సంఘటనగా మరచిపోలేదు. ఈయన లోని నిశిత మేధా శక్తిని, నిరాడంబరతను గుర్తించిన నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నాయుడమ్మ ను రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుగా నియమించి గౌరవించారు. ఆ తర్వాత గద్దె నెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా నాయుడమ్మ ను గౌరవ పదవిలో కొనసాగిస్తూ ఈయన పరిణతను, సుదీర్ఘ అనుభవసారాన్ని వినియోగించుకున్నారు. తమిళనాడు ప్రభుత్వానికి కూడా నాయుడమ్మ గౌరవ సలహాదారుగా ఉన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా, సైన్స్, టెక్నాలజీలను ఉపయోగించి, వెనుక బాటుతనాన్ని (ఆర్థికంగా) రూపుమాపేందుకు వెనుకబడిన జిల్లాల (కరీంనగర్ జిల్లా) దత్తత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అనూహ్యంగా సత్ఫలితాలను సాధించాడు. ఈ కార్యశీలి పలు విశిష్ట గౌరవాలు అందుకున్నారు. ఐరాస సలహాదారుడిగా సుడాన్, సోమాలియా, నైజీరియా, టర్కీ, ఇరాన్ వంటి పలు ఆఫ్రికా దేశాలలో తోళ్ళ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడిన నాయుడమ్మ శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకుని దేశానికి, మరీ ముఖ్యంగా తెలుగు జాతికి ఎనలేని ఖ్యాతిని ఆర్జించి పెట్టారు. సామాన్యునికి విజ్ఞన శాస్త్ర ఫలితాలు అందించాలని కృషి చేసిన ప్రముఖ శాస్త్రవేత్త ఈయన. 1980లో అభివృద్ధి చెందే దేశాలలో సైన్సు అండ్ టెక్నలాజి కమిటీ అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. ఆసియా ఖండపు అసోషియేషన్ ఫర్ సైన్సు కో ఆపరేషన్ సంస్థ వ్యవస్థాపక సభ్యులలో నాయుడమ్మ ఒకరు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (న్యూఢిల్లీ) సంస్థకు డైరక్టరు జనరల్ (1971-77) గా ఉన్నారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (న్యూఢిల్లీ) కి వైస్ ఛాన్సలర్ (1981) గా ఉన్న మొదటి తెలుగు వ్యక్తి. మద్రాసు యూనివర్సిటీకి గౌరవాచార్యులుగా సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (మద్రాసు) కు డిస్టింగ్విష్ శాస్త్రవేత్తగా (1977) గా పలు సంస్థలలో వివిధ బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారు. ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయానికి వైస్-ఛాన్సలరుగా (1981-1982), భారత శాస్త్ర సాంకేతిక పరిశోధనా సంస్థకు డైరెక్టరు జనరల్ గా పనిచేసి పేరుప్రఖ్యాతులు పొందాడు. 1965 లో ఎం. ఎస్. యూనివర్సిటీ (వడోదర) వారు డాక్టర్ కె. జి. నాయక్ గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. 1971 లో భారత ప్రభుత్వము నుండి పద్మశ్రీ పురస్కారం, రాజలక్ష్మీ సంస్థనుండి శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం పొందాడు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ శాస్త్ర సంస్థలలో సభ్యులుగా ఉన్నాడు. 1985 జూన్ 23 న మాంట్రియల్లో జరిగిన ఒక సదస్సులో పాల్గొని స్వదేశం రావడానికి 329 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా ఫ్లైట్ 'కనిష్క' 182 ఎక్కాడు. ఐర్లాండ్‌కు దక్షిణంగా ఉన్న అట్లాంటిక్ మహాసముద్రంలోని జలాలపై ఉన్న ఆయన ప్రయాణిస్తున్న ఆ విమానం ఉన్న సమయంలో ఖలిస్థాన్ సిక్కు తీవ్రవాద బృందం ఆ విమానంలో ఉంచిన బాంబు పేలి 'కనిష్క' అట్లాంటిక్ మహాసముద్రంలో కూలిపోయింది. ఆయన

మరణానంతరము ఆయన పేరుమీద ఎన్నో కార్యక్రమాలు, సత్కారాలు జరిగినాయి. అంధ్ర ప్రదేశ్ సైన్స్ అకాడమీ అధ్వర్యంలో జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థలో 2006, జూన్ 23 వ తేదీన (హైదరాబాద్) ప్రొఫెసర్ నాయుడమ్మ స్మారక సదస్సు జరిగింది. అందులో శాస్త్ర రంగంలో విశేష కృషివలులు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ మాజీ సంచాలకులు డాక్టర్ జి. త్యాగరాజన్ కు నాయుడమ్మ స్మారక బంగారు పతకాన్ని బహూకరించారు. 1986 లో ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. వై నాయుడమ్మ సంస్మరణార్థం స్థాపించిన అవార్డును సైన్స్, టెక్నాలజీ, రంగాలలో అపూర్వ ప్రతిభను చూపిన వారికి ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. ఈ అవార్డ్ పొందిన ప్రముఖులు టి. రామస్వామి, ఎ శివతాను పిళ్ళై, నోరి దత్తాత్రేయుడు, శామ్ పిట్రోడా, జి. మాధవన్ నయర్, కోట హరినారాయణ, వి. కె. ఆత్రె, ఆర్. చిదంబరం, ఆర్. ఎ. మశేల్కర్ జె. ఎస్. బజాజ్, కె. కస్తూరి రంగన్, వెర్ఘీస్ కురిఎన్, ఎస్. జెడ్. ఖసిం, ఎం. జి. కె. మీనన్, ఎం. ఎస్. స్వామినాథన్ వి. కె. సరస్వత్ (2009) తదితరులు. 2019 కి గానూ ఈ పురస్కారం కి త్రిపురనేని హనుమాన్ చౌదరి ని ఎంపిక చేశారు. బహుశా నాయుడమ్మ పొందిన అంత జనాదరణ గౌరవాన్ని మరె ఇతర శాస్త్రవేత్త పొందలేదని చెప్పవచ్చు భారతదేశములోనే కాదు విదేశాల్లో కూడా ఎక్కడైతే లెదర్ పెద్ద పరిశ్రమగా ఉందొ ఆ దేశాల్లో ఆయన పేరు బాగా ప్రాచుర్యములో ఉండేది. నాయుడమ్మ సేవలను క్లుప్తముగా చెప్పాలంటే ఆయన CLRI అనే సంస్థ తోలు పరిశ్రమలో ఉండే గ్రామీణ ప్రజానికము వారి స్వంత సంస్థగా చెప్పుకొనే స్థాయికి తెచ్చాడు ఆయన భారతీయ లెదర్ ఇండస్ట్రీ(తోళ్ల పరిశ్రమ) గర్వించదగ్గ వ్యక్తి మరియు తోళ్ల పరిశ్రమకు ప్రతినిధిగా నిలిచాడు. తోళ్ల పరిశ్రమ గురించి చెప్పుకుంటే మొదటగా చెప్పుకొనే పేరు డాక్టర్ యలవర్తి నాయుడమ్మ గారు

**3.డాక్టర్ ఏ ఎస్ రావు** గా ప్రసిద్ధి చెందిన అయ్యగారి సాంబశివరావు గారు భారత్ దేశానికీ చెందిన ప్రముఖ అణుశాస్త్ర శాస్త్రవేత్త, హైదరాబాద్ లోని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ECIL) వ్యవస్థాపకుడు. ఈ సంస్థ ఆవిర్భావానికి డాక్టర్ ఏఎస్‌రావు గారి కృషి మరవలేనిది. ఎ. యస్. రావు సెప్టెంబర్ 20, 1914 న పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో వెంకటాచలం సుందరమ్మ దంపతులకు జన్మించాడు. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం నుండి విజ్ఞానశాస్త్రంలో మాస్టరు డిగ్రీ అందుకొని అక్కడే అధ్యాపకునిగా ఆరు సంవత్సరాల పాటు పరిశోధనలు చేశాడు. 1946లో సాంబశివరావు స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ చేయటానికి అప్పటి వైస్ ఛాన్సలర్ అయినా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ప్రతిష్ఠాత్మక టాటా ఉపకార వేతనాలకు ఎంపిక చేశారు 1947లో స్టాన్‌ఫర్డ్ నుండి ఇంజనీరింగు పట్టాపుచ్చుకొని భారతదేశము తిరిగివచ్చిన తర్వాత భారతదేశ అణుశక్తి విభాగములో అణు శాస్త్రవేత్తగా చేరాడు. అక్కడ హోమీ బాబా వంటి ప్రముఖులతో కలసి పనిచేశాడు రావు గారు భారతదేశము తరుపున అనేక అంతార్జాతీయ సమావేశాలలో పాల్గొన్నారు. ఆయన పాల్గొన్న సమావేశాలలో ఐక్యరాజ్యసమితి వారు అణుశక్తిని శాంతి కోసము ఎలా వాడుకోవాలో అన్నఅంశముపై నిర్వహించిన సమావేశము కీలకమైనది. రావుగారు అనేక పేరెన్నిక గన్న సైంటిఫిక్ జర్నల్స్ ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగాను సలహాదారుడిగాను పని చేశారు . ఆవిధముగా అణుశాస్త్రవేత్తగా భారత దేశములోనే కాకుండా అంతార్జాతీయముగా గుర్తింపు పొందారు. ఆసియా ఖండంలోనే మొదటిసారిగా భారత్ రూపొందించిన అణు రియాక్టర్ అప్సరకు కంట్రోల్, మానిటరింగ్ పరికరాలను సమకూర్చారు. బార్క్‌లో ఎలక్ట్రానిక్స్ గ్రూప్‌కి డైరెక్టర్‌గా పనిచేసినపుడు డిజైన్, డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ అంశాల మీద పరిశోధనలు చేశారు. అప్పుడే స్వదేశీ

పరిజ్ఞానంతో డిఫెన్స్, అణుశక్తిరంగాలకు ఎలక్ట్రానిక్స్ వ్యాప్తి చేయాల్సిన అవశ్యకత ఏర్పడింది. రావు గారు హోమీ భాభా, విక్రం సారాభాయ్ లతో కలసి పనిచేశాడు.




అతడు భారతదేశంలో గల యువ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారనే పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించాడు. ఈ ముగ్గురు, మరికొంతమంది ప్రతిభావంతులలో ఒకరైన సూరి భగవంతం లతో కలసి ఒక ఎలక్ట్రానిక్స్ కమిటీ యేర్పాటు చేయబడింది. దీనిని "భాభా కమిటీ" అని అంటారు. ఇది పరిశ్రమల అభివృద్ధికి ఎలక్ట్రానిక్స్ అధ్యయనం భారతదేశంలో ఎలా ఉండాలో పరిపూర్ణ నివేదికను, సూచనలను అందజేసింది. భాభా కమిటీ నివేదిక భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల అభివృద్ధికి మొదటి నమూనా అయింది. ఇది రావుగారి నమ్మకానికి, ప్రయోగాత్మక అనుభవాలకు గుర్తుగా ఉంది. ఈ నివేదిక ఆధారముగా భారత ప్రభుత్వం స్వంతంగా ఇసిఐయల్ అనే సంస్థను 1967 ఏప్రిల్ 11 లో స్థాపించింది. దీనికి ఛైర్మన్ గా విక్రం సారాభాయ్, రావు మేనేజింగ్ డైరక్టర్ గా వ్యవహరించాడు. మొదటి పది సంవత్సరాలలో రావు ఇసిఐయల్ కు చుక్కానిగా ఉండి ఉత్పత్తి సామర్థ్యాన్ని, వ్యాపారాన్ని, సహాయాన్ని, ఉపాధి సామర్థ్యాన్ని విశేషంగా పెంచారు. ఈ సంస్థలో రావు అనుభవాల వలన భారత ప్రభుత్వం 1971 లో రావుగారిని ఎలక్ట్రానిక్స్ కమిషన్ లో ముఖ్య సభ్యునిగా నియమించింది. ఎ. ఎస్. రావు గారు స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించడంలో, భారత అణు రియాక్టర్లను నియంత్రించు వ్యవస్థలను అభివృద్ధిచేయుటకు కాస్మిక్ కిరణాలపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్త ఈయన ప్రసిద్ధ మానవతా వాది, సామ్యవాది. ఆయన మధ్య తరగతి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాడు. ఆయన కాలంలో

సామాన్య ప్రజలకు మరుగుదొడ్లు కట్టించుటకు విశేషకృషి చేయడం అతనికి ప్రజలపై ఉన్న అభిమానానికి గుర్తుగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్ లో ఈ. సి. ఐ. ఎల్ ఉద్యోగులు నివసించటానికి ఈసీఐఎల్ ఉద్యోగులు 1980లో సొసైటీని ఏర్పాటు చేసి సుమారు 120 ఎకరాల్లో ఏఎస్‌రావు పేర కాలనీ ఏర్పాటు చేశారు. దీనికి ఆయన పూర్తిగా సహకరించారు ఆ కాలనీకి ఆయన గౌరవార్థము ఎ. యస్. రావు నగర్ గా నామకరణం చేశారు. సాధారణ మధ్య తరగతి వాడి లాగా రావుగారు సిటీ బస్సు ఎక్కి ఏ ఎస్ రావు నగర్ కు టిక్కెట్ ఇవ్వండి అని టిక్కెట్ తీసుకొని ప్రయాణించే వారు. అది ఆయన వ్యక్తిత్వానికి సింప్లిసిటీకి ఉదాహరణ. ఒకసారి ఆయన ఇంటివద్ద స్నేహితుడితో మాట్లాడుతున్నప్పుడు ఒక లంబాడి స్త్రీ నెత్తి మీద చీపుర్ల కట్ట , చంకలో పసిపిల్లవాడిని పెట్టుకొని చీపుర్లు అమ్ముతుండటాన్ని చూసి రావు గారు పిలిచి మొత్తము ఆకట్ట కొన్నారుట. అది చుసిన ఆయన మిత్రుడు మీకు అన్ని చీపుర్లు ఎందుకండీ అని అడిగాడట. అప్పుడు రావుగారు ఆ పిల్లవాడి తల్లి ఎండలో ఆ చీపుర్లు అమ్ము కోవటానికి ఎంతసేపు తిరుగుతుంది ఆ చీపుర్లు అమ్ముడవుతే ఇంటికి వెళ్తుంది అని అన్నారుట. అది ఆయన కు పేదల పట్ల ఉన్న సానుభూతికి నిదర్శనము. ఇలాంటివి ఆయనతో పనిచేసిన సహచరులు చెపుతుంటారు. ఆయన నిజాయితీకి ఒక చిన్న ఉదాహరణ.. రావు గారి కొడుకు కూడా ఇ సి ఐ ఎల్ ఉద్యోగి ఆతను విధి నిర్వహణలో సరిగా లేకపోవటంతో అతని పై అధికారి రావు గారితో సంశయిస్తూ ఆ విషయము చెప్పాడట. రావుగారు ఇంకా ఎవరైనా ఉద్యోగి అలా చేస్తే మీరు ఏ రకమైన చర్య తీసుకుంటారో అలాంటి చర్య తీసుకోండి అని చెప్పారుట. ఆయన అందుకున్న పురస్కారాల విషయానికి వస్తే 1960లో పద్మశ్రీ , 1965 లో శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు, 1969 లో ఆంధ్ర యూనివర్సిటీ వారి డాక్టరేట్, 1972 లో పద్మభూషణ్ , 1989లో నాయుడమ్మ మెమోరియల్ అవార్డు లాంటి వి చాలా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసి భారత దేశ ఖ్యాతిని పెంపొందించిన వ్యక్తి. ఏ ఎస్ రావు గారు అక్టోబర్ 31, 2003 న 89 ఏళ్ల వయస్సులో మరణించాడు. ఆయన మరణించినా ఆయన స్థాపించిన ఇ సి ఐ ఎల్ , ఆయన పేరుతో వెలసిన ఏఎస్ రావు నగర్ కాలనీ ఆయన పేరును ఆయన కీర్తిని శాశ్వతముగా తెలుగువారి మనస్సుల్లో శాశ్వతముగా నిలిచిపోయేటట్లు చేస్తాయి. ఆయన జయంతి సందర్భంగా ఈసీఐఎల్ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు, ఈసీఈసీహెచ్‌సీ సొసైటీ లిమిటెడ్, ఏఎస్ రావు కాలనీ సంక్షేమ సంఘం, ఈసీఓఏ, ఈసీఐఎల్ కార్మిక సంఘం తదితర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏటా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఏఎస్‌రావు అవార్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏటా డిసెంబరులో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఆయన శత జయంతి సందర్భంగా భారత తపాల శాఖ వారు ఒక ప్రత్యేక తపాల కవర్ ను నవంబర్ 11, 2014 న విడుదల చేశారు.

.

# ఆధ్యాత్మికం 1 – ఓం! నమో వేంకటేశాయనమః

వేం★కుభే★రాణి



ఓం! నమో వేంకటేశాయనమః

తీర్చును లక్ష్మిదేవియై నీవిచ్చిన

అభయముల వరములెన్నెన్నో

సిరులకు యజమానురాలైనను

సేవలు చేయ వచ్చెను నీకై స్వామి

పంచభక్ష్య పరమాన్నాలు చేయించి

తెచ్చెను కదా ధద్యోజనములెన్నో

తీసివేయు కరివేపాకుకై ఏల రభస

స్వామి శాంతచిత్తుడై చేరుమయ్య

ఓం! నమో వేంకటేశాయనమః

( రచయిత – కె.ఈ వెంకటేష్ ; కలం – వేం★కుభే★రాణి )

# ఆధ్యాత్మికం 2 – కోద్దై కల్యాణము

..డా. దేవులపల్లి పద్మజ



విల్లుపుత్తూరు గ్రామంలో గోదాదేవి శ్రీ భట్టనాథుడను విష్ణుభక్తునకు పూలవనంలో లభించిన కుమార్తె. భట్టనాథుడు విష్ణువును చిత్తమునందు ధరింపచేసుకొన్నవాడు కనుక ఆయనను విష్ణుచిత్తుడని పిలిచేవారు. అతనికి లభించిన బాలికకు కోద్దై, గోదా అని నామకరణం చేసి, భార్యాభర్తలు అల్లారుముద్దుగా పెంచుకున్నారు. విష్ణుచిత్తుడు నిత్యము విష్ణు దేవాలయమునకు పూలను భగవత్ కైంకర్యమునకు తీసుకొని వెళ్ళి సేవించుకునేవాడు. అతను సిద్ధం చేసుకున్న పూవులను, పూమాలలను ముందుగా అతని కుమార్తె గోదా అలంకరించుకుని తిరిగి తండ్రి దేవాలయమును

వెళ్ళు సమయంలో యధాస్థానంలో ఉంచేది. ప్రతీ రోజూ గోదాదేవి ధరించిన మాలలే స్వామికి అలంకరణ చేయడం జరుగుతోంది. ఒక రోజు విష్ణుచిత్తుడు పూవుల మధ్య ఒక కేశమును గమనించి, దానిని స్వామికి అలంకరించకుండా వెనుదిరిగెను. తరువాత విషయము తెలుసుకుని, స్వామికి తన కుమార్తె ద్వారా జరిగిన అపచారమును గ్రహించి విచారిస్తాడు. తన కుమార్తె చేసిన అపచారమును మన్నించమని కోరుతాడు. స్వామి వారు స్వప్నమందు విష్ణుచిత్తునకు సాక్షాత్కరించి గోదా చేసిన అపరాధమేమియు లేదని, ఆమె ధరించిన మాలలే తనకు సమర్పించమని తెలియచేస్తారు. ఆ తరువాత గోదాదేవి ధరించిన మాలలే స్వామికి సమర్పిస్తాడు.

తన మనోరధము నెరవేరుటకు పూర్వము గోపికలొనర్చిన శ్రీవ్రతమును గోదా కూడా చేయ సంకల్పించెను. కేవలము తన శుభము, తన క్షేమము అనే ఆలోచన కాకుండా సమాజ హితాన్ని కోరడమే శుభ కామన. అదే గోదా తలపెట్టినది. యుక్తవయస్సు వచ్చిన గోదాదేవి తన చెలికత్తెలతో కలసి శ్రీవ్రతమనెడు ధనుర్మాస వ్రతమును చేపట్టి, ముప్పై పాశురాలు గానం చేసి భక్తి శ్రద్ధలతో తిరుప్పావై పూర్తి చేసినది.తిరుప్పావై విష్ణువును కీర్తిస్తూ, గోదాదేవి మూలద్రావిడంలో గానం చేసిన ముప్పై పాశురాల గీతమాలిక. ఇవి పన్నిధాళ్వారుల రచించిన నాలాయిర దివ్య ప్రభంధంలో ఒక ముఖ్య భాగం. తమిళ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నది.మొదటి అయిదు పాశురాలు, తిరుప్పావై యొక్క ముఖ్య ఉద్దేశ్యము తెలియచేస్తాయి. చిత్తశుద్ధితో ప్రార్థిస్తే వానలు కురిసి, పంటలు పండి సుభిక్షంగా ఉంటుంది. శ్రీకృష్ణుని పూవులతో పూజిస్తే పాపాలు నశిస్తాయి.తరువాత పది పాశురాలలో గోదాదేవి చెలికత్తెలతో కలసి ప్రకృతి అందాలను వర్ణించే అంశాలు. చెలికత్తెలను నిదుర లేపుతూ కృష్ణుని స్తుతిస్తూ పాడు పాశురగానం. తరువాత ఐదు పాశురాలు గోదాదేవి చెలికత్తెలతో కలసి చేసే దేవాలయ సందర్శన, భగవంతుని మేల్కొలుపుట ఉంటుంది. తరువాత తొమ్మిది పాశురాలు భగవద్విలాసాన్ని వర్ణిస్తాయి. చివరి పాశురంలో గోదాదేవి తాను విష్ణుచిత్తుని కుమార్తెనని, ఈ మూడు పదుల పాశురాలు తాను రచించి పాడినవని, ఎవరైతే వీటిని భక్తితో గానం చేస్తారో వారికి భగవత్కృప తప్పక కలుగునని ఉద్ఘాటిస్తుంది.

అ తరువాత భూదేవి అవతారమైన గోదాదేవి, రంగనాథుని వివాహం చేసుకొనుటకు సుముఖత వ్యక్తం చేయగా, స్వామివారి ఆదేశానుసారం మానవకాంతైన గోదాదేవిని, విగ్రహరూపంలో వున్న విష్ణుమూర్తి రంగనాథునితో వివాహం

జరిపించాడు విష్ణుచిత్తుడు. వివాహం జరిపించుకున్న గోదాదేవి రంగనాథునిలో లీనమవ్వటం చూసి విచారిస్తున్న విష్ణుచిత్తునకు జ్ఞానోపదేశం చేసి మాయనుండి ముక్తిని స్వామివారు ప్రసాదిస్తారు. వ్రతఫలముగా గోదాదేవి భోగిరోజు సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజున వైభవముగా రంగనాథునితో కల్యాణము జరిగెను. ఆనాటితో తిరుప్పావై ముప్పై పాశుర గానము పూర్తికాబడెను.

గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై నేటికి మన దేవాలయాలలో ధనుర్మాసం సూర్యుడు ధనుస్సురాశిలో ప్రవేశించినప్పటి నుండి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించేంతవరకు సుమారు 30 రోజులు జరుపుతున్నారు. ఈ వ్రతము చేసిన కన్యలు మన హైందవ సంప్రదాయం పద్ధతిలో వరునితో పాణిగ్రహణం పొందవచ్చును. గోదాదేవి నిత్యం తాను ధరించిన మాల స్వామికి ధరింపచేసేది కనుక ఆముక్తమాల్యద కూడా పిలువబడుతోంది.నామాంతరము కోదై, చూడిక్కొడుత్త నాచ్చియారు, ఆండాళ్, ఆముక్త మాల్యద. ఈమె జన్మస్థలం శ్రీరంగం. ఆమె నల సంవత్సరం, కర్కాటక మాసం, పుబ్బా నక్షత్రము, ఆషాడ శుద్ధ చతుర్దశి రోజు సుమారు శ్రీ.శ. 776 భూదేవి అంశతో జన్మించినదని అంచనా.

భోగి పండుగను పురస్కరించుకొని శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి గోదాదేవి కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది కాబట్టి ఈ సందర్భంగా పాఠకులకు కోదై కల్యాణము వ్యాసం అందించడం జరిగింది.

**శుభం భూయాత్**

OOO

# మన సంస్కృతి సాహిత్యం

.. విశాలాక్షి దామరాజు

ప్రపంచంలో ఏ జాతికి ఏ దేశానికి లేని సంస్కృతి సాహిత్యం భారత దేశానికి ఉన్నాయి అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.
అతి ప్రాచీన కాలంనుండే భారతీయులకు సంస్కృతీ సాహిత్యాలపై మంచి పట్టు పేరూ ఉన్నాయి...

అట్టి స్థితిని సాధించి అత్యున్నతమైనటువంటి సంస్కృతిని చాటి చెప్పి మహోన్నతమైన స్థానాన్ని పొంది ఆదర్శప్రాయమైన అనుసరణీయమైన ప్రసిద్ధిగాంచారు భారతీయులు.

. భారతీయ సంస్కృతి సాహిత్యం.వేదములు వేదాంగములు పురాణములు ప్రాచీన పట్టణములు, ప్రాచీనకట్టడములు ,దేవాలయములు ,బౌద్ధారామములు ,స్థూపములు, చైతన్యవిహారములు, నదీనదములు ,ఉత్తుంగ శిఖరములు,నదీ తీరములు,తీర భూములు,ఆచార వ్యవహారములు, ఇలా మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్తూ నాటికీ నేటికీట్ జీవనాధారమై ప్రాణాధారమై ఫరిడవిల్లుతున్నవి,

ఆదిమ మానవుని నుండి ఆధునిక మానవుని వరకు ఎదిగిన మన ప్రస్థానంలో, నేటికీ హైందవ ధర్మం, అనేకులకు మార్గదర్శకమై ప్రాచీనమైవెల్గొందతోంది .. మన వేదములను ప్రామాణికంగా తీసుకుని పరిశోధించే పవిత్రమైన స్థానములో నిలబెట్టాయి మన సంస్కృతీ సాహిత్యం..

"వేదము ఈశ్వర ప్రణీతమైన సాహిత్యమని,సృష్ట్యాది నుండి ఇది ఉదయించెనని స్వామిదయానందఅభిప్రాయము" వేదకాలం నాటి మన సంస్కృతి సాహిత్యంమన జ్ఞాన సంపద...మనవలె ధర్మాచరణకు సాహిత్యం ఆచరణీయమని భావించిన దేశం ప్రపంచంలోనే వేరొకటి లేదనడం అతిశయోక్తి కాదు .

నేడు అనేక పాశ్చాత్య దేశాలలోని విశ్వవిద్యాలయాలు సంస్కృత భాషను ఆదరిస్తూ ఒక శాఖను ఏర్పాటు చేసి మన ప్రాచీన సాహిత్యాన్ని, వేద వేదాంగాలను అధ్యయనం చేస్తున్నారంటే మన వేదాలకు ఎంత ప్రాముఖ్యతఉందో అర్థమవుతుంది..
ఈనాడు మానవులు సాధించామనుకుంటున్న ప్రగతికీ, కన పెట్టిన ప్రతి వస్తువుకు మూలభీజాలు ,ఆనాటి వేద వేదాంగాలలో పురాణాలలో, ఉపనిషత్తులు దాగి ఉన్నాయి . అందుకే పాశ్చాత్యులు పరిశోధనలు చేస్తున్నారు. సత్ఫలితాలు సాధిస్తున్నారు .అనేక అస్త్రశస్త్రాలు విమానాలు యుద్ధనౌకలు బహుళ అంతస్తుల భవనాలు,అంతరిక్ష ప్రయోగాలు ,విద్య వైద్య ,ఆహార విహారాలలో అద్భుతవిజయాలు ప్రతి ఒక్కటి ఆనాడు వారు ప్రయోగించిన తీరును ఆశ్చర్యంగా గమనిస్తున్నారు... నాడు మన పూర్వీకులు స్వశక్తితో సాధించిన ,దివ్య దృష్టి దూర దృష్టి మనం ఇంట్లో కూర్చుని నెట్లో చూస్తూ ఉన్నాంనేడు . వారు ఇంట్లో కూర్చుని దూరదృష్టితో దివ్యదృష్టితో జరిగేది జరగబోయేది ఈ ప్రపంచంలో ఎక్కడ ఏమి జరుగుతుంది అనేది దివ్యదృష్టితో చెప్పేవారు.

ఆ శరీర వాణి అని ఆకాశవాణి వినిపించేవారు.అంతర్జాలాన్ని ఋషులు మునులు ఉపయోగించారు. అగ్ని వాయువు పృథ్వి వంటి అస్త్రశస్త్రాలను ప్రయోగించారు. ఎన్నో అద్భుతాలను చేసి ప్రపంచమంతా భారతదేశం వైపు ఆశ్చర్యంగా చూసే అంతగా అభివృద్ధి చెందారు. "అన్నీ వేదాల్లోనే ఉన్నాయిష" అనే వెటకారం ప్రారంభమై మనలను మనం తక్కువ చేసుకొని మన సంస్కృతి సంప్రదాయాలను నిర్లక్ష్యం చేశాక, వాటిని దోచుకునో, దాచుకునో తీసుకొని వెళ్లిన విదేశీయులు వివిధ రకాల ప్రయోగాలు చేసి విజయాలు సాధిస్తున్నారు......

వ్యవసాయం ప్రధానమైనటువంటి దేశం భారతదేశం .వేద కాలము లో విగ్రహారాధన లేవట. గృహ యజమని ఒకవైపు తన విధులను నిర్వహిస్తూనే మరొకవైపు మిత్రులతో బంధుమిత్రులతో సుఖసంతోషాలు అనుభవించేవారు. వారి ముఖ్య వృత్తి వ్యవసాయం.అందరూ కష్టపడేవారు.కష్టమో సుఖమో అందరూ కలిసి అనుభవించేవారు. యవలు ,గోధుమలు ,మొదలైన పంటలు పండించేవారు దుంపలు కాయలు పండ్లు వంటి ప్రకృతి సిద్ధమైన ఆహారం

తీసుకునే వారు .ఆవు గుర్రము ఏనుగు మొదలగుజంతువులను మచ్చిక చేసుకొని పోషించు చుండెడివారు..
శృతి స్మృతి ధారణ గణనం తో విద్యలు సాగేవి . వేదం లో ఒక శక్తి క్షేత్ర పతిని గూర్చి గొప్పగా ప్రతిష్టించబడి ఉంటుంది వ్యవసాయం. దీనికితోడు కులవృత్తులు కుటీర పరిశ్రమలు గ్రామ సౌభాగ్యాన్ని శోభాయమానంగా చేసేవి.
వస్తు మార్పిడి వలన ఇచ్చిపుచ్చుకునే తత్వమ్ ఉండేది . మానవసంబంధాలను మరింత శోభాయమానం చేసేవి.
..తను నిజాయితీగా ఉండి అందరినీ మంచిగా చూడడంవలన , మానవ సంబంధాలు బలోపేతం అయ్యేవి.
గృహపరిశ్రమలు ఉండేవి . ఎవరికి కావలసిన వస్తువులను వారే తయారుచేసుకొనే వారు..వస్తుమార్పిడికే ప్రాధాన్యతఉండేది. నూలు వడికి దారం తీసి దుస్తులను తయారు చేసుకునేవారు.
ఎవరి కూడు గుడ్డ గూడు వారే నిర్మించుకునే వారు. ఎక్కువగా కుటుంబసభ్యులందరూ కలిసి తమకు కావాల్సిన వస్తువుల తయారీలో పాల్గొనేవారు...
"శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీక భారతదేశం"...
శిల్పాలు చెక్కుట, బంగారు ఆభరణములు చేయుట, అతి సన్నని మేలిరకం దుస్తులతతయారీ , సుందర సుకుమారమన చేతి పనులు హస్త కళాలు ఎంతో నైపుణ్యంఉట్టి పడుతూ ఉండేవి..
స్త్రీలు తమ చేతులలో చేతలలో రమంగవల్లులు తీర్చి దిద్దడాంతో ప్రారంభించి,రంగు రంగుల వస్తువులు బొమ్మలు అద్దకాలు , అల్లికలు కుట్లు కూర్పులలోఅద్భుత నైపూణ్యాలు చూపించేవారు
నాడు పనిని తపస్సుగా భావించేవారు .. శ్రద్ధ ఏకాగ్రతలతో ఏ పనినైనా మొదలు పెట్టి పూర్తి చేసేవారు.
క్రమశిక్షణ నిబద్ధత నిజాయితీ సౌజన్యం సహృదయత ధర్మాచరణ కార్యనిర్వహణలో సామర్థ్యం నియమాలుగా భావించి నిజాయితీగా పని చేసేవారు ,
పెద్దల ఎడ గౌరవ మర్యాదలు వినయం విజ్ఞత గలిగి కష్టించి పనిచేసే వారు.
పెద్దలు కూడాపిన్నలను ఆప్యాయత అభిమానం కలిగి చేరదీస్తూ, అనుభవంతో వారిని సక్రమమైన మార్గంలో నడుపుతూ మార్గదర్శకత్వం వహించే వారు .
అందువలన భారతీయులు నిరాడంబరులు నిజాయితీపరులు అనే పేరు వచ్చింది.
ధర్మాచరణ వలన ధర్మ భూమిగా, కర్మాచరణ వలన కర్మభూమిగా. సహనంతో శాంతియుత జీవనం తో జీవించడం వల్ల సహన భూమిగా. తపోనిష్టా గరిసష్టత వలన తపోభూమిగా ఆదరించడంవలన అన్నపూర్ణగా శ్రమయేవ జయతే అని నమ్మడం వలన రత్నగర్భ గా వేద భూమి గా విజ్ఞానఖని గా, ఆర్య భూమిగా ,ఆర్ష భూమిగా , వేదభూమిగా, విజ్ఞాన గనిగా వెల్గొందిందిమనదేశం ... పంచన చేరి వంచన చేసిన వారి దుర్మార్గాలను ధైర్యంగా ఎదిరించి , శాంతి సమరం చేసి, స్వరాజ్యాన్ని సాధించిన శౌర్య భూమి మనది .
,అన్యాయాలను ఎదుర్కొనే అసహాయశూరుల అద్భుత శౌర్యం వలన వీర భూమిగా భరతభూమి పేరుగాంచినది, మహోన్నతమైన భారతీయ సంస్కృతిని తెలుపు సాహిత్యమంతయు పూర్వము తాళపత్రములపై వ్రాసిభద్ర పరచారు. వారు వ్రాసినది కాల ప్రవాహంలో కొంత మత మార్పిడి వలన కొంత మారణకాండలలో కొంత, సాహిత్యం చాలా వరకూ నాశనమైనది..., విదేసశీయుల పాలనలు దండయాత్రల ఫలితంగా సంస్కృతి సర్వనాశనమైంది ..
సామాన్యంగా శాసనములు నాణెములు స్థూపములు రాజముద్ర లు సాంస్కృతిక ఇతిహాసములు సమకాలీన యాత్రా గ్రంథములు విదేశీ రాయబారుల చరిత్రకారుల నిర్ణయమునకు ఆధారములు లభించుచున్నవి.
ఆనాడు చైనా గ్రీకు అరబ్బు దేశములలో మన చరిత్రకారులు లేకపోవుట వారి వలే మన మన వారు మత ప్రచార విషయంలో సాంస్కృతిక వ్యాప్తి చేయుట లో ,భద్రపరచుటలో,సరైన శ్రద్ధ తీసుకొనక పోవుటవలన, ప్రభుత్వాల నిర్లక్ష్యంవలన ,ప్రజల ఉదాసీనత వలన సరైన చారిత్రక ఆధారములు లభించుట లేదు....

అందువలన భారత రామాయణాది గ్రంథముల కాల నిర్ణయము బహు కష్టతరముగా నున్నది ..
ప్రాచీన భారతీయ సంస్కృతి సంప్రదాయ సాహిత్య వైభవాలను చాటుటకు రామాయణ-భారతములు బహు గొప్ప సాధనములు అని .ఫ్రెంచి చరిత్రకారుడు మిర్చిలేట్ట్ 1814లో రామాయణాన్ని గూర్చి ఇలా గొప్పగా ప్రస్తావించారు.

"రామాయణంలో శాంతమే సామ్రాజ్యమును ఏలినది". కలహములలో కూడా అపారమైనవిజ్ఞత, మాధుర్యము, అనంతమైన సౌభ్రాతృత్వము కనిపిస్తాయి .ఈ భావమే ప్రజలలో పూర్తిగా నిండి పోయింది...
ఈ కావ్యంలో ఎక్కడ చూసినా అంతులేని ప్రేమ ,అనంతమైన కరుణరసం ,అపారమైన అనుభూతి ఉంటాయి.

భారతము భారతీయుల విజ్ఞాన సర్వస్వమని చెప్పవచ్చును. .ఆనాటి సాంఘిక ఆర్థిక రాజకీయ మత సాంస్కృతిక సాహిత్య సారస్వత చరిత్ర విజ్ఞాన కోశం..ఎంత గొప్ప గ్రంథం అంటే !
రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మారణహోమం ప్రపంచాన్ని మబ్బుల్లో కమ్మేసిన సమయంలో,
రష్యా పండితులు భారతమనును తమ భాషలోనికి అనువదించారుట.
.ప్రపంచంలో ఇంతటి బృహత్ గ్రంథాలు ఏ భాషలో గానీ ఏ దేశంలో గాని ,ప్రాచీన కాలంలోగాని, లేవని చరిత్రకారుల అభిప్రాయము.
మహాభారత గ్రంథంలో భావ రూప రచనాసౌందర్యం విశేషము.న్యాయము ధర్మము సత్యము .
ఈ మూడు గుణములు సర్వత్రా బంధుమిత్రుల మధ్య ఎప్పటికైనా ధర్మమే జయం , ధర్మమే శాశ్వతమని నీతి ప్రతిపాదించబడినది .
వేద కాలమున ఏకజాతిగా వర్ధిల్లిన మానవజాతి ,క్రమక్రమముగా స్వార్థంతో ,రాజకీయశక్తులతో, రాజ్య వ్యామోహం అధికార మదంతో పాలించు దురవస్థ కు చేరి వర్ణములు గా వర్గములుగా కులము మతము గా విడిపోయి ,భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగియున్న భూమిని కూడా ,చిన్నాభిన్నం చేసి , స్వరూప స్వభావాలు మార్చివేసింది..
మన జాతీయధర్మమునకు మతం లేదు. రక్తమునకు మనసు లేదు ఎముకలకు భేదభావం లేదు .
ఆత్మకుదావు లేదు .. జాతి అనునది వ్యవహార నిమిత్తము కల్పించబడినది అనేది శుక్లయజుర్వేదములో పై అర్థము గల శ్లోకములు ఉన్నవి..,

సత్య నిరూపణము చేయు భగవద్గీత వంటి ఆధ్యాత్మిక తత్వ శాస్త్రము, ఏ భాషలోనూ ఏదేశం లోనూ సైతం వెలువడే లేదంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుత మానవుని బుద్ధి సందిగ్ధావస్థలో తల్లడిల్లుతోంది.
తన విద్యుక్త ధర్మం విచ్ఛిన్నత నంది, మనసు అజ్ఞానంతో సందేహంతో నిండి ,వ్యాకులత చెందుతూ ఉండగా , అట్టి వాని అజ్ఞాన సందేహాలను వ్యాకులతను రూపుమాపి జ్ఞాన జ్యోతిని, రక్షణ, శిక్షణలను కలిగించినది భగవద్గీత రాజకీయంగా అనేక సందేహములతో కూడిన సమయమిది... కృష్ణ భగవానుని గీతా మహత్యం సమాధానాలు చెప్పినది. కేవలం పిరికితనమే అజ్ఞానం అని స్పష్టం గా ఇందులో తెలుస్తోంది..

నేడు ప్రపంచంలో మిక్కిలి అభివృద్ధి చెందిన రేఖా గణితము, బీజగణితము, వేదములను, దైవ పీఠములను తయారుచేయుటలో అత్యవసరంగా వాడినట్లు చరిత్ర చెబుతోంది ...
రేఖాగణితము. యజ్ఞయాగాది క్రతువులలో అత్యంత ఆవశ్యకము. వాటి యొక్క ఉపయోగం క్రీస్తు పూర్వము రెండవ శతాబ్దంలోనే కనుగొన్నారు.
క్రీస్తు పూర్వమే గణిత శాస్త్రంలో అనేక గ్రంథాలు వెలువడ్డాయి.. క్రీస్తు పూర్వము 5వ శతాబ్దంలో "ఆపస్తంబుడు. కాత్యాయనుడు", మున్నగువారు రేఖాగణితమును చక్కగా నిర్వహించివివరించారు ..
8వ శతాబ్దంలో "బౌధాయనుడు" గణితశాస్త్రంలో విశేష ప్రతిభ కనపరిచాడు. ..
ప్రసిద్ధ ఖగోళ జ్యోతిష్య శాస్త్రజ్ఞుడు" ఆర్యభట్టు " క్రీస్తుశకం 427 లో బీజగణితము ,జ్యోతిష్యం కలిపి 23 సంవత్సరముల వయస్సులో గ్రంథమును వ్రాసారు... మనకి ఇదే మొదటి గ్రంథము..

ఆయన తరువాత పేర్కొనదగిన వాడు క్రీస్తుశకము 522 లో భాస్కరుడు క్రీస్తుశకము 618 లో బ్రహ్మగుప్తుడు , క్రీస్తు శకము 1114 లో "రెండవ భాస్కరుడు "జ్యోతిష్యం ,బీజగణితము, వేరువేరుగా తెలియపరచారు..
అందులో లీలావతి గణితం ఆచరణలో ఉన్నది . నాడు భారతదేశములో నలందా తక్షశిల విశ్వవిద్యాలయాలలో ఎంతో మంది విదేశీయు విద్యలను అభ్యసిస్తే, మన గణిత శాస్త్ర ఆచార్యులు నాటి కేంద్రమైన, ఆనాటి బాగ్దాది పట్టణంలో

{భారతీయులు }తమతో అనేక జ్యోతిష్య రేఖాగణిత గ్రంథాలను తీసుకుపోయి విద్యలను బోధించి అక్కడే స్థిరపడి పోయారు.

ఇతిహాస యుగంలో ఒకవిధమైన ప్రశాంత వాతావరణంలో విశ్వవిద్యాలయాలు పరిఢవిల్లు తున్నప్పుడు ,
మన విశ్వవిద్యాలయాలకు దేశ విదేశీ విద్యార్థులు వచ్చి సుశిక్షితులై, విద్యలను అభ్యసించి జ్ఞానతేజంతో వెళ్లేవారు
అలాటి విశ్వవిద్యాలయాల్లో కాశీ విశ్వవిద్యాలయం ప్రసిద్ధిగాంచింది.
ఇచ్చట మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కళలు విజ్ఞానపరంపరలు వికసించి వెల్లివిరిశాయి.
గంగా నది వలె ప్రవహిస్తూ పవిత్ర జ్ఞాన గంగను ప్రపంచానికంతా పంచిపెట్టింది భరతావని......
భిన్నరత్వంలో ఏకత్వం భారతీయుల తత్వమ్,,నమ్మినవారికోసం సర్వస్వం అర్పించడం ,
మోసగించిన వారినైనా మంచిగా మార్చడానికి ప్రయత్నించడం మనస్తత్వం..
పగవారినైనా శరణు జొచ్చితే కాపాడడం.,శత్రువు ఎంత బలవంతుడైనా వీరోచితంగా పోరాడడం
విజయలక్ష్మిని వరించడం మనవారి సహజలక్షణం .
మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అనే ఆర్యోక్తిని ఆచరించే సంప్రదాయం మనది...
"అన్నీ వేదాల లోనే ఉన్నాయనే వాక్యాన్ని పట్టుకుని, అవహేళన చేస్తూ, మనలను మనమే అవహేళన చేసుకుని
మసకచీకట్లలో ఉండిపోవడం కంటె , ఏమిదాగున్నాయోనని? వెతికి చూసి ,
జాతి కీర్తిని జాగృత పరుస్తూ వెళ్ళడం మేలు..విజతయపతాకాలు ఎగరేసేవారు వెలిగించే దీపాలకాంతులలో
జాతిని జాగృత పరచ వచ్చుకదా!యువతను ప్రోత్సహించి ,భావితరాలకు బంగరు బాటలు వేయొచ్చుకదా!
"సత్యమేవ జయతే " అనే సద్వాక్యానికి సజీవ సాక్ష్యాలుగా ఎందరో మహానుభావులు నడయాడిన నడయాడుతున్న
ఈనేలకు సహస్రాది వందనాలు సమర్పిస్తూ, మన సంస్కృతీ సంప్రదాయాలకు
సుమ చందనాలు.అర్పిస్తున్నాను..

రచన.. దామరాజు. విశాలాక్షి .కెనడానుండి ...

# గజల్స్

..దినవహి సత్యవతి

1. **భక్తి – గజల్**

   **గతి : ఖండ గతి : 5-5-5-5**

   **అంశం : శాంకరి**

   లోకములు పాలించు హైమమ్మ నీవేలె
   భక్తితో  పూజించు గౌరమ్మ నీవేలె

   శంకరుని ఇంతివై హిమగిరిని ఏలేవు,
   అహరహము నేకొలిచె గిరిజమ్మ నీవేలె

   మహిషుడిని వధియించి కాళికగ వెలసేవు
   కరుణించి కాపాడె దుర్గమ్మ నీవేలె

   అష్టదశ పీఠముల స్థితమైన దేవతవు
   భక్తులను దయచూచు లలితమ్మ నీవేలె

   సత్యముగ నినుకొలుచు సేవకుల కాచేవు
   బంటులను బ్రోచేటి హిమజమ్మ నీవేలె

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

2. **గజల్ : అంశం : తల్లి**

   **గతి : ఖండగతి ; అంత్య ప్రాస**

   జననియే జగతిలో దైవమని తలచేను
   తనరూపె తల్లియని బ్రహ్మయే తెలిపేను

   పలుకులో అమృతమే కురిపించు జనయిత్రి
   చిరునగవు మోవిపై సర్వదా నిలిపేను

సహనమును ధరియించి ధాత్రియే మెరిసెనులె
త్యాగమే ధర్మముగ బ్రతుకునే గడిపేను

సేవలో మాతృకకు సాటెవరు పుడమిలో
తొలిగురువు తానెయ్యై బుద్ధులే గరిపేను

సత్యముగ నిస్వార్థ ప్రేమమయి ప్రసవిత్రి
గుండెలో గుడికట్టి మాతనే కొలిచేను

★★★★★★★★★★★★★★★★★

3. **గజల్: అంశం : సామాజికం**

**గతి : తిస్రగతి – 6-6-6-6**

రాజకీయ చదరంగం ఆడేరూ నాయకులే!
ఓటర్లను పావులుగా వాడేరూ నాయకులే!

నోట్లతోటి ఓట్లెన్నో కొనెదరుగా విరివిగాను
గెలిచినాక తిరిగిచూడ మరచేరూ నాయకులే!

ఎన్నికలలో చేసెదరు తీర్చలేని బాసలెన్నొ
పదవులెక్కి జనాలనే విడిచేరూ నాయకులే!

అవినీతికి దాసులై భ్రష్టుపట్టి పోయేరులె
నీతియన్నది వదిలేసీ తిరిగేరూ నాయకులే!

సత్యమునే వచింపుమని ప్రగల్భాలు పలికేరులె
సత్యవాక్కు పలుకటకే జంకేరూ నాయకులే!

# సువిధ ఇంటర్నేషనల్ – స్వచ్ఛంద సంస్థ కార్యక్రమలు

.. భాస్కర్ వెంపటి

**Suvidha International Foundation (http://suvidhainternational.org/)**

A passionate volunteer group from Sacramento believed in Mahatma Gandhi-ji's quote, "The Future of India Lies in its Villages and the fact that India can't become a developed country without empowering its villages and therefore founded a non-profit, Suvidha International Foundation (http://suvidhainternational.org/) to make difference to a few villages in Telugu States.

Partnering with International Association for Human Values (IAHV), Suvidha International Foundation empowers the villages by providing educational support to disadvantaged students, conducting leadership and vocational trainings for youth and women, implementing water conservation, tree plantation and organic farming projects, instilling holistic health through yoga, meditation, and other healthy practices, and providing food and item donations to needy.

Art of Living Founder Sri Sri Ravisankar says when we do any charitable activities without any expectations, the one who contribute is the biggest beneficiary as these activities brings out our goodness. The founders believe in that they are the biggest beneficiaries by involving many and driving the projects as the projects gives them great pleasure and satisfaction to bring like-minded friends together to a single platform and help the needy as much as possible.

When started, Suvidha International Foundation's annual goal was $10,000. As Suvidha International started helping the disadvantaged in India and in US, the founders realized there is a lot of need, and they can help more. Therefore, Suvidha International revised its annual target to $100,000.

Suvidha International Foundation raises over $100k every year and drives several service projects in India and in US including educational support for 50 plus disadvantaged students, benefits five million plus farmers through river rejuvenation water projects and tree plantation, helps 50 plus youth and women with empowerment programs and supports few hundred neglected kids and senior citizens with food donations and local (US) projects

**Educational Support for Disadvantaged Students:** Suvidha International Foundation supports over 50 disadvantaged students. The majority of the students are girls who are pursuing their professional degrees including engineering (B.Tech), Medicine (MBBS) and Pharmacy. Some of the students are plus two and high school students. Suvidha International also conducted python coding, spoken English and Google product trainings. Suvidha International volunteers in United States plans to guide the disadvantaged students in India in their subject selection, career development and soft skills.

**River Rejuvenation Water Projects:** Suvidha International Foundation's partnering organization, Vyakti Vikas Kendra India signed an MOU with Central (Mahatma Gandhi National Rural Employment Guarantee Act, MGNREGA) and State Governments for a comprehensive river rejuvenation project for six districts in Andhra Pradesh. The districts include Kadapa, Anantapur, Chitturu, Kurnool, Prakasam and Srikakulam. The proposed project of over 300 crores utilizes a comprehensive and scientific watershed management approach to implement managed aquifer recharge in order to improve ground water levels and rejuvenate the rain fed rivers that will bring back the glory of the riverine ecosystem.





The project also involves the eco-restoration, which includes educating farmers, tree plantation on the riverbanks, greening the hillocks and involving the communities to understand the importance of preserving, conserving, and keeping the water free of chemical dumps. The project engages and involves the communities in six districts through trained youth and women volunteer leaders throughout the three-year project duration. The project is going to build 33,000 plus microstructures including boulder checks, recharge wells, recharge borewells, water pools and subsurface dykes.













**Organic Farming Training:** Suvidha International Foundation supported Sri Sri Institute of Agricultural Sciences &Trust (SSIAST) in providing training to 400 people. The trained people will train and help several hundreds of farmers in upcoming years.

**Women Empowerment Training**: Sixteen women (eleven women in Sammetavari Gudem, West Goadavari Dsitrict and five in Anathapur) were trained for thirty days and then provided sewing machines. Suvidha International Foundation expects that these women will be able to earn their livelihood with their newly learned

skill, sewing clothes. Through Pardada Pardadi Educational Society located in Delhi, over 50 women were provided life skills sessions and workshops in the fields of financial literacy, self-awareness, skill development, leadership, and communication skills for holistic development.

***FOOD DONATION FOR DISADVANTAGED**: SUVIDHA INTERNATIONAL PROVIDES FOOD DONATIONS TO THE RESIDENTS OF ANNAM SEVA FOUNDATION, WHO ARE NEGLECTED PARENTS AND DIFFERENTLY ABLED TO KIDS AND ADULTS DURING SPECIAL OCCASION INCLUDING FESTIVALS, VIJAYA DASHAMI, SANKRANTHI AND SPECIAL FAMILY OCCASIONS INCLUDING BIRTH DAYS AND ANNIVERSARIES.*



***EDUCATIONAL PROGRAMS IN US**: SUVIDHA INTERNATIONAL FOUNDATION IS PARTNERED WITH THE CITY OF RANCHO CORDOVA AND ORGANIZING SPEECH, DEBATE AND ROBOTICS PROGRAMS FOR 4TH THROUGH 8TH GRADE STUDENTS. THANKS TO THE CITY'S COMMUNITY ENHANCEMENT AND INVESTMENT FUNDS FOR SPONSORING THIS PROGRAM. THE PROGRAM IS FREE.*

**Brief Description of Speech & Debate Programs**

The proposed Speech and Debate Programs allow students to develop effective researching capabilities, critical thinking skills, writing proficiency, use of body gestures, speech delivery, and leadership skills. The students participate in the speech program on an individual basis and in the debate program in teams of 2.

The program attendees will demonstrate their newly garnered skills at the competition scheduled at the end of the program. The educational tools gained through the program will engage the students, help them excel in their academics and place them on a straight path to becoming successful future leaders in several prominent areas including business, law, politics, academia, entertainment, and media.

**Registration Link for Speech & Debate**: https://suvidhainternational.org/sd






**Brief Description of Robotics Program**


The proposed Robotics Program will help elementary and middle school students (Grades 4 through 8) of Rancho Cordova City in designing and coding the robots to perform specialized real world operations. The program makes the students engage in STEAM subjects, hones their computer programming skills and creativity, and develops engineering skills, leadership skills and presentation skills. These skills will also help students in excelling their regular academics and make them successful engineers in cutting edge career spaces such as aerospace engineering, computer science, medicine, and automotive manufacturing.

**Registration Link for Robotics**: https://suvidhainternational.org/robotics



The program attendees will demonstrate their newly garnered skills at the competition scheduled at the end of the program. The educational tools gained through the program will engage the students, help them excel in their academics and place them on a straight path to becoming successful future leaders in several prominent areas including business, law, politics, academia, entertainment, and media.





Suvidha International has been driving several other service projects and volunteering activities as needed. Several youth volunteers received Presidential Volunteer Service Awards (PVSA) through Suvidha International Foundation in previous two years.  If any is interested in learning more about Suvidha International Foundation's service activities or volunteering activities,  please reach out to Suvidha International's Founder and President, Bhaskar Vempati at bvempati@suvidhainternational.org or bhaskarvempati@gmail.com.



# సరదాగా కాసేపు

సంకలనం — ఉమా

1. **కౌపీన సంరక్షణార్థమ్ అయం పటాటోపః"! - సామెత వెనక యింత కథ : సేకరణ - శరత్ ముక్కామల**

ఎక్కడినుండో ఒక యుక్తవయస్సు ఉన్న యువకుడు విరక్తి తో తనువుండే ఊరు వదలి ఒక అడవిలోకి వచ్చాడు. ఒక గురువు అక్కడ ఒక పాక వేసుకొని ధ్యానం చేసుకుంటూ అడవి పక్కనున్న ఊరు ప్రజలు తనకు సమర్పించే పళ్ళు,తిని నీరు మాత్రం తాగి జీవిస్తూ వుండే వాడు. యువకుడు గురువుని ఆశ్రయించి తనకేదన్న మార్గం చూపమన్నాడు. గురువు అతనితో "నేను నీకు మార్గం చూపడానికి నువ్వు ముందు స్థిమితంగా ఒక చోట ఉండి కొంతకాలం ధ్యానం చెయ్యాలి. ఒక పని చెయ్యి. నేను కాశీ యాత్రకు వెళ్లే సమయం ఆసన్నమైనది. నువ్వు ఈ పాకను ఆశ్రయించి, ఇదిగో ఈ చెట్టుకింద ధ్యానం చేసుకో. ఆ రెండు గోచీలు కట్టుకో", అని చెప్పి చక్కా కాశీ వెళ్ళిపోయాడు.



అతనికి ఇప్పుడు రెండు కౌపీనాలు(గోచీలు) మాత్రమే ఉన్నాయి. స్నానం చేసి ఒకటి ఆరేసుకునే వాడు, ఒకటి కట్టుకునే వాడు. అడవి పక్కనున్న ఊరు ప్రజలు తనకు సమర్పించే పళ్ళు తిని నీరు తాగి చెట్టు కింద ధ్యానం చేసుకుంటూ పాకలో నిద్రిస్తూ, యువకుడు అలా జీవిస్తూ వుండే వాడు. కొన్నాళ్ళకు ఒక ఎలుక ఆ కౌపీనాన్ని రోజూ కొరికివేయసాగింది.

రాను రాను యువకుడు కాస్తా సాధువు అయ్యాడు. సాధువుకున్న చిల్లులు పడ్డ గోచీలు చూసి జాలివేసి గ్రామస్తుడొకడు ఆ సాధువు కు ఒక పిల్లిని యిచ్చి దీనివలన మీకు ఎలుక బాధ వుండదు స్వామీ అని చెప్పాడు.

మరి ఆ పిల్లికి పాలు పొయ్యాలి కదా!గ్రామస్తులంతా కలిసి అతనికి ఒక ఆవును కొనిచ్చారు. అడవిలో క్రూర జంతువులు ఉంటాయి ఆవును అడవిలో మేతకు వదిలివేయడం ప్రమాదకరం కాబట్టి, ఆవుకు మెత కోసం రెండెకరాల పొలం - ఒక పాలేరును గ్రామస్తులు ఏర్పాటు చేశారు. కాలం గడిచేకొద్దీ ఆవుకు ఒక దూడ, తదుపరి మరికొన్ని ఆవులు దూడలు తయారు అయ్యాయి. వీటికోసం గ్రామస్తులు మరింత పొలం ఇంకో నలుగురు జీతగాళ్లను, సాధువుకు పక్కా ఇల్లు, జీతగాళ్లకు గుడిసెలు ఏర్పాటు చేశారు.

ఈ వైభవం అంతా చూసి పక్క ఊరి మోతుబరి, ఆ సాధువుచే ఆ గోచి తీసి పారవేయించి పట్టు పీతాంబరాలు తొడిగి అనక తన కూతురుని ఇచ్చి వివాహం చేసాడు.. సాధువుకు బిడ్డలు పుట్టారు.

వాళ్ళను పోషించేందుకు డబ్బు కావలిసి వచ్చింది. గ్రామస్తులతో మాట్లాడి మరింత పొలాన్ని కౌలు కు తీసుకొని సేద్యం చేయ సాగాడు. తర్వాత పెద్ద ఇల్లు కట్టుకున్నాడు. సొంతంగా మరింత పొలం కొనుక్కున్నాడు. పంటను తన ఇంటికి తరలించడానికి ఎద్దులు, దానికో బండిని కొన్నాడు. సంసారం పెరిగి పోయింది. ధ్యానం, తపస్సు వెనక బడి పోయాయి.

డబ్బు యావ పెరిగి పోయింది. ధ్యానం బదులు ధాన్యమే ముఖ్య మైంది. శాంతి కరువైంది. యిది యిలా వుండగా ఒకసారి అతని గురువు అతన్ని చూడ టానికి వచ్చాడు. కాశీ నుండి సరాసరి సాధువు ఉన్న పాక దగ్గరకు వచ్చాడు.

పాక బదులు, పెద్ద ఇల్లు, నౌకర్లు, ఆవులు, దూడలు, ఎద్దులు, బండ్లు, ధాన్యం ఈ హడావుడి, వ్యవహారం అంతా చూసి ఆశ్చర్య పోయి యిదేమిటి రా నేను చెప్పిందేమిటి? నీవు చేసిందేమిటి? అని అడిగాడు.


.అప్పుడు ఆ సాధువు గురుదేవా!"కౌపీన సంరక్షణార్థమ్ అయం పటాటోపః"అన్నాడు.

గురుదేవా! చిరిగిపోయిన నా గోచిని కాపాడుకోవడానికి ఇంత పటాటోపం పెట్టుకోవాల్సి వచ్చింది అని చెప్పి నాకు బుద్ధి వచ్చింది అని లెంపలు వేసుకొని, ఆ సంపదనంతా భార్యను చూసుకోమని చెప్పి గురువుతో అడవికి వెళ్లి పోయి హాయిగా కంద మూలాదులు తింటూ తపస్సు చేసుకుంటూ శాంతి గా గడిపాడట.

అప్పటినుండి లోకం లో "కౌపీన సంరక్షణార్థమ్ అయం పటాటోపః"అనే సామెత వచ్చింది.

ఈ కాలం లో ఒకదాని కోసం ఒకటి ఏర్పరుచుకొనే వాళ్ళను చూసి ఈ సామెత చెప్తూ వుంటారు పెద్దవాళ్ళు. ఈ సామెత వెనక యింత కథ వుంది మరి.

2. **రిలాక్స్ ! -- సేకరణ - ఉమా**



## 3.కొత్త సంవత్సర శపథం – సంకలనం : ఉమా

నా కొత్త సంవత్సర శపథం - కొంపలు మునిగే దాకా పరిస్థితులు వస్తే రానియ్యి గాకా, నేను దండీలు తీసేది ఆపేది లేదు, ఇది ఖాయం చేసుకోండి ... అని అని బల్లగుద్ది చెప్పిన పక్కింటి పాపారావు పరిస్థితి నాలుగు రోజుల్లో ఏమయ్యిందో ఇక్కడ మీరే చూడండి ...



## 4. వత్తిడి – బ్లాజెక్ కార్టూన్ కి స్వేచ్ఛానువాదం – ఉమా




○○○

# హాయిగొలిపే తెలుగు పాట – ఏడు రంగుల వాన (18 పేజస్)

**సంకలనం : ఉమా**

**పాట : ఏడు రంగుల వాన**

**సినిమా: 18 పేజస్**

**గాయకుడు: సిద్ శ్రీరామ్**

**సంగీత దర్శకుడు : గోపీ సుందర్**

**రచయిత : శ్రీమణి**

ఉఊఁ ఉఊఁ ఊఁ ఉఊఁ ఊఁ
ఉఊఁ ఉఊఁ ఊఁ ఉఊఁ ఊఁ
ఉఊఁ ఉఊఁ ఊఁ ఉఊఁ ఊఁ

ఆతడు: ఏడు రంగుల వాన
రెండు కళ్ళల్లోనా
కారణం ఎవరంటే
అక్షరాల నువ్వే

ఆతడు: ఇన్నినాళ్ళుగ ఉన్నా
ఇప్పుడే పుడుతున్నా
కారణం ఎవరంటే
ఖచ్చితంగా నువ్వే

ఆతడు: మబ్బునీ మెరుపునీ కలిపినా వానల్లే
పెదవికీ నవ్వుకీ పరిచయం నీ వల్లే
చిగురుపై చినుకులే ఎగిరితే ఎంతందం
మనసుకు జ్ఞాపకం దొరికితే ఆనందం

ఆతడు: వినవే నందిని ఆనందిని
నువ్వే అరవిందమై నన్నే చేరినావే

నా వందనం నీకే
వినవే నందిని ఆనందిని
నువ్వే ఆనందమై నన్నే తాకినావే
నా వందనం నీకే

ఆతడు: ఏడు రంగుల వాన
రెండు కళ్ళల్లోనా
కారణం ఎవరంటే
అక్షరాల నువ్వే

ఆతడు: ఉఊ ఉఊ ఊ ఉఊ ఊ ఊ ఊ
ఉఊ ఉఊ ఊ ఉఊ ఊ ఊ ఊ

ఆతడు: నీకంటు భాషొకటుంది అవునా
పలికించగలవుగా రాళ్ళనైనా
కాసిన్ని మాటలే కొన్ని పలకరింపులే
కొత్త గొంతే వచ్చెనంటూ
పులకరించే హృదయమే


ఆతడు: ఎవరివే నువ్వనీ... వివరమే అడిగాను
బదులుగా నాకు నే దొరికితే ఏం చేయ్ ను
నన్నిలా తాకినా కెరటమే ఏదంటూ
కడలినే అడుగుతూ... వడ్డునై వేచాను

ఆతడు: ఏడు రంగుల వాన
రెండు కళ్ళల్లోనా
కారణం ఎవరంటే
అక్షరాల నువ్వే

ఆతడు: ఇన్నినాళ్ళుగ ఉన్నా
ఇప్పుడే పుడుతున్నా

కారణం ఎవరంటే
ఖచ్చితంగా నువ్వే

ఆతడు: వినవే నందిని ఆనందిని
నువ్వే అరవిందమై నన్నే చేరినావే
నా వందనం నీకే
వినవే నందిని ఆనందిని
నువ్వే ఆనందమై నన్నే తాకినావే
నా వందనం నీకే




నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ లు జంటగా నటించిన "18 పేజెస్" సినిమా డిసెంబర్ 23న విడుదల అయిన విషయం అందరికీ తెల్సిందే. సూపర్ హిట్ సినిమా "కార్తికేయ 2" తో పాన్ ఇండియా హిట్ అందుకున్న హీరో నిఖిల్ మరియు అనుపమ పరమేశ్వరన్ జంటగా రూపొందిన ఈ సినిమా ను మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పించారు. బన్నీ వాసు నిర్మాణంలో పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. ఇటీవలే ఈ చిత్ర టీజర్ కు మరియు "ఏడు రంగుల వాన' అనే పాటకు ప్రేక్షకుల పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.

ఏడు రంగులు వాన.. రెండు కళ్ళల్లోన ..కారణం ఎవరంటే. అక్షరాలా నువ్వే ..ఇన్నినాళ్ళుగ ఉన్నా ఇప్పుడే పుడుతున్నా.. కారణం ఎవరంటే.. కచ్చితంగా అది నువ్వే.. అంటూ సాగే ఈ పాట ప్రతి ఒక్కరి హృదయాలను టచ్ చేస్తుంది. గోపి సుందర్


అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. బన్నీ వాసు చెప్పినట్లు హీరో నిఖిల్ కు సినిమా మీద మ్యూజిక్ మీద చాలా నాలెడ్జ్ ఉంది. ప్రస్తుత యువ హీరోలలో అధిక పుస్తకాలు చదివే హీరో నిఖిల్ అనడంలో సందేహంలేదు.

ఈ సినిమా పాటలు అన్ని అచ్చ తెలుగు లో ఉన్నాయి. "ఏడు రంగుల వాన' అనే పాట లో "మనసుకు జ్ఞాపకం దొరికితే ఆనందం" అంటూ మన ఆనందాన్ని జ్ఞాపకాల్లో వెతుక్కోవచ్చు అంటున్నారు గీత రచయిత "శ్రీమణి". శ్రీ మణి స్వంత ఊరు చీరాల. అతను "ఆరడుగుల బుల్లెట్" పాటను వ్రాసి, అత్తారింటికి దారేది చిత్రానికి గానూ తెలుగు ఉత్తమ గీత రచయితగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలుచుకున్నాడు. 2011 లో శ్రీమణి "100% ప్రేమ" సినిమాకు పాటల రచయిత గా పరిచయం అయ్యాడు. ఈయన రాసిన ప్రాచుర్యం పొందిన పాటలు మరి కొన్ని ఇక్కడ ప్రస్తావిస్తాను: "సెగ సినిమాకు – వర్షం ముందుగ", "కుమారి 21F సినిమా కు – మేఘాలు లేకున్నా", "శతమానం భవతి సినిమాకు – మెల్లగా తెల్లారిందిలా" తదితర పాటలు రాసింది "శ్రీ మణి" అని ఎంతమందికి తెలుసు?

అనుభవం అనేది వర్తమాన సమయంలో ఆస్వాదించేది. జ్ఞాపకం అనేది ఆ తర్వాత మనం గుర్తుకు తెచ్చుకొనేది. ఒకే అనుభవం అనుభవించిన ఇద్దరి జ్ఞ్యాపకాలు వేరేగా ఉండచ్చు. జ్ఞాపకం లో మనం మన సొంత కవిత్వం చేరుస్తాము. జీవితం తీపి చేదు కలయికలతో సాగే జీవనది, కాబట్టి మధుర జ్ఞాపకాలు, చేదు జ్ఞాపకాలు కుడా అందరికీ ఉంటాయి. ఒకప్రముఖ వ్యక్తితో ఆత్మీయ సంభాషణ తరువాత "మీరు మాతో పంచుకున్న జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుండిపోతాయి" అంటాం.

నిత్యజీవితంలో మనం ఇటువంటివి కొన్ని వింటూ ఉంటాము: "మరపురాని జ్ఞాపకం", ఇంకొన్ని "మధుర జ్ఞాపకాలు", మరికొన్ని "చేదు జ్ఞాపకాలు". "కానీ ఏమి చేస్తాం విధి రాత అవి జ్ఞాపకాలు గానే మిగిలిపోయాయి" – అంటే ఎదో మనసుకు కష్టం కలిగించే సంఘటన జరిగి ఉంటుంది. ప్రతి ఫోటో వెనుక ఓ జ్ఞాపకం. జ్ఞాపకాలు ఎంతో అందమైనవి... వాటిని తలుచుకున్న అప్పుడు.. ఎందుకు ఏడిచాము అని ఇప్పుడు వర్తమానంలో నవ్వుతాము – కొన్ని సార్లు . "నీ జ్ఞాపకం విలువ ఎంతో తెలుసా" అని ఎవరైనా నన్ను ప్రశ్నిస్తే "నా – జీవిత కాలం అంత" అని నేను ఏమాత్రం సందేహంలేకుండా చెబుతాను. ఎందుకంటే "మనసుకు జ్ఞాపకం దొరికితేనే కదా ఆనందం" – ఇదే కదా శ్రీమణి మనకు ఈ పాటలో ఇచ్చిన సందేశం? సత్యభామ నిలువెత్తు బంగారం ఉంచినా త్రాసులో తూగని ఆ విష్ణువు రూపుడైన ఆ శ్రీకృష్ణుడు రుక్మిణీ దేవి సమర్పించిన ఒకే ఒక్క తులసీదళానికి వశుడయ్యాడు. అలాగే ఆనందాన్ని త్రాసులో వేసి విలువ కట్టమంటే మరోవైపు "జీవితం" వెయ్యాలేమో కదా?

చివరిగా ... "పొగత్రాగనివాడు దున్నపోతై పుట్టున్" అని కన్యాశుల్కం నాటకంలో గురజాడ గిరీశంతో అనిపిస్తాడు. పైగా అమృతం తీసుకెళ్ళేటప్పుడు ఒక చుక్క భూమ్మీదపడి అదే పొగాకు చెట్టయిందని కోతలు కోస్తాడు. అలవాటున్నవారు తమను ఇలాగే సమర్థించుకొంటారు గదా! పొగ త్రాగడం మూలంగా కాన్సర్ వచ్చే కేసులు పెరగడంతో చాలామంది ఇప్పుడు పొగ తాగలేమని నమస్కారం పెడుతున్నారు.


GA2 PICTURES
Sukumar
writings
Nikhil
Allu Aravind
presents
18
pages
Bangaram
story screenplay Sukumar
producer Bunny Vas
director Palnati Surya Pratap
music Gopi Sundar
WORKING TITTLE
muhurtham
today..

ఇంతకీ ఇదెందుకు ప్రస్తావిస్తున్నాను అంటే "జ్ఞాపకం చేసుకొనువాడు పుణ్యాత్ముడు, జ్ఞాపకం చేసుకొననివాడు దున్నపోతై పుట్టున్ " అని చెప్పడానికి ! మళ్ళీ వచ్చే వార్షిక సంచికలో చక్కని పాటతో కలుద్దాం!
ఏడు రంగులు వాన.. రెండు కళ్ళల్లోన పాటను ఈ క్రింది యూ ట్యూబ్ లంకె నొక్కి మీరు వీక్షించవచ్చు.

https://www.youtube.com/watch?v=HtkaJoWhIdk

లేదా

https://tinyurl.com/TagsSong33

పాట మరో ముగ్గురికి పంచుకోండి సుమా!

★★★★★

# పోషకులు/స్పాన్సర్స్ కు విజ్ఞప్తి

శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రికలో మీ వ్యాపార ప్రకటనలకు లేదా యాడ్ ల కొరకు లేదా తదితర వివరాలకు సంపాదక బృందాన్ని ఈ-మెయిలు sactags@gmail. com కు సంప్రదించండి.

# Request to All Sponsors

We welcome you to place your business advt in Sacramento Telugu Velugu Patrika,

In this regards we request you to contact us at sactags@gmail. com

# స్పందన

**డిసెంబర్ 2022 సంచికకు సంబంధించి పాఠకుల స్పందనను ఈ క్రింద అందిస్తున్నాము:**

## 1.From: కోదండ రామయ్య పారుపల్లి

**To:** Telugu Association of Greater Sacramento - TAGS <telugusac@yahoo.com>

**Cc:** తెలుగు మాట <telugumaata@googlegroups.com>

**Sent:** Saturday, December 3, 2022 at 02:44:19 PM PST

**Subject:** Re: [తెలుగుమాట]: "శాక్రమెంటో తెలుగు వెలుగు" పత్రిక - డిసెంబర్ 2022 సంచిక

నేస్తం,

ప్రపంచం కాదు, ఒక దేశం కాదు, ఒక రాష్ట్రం కాదు, ఒక ఊరు లేక అందులో ఒక భాగం (గ్రేటర్ శాక్రమేంటో) లోని కొద్ది మందిగా ఉన్న మీరు 10 ఏండ్ల నుంచి తెలుగు కోసం చేస్తున్న సేవ **అపూర్వం!** ***అమోఘం!***
ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తెలుగు భాష ఉద్యమానికి కూడ మీ సేవను అందించాలని కోరుతున్నాం.

తెలుగు నుడి ఊడిగంలో మీ అనుగరి(అభిమాని),

పారుపల్లి కోదండ రామయ్య, ఊరట మించు వంచ మరవరి. 9505298565 telugukootami.org

(తెలుగును బతికించుకోవాలంటే తెలుగు భాషా ప్రాధికార సంస్థ ఏర్పాటు తో పాటు 1. ప్రతి కొలువుకు తెలుగులోనే పరీక్ష పెట్టాలనీ 2. ప్రతి బడి/కళాశాలలో తెలుగును ఒక తప్పనిసరి మందల [విషయం] గా నేర్పాలని 3. ఇతర రాష్ట్రాల్లో/దేశాల్లో ఉన్న తెలుగు వారికి తెలుగు చదివే వీలు మనం కలిగించాలని 4. అన్ని రాష్ట్రాల్లోనూ చనిపోతున్న తెలుగు మాటలను సేకరించి బతికించుకోవాలని, వాడాలని మనం జరుపుతున్న ఎసపు [ఉద్యమం] లో మీరు చురుకుగా పాల్గొనాలని విన్నపం. )

## 2. విప్పర్తి సురేషు (దుద్దుకూరు, దేవరపల్లి మండలం,తూర్పుగోదావరి జిల్లా)

Date: 12/2/2022 12:22:47

కవిత్వం అంటే నాకు ఆసక్తి. డిసెంబర్ సంచిక బాగుంది.



## పాఠకులకు విజ్ఞప్తి



పాఠకుల నుండి, కొత్త కలాలనుండి, అలాగే అనుభవజ్ఞులైన రచయితలనుండి కూడా ఒక అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మేము పూనుకొన్నాము. ఇప్పటికే ఈ అభిప్రాయ సేకరణలో పాల్గొని మీ అభిప్రాయాలు తెలియజేసినవారందరికీ మా కృతజ్ఞతలు.

అభిప్రాయ సేకరణలో ఇంకా పాల్గొననివారు చెయ్యవలసిందల్లా, ఒక్క ఐదు నిమిషాలు ఈ పనికి కేటాయించి ఈ క్రింది లంకెను నొక్కి మీ అభిప్రాయాలను, ప్రాధాన్యతలను మాకూ తెలియజెయ్యడమే.

https://tinyurl.com/TagsTeluguVeluguSurvey2022

ధన్యవాదాలు

